# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


టెట్ ఫలితాలు విడుదల
- ఎక్స్‌లో వెల్లడించిన మంత్రి లోకేష్ 5

ఆర్టీసీ అద్దెబస్సుల యజమానుల సమ్మె ప్రతిపాదన విరమణ 13

# మీ భూమి... మీ హక్కు




- ఎన్నికల హామీమేరకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు
- రైతుల భూములకు భరోసా ఇచ్చేందుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు
- రీ-సర్వేలో తప్పులుంటే అధికారులపై చర్యలు
- పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు... పెత్తనం భరించనక్కర్లేదు
- వివాదాలు సృష్టించే ప్రభుత్వం కాదు... పరిష్కరించే ప్రభుత్వం
- టెక్నాలజీతో ట్యాంపరింగ్ ఫ్రీ డాక్యుమెంట్లు
- భూములను లాక్కోలేరు... రికార్డులు తారుమారు చేయలేరు
- రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ సభలో సీఎం చంద్రబాబు

2

కూటమి ప్రభుత్వం మరో ఎన్నికల హామీని నెరవేర్చింది. మండపేట నియోజకవర్గం, రాయవరంలో రైతులకు 'రాజముద్ర'తో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసి ఎన్నికల హామీని నెరవేర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. నాటి పాలకులు అహంకారంతో ప్రజల ఆస్తి పత్రాలపైన ముద్రించుకున్న వారి బొమ్మలను తొలగించి...రాజముద్రతో ఠీవిగా కనిపించే పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నాం. తాతల కాలం నుంచి సొంతంగా ఉన్న భూములపై ప్రజలకు భద్రత కల్పించేందుకు తగు సాంకేతిక రక్షణతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నాను. రీ సర్వే పేరుతో ప్రతి గ్రామంలో భూములను వివాదాల్లోకి నెట్టి గత ప్రభుత్వం చేసిన పాపాలను కడుగుతూ...భూ వివాదాలు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాం. ప్రజలు ప్రాణం కంటే మిన్నగా భావించే భూమిపై అభద్రతను దూరం చేసి భద్రత కల్పించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తాం.

– సీఎం చంద్రబాబు నాయుడు




మంచి చేసే ప్రణాళికలు మావి...

## ముంచేసే కుట్రలు వాళ్లవి

- పుణ్యక్షేత్రాల్లో పాపకార్యాలకు పాల్పడుతున్నారు
- అభివృద్ధి వాదం ఓవైపు... అరాచక వాదం మరోవైపు
- ఐదేళ్లు రాజధాని లేకుండా చేశారు... ఇప్పుడు రాజధాని పదమే లేదంటున్నారు
- వృథా జలాల కోసం రాష్ట్రాల మధ్య గొడవలు వ్యర్థం
- గొడవలకు నై నై... తెలుగు జాతికి జై జై
- పోలవరాన్ని యజ్ఞంలా చేపట్టాం... నదుల అనుసంధానం చేస్తాం
- విద్యుత్ ఛార్జీలు తగ్గించాం... మరింత తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం
- రాయవరం సభలో తాజా రాజకీయ పరిణామాలపై సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు

4

తిరుమలలో వైకుంఠ ఏకాదశిని

## అత్యంత పవిత్రంగా, అద్భుతంగా నిర్వహించారు

- టీటీడీకి, యంత్రాంగానికి సీఎం చంద్రబాబు అభినందనలు 5

జగ్గన్నపేట ప్రభల తీర్థానికి ప్రభుత్వ సహకారం
- సీఎం చంద్రబాబు స్పష్టం 5

## ప్రభుత్వాల కొనసాగింపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- త్వరలోనే మనమిత్ర ద్వారా అందుబాటులోకి ల్యాండ్ రికార్డులు
- ఫిబ్రవరిలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులకు శ్రీకారం
- చంద్రబాబుకు ఇష్టమైంది క్వాంటమ్ కంప్యూటర్ ప్రాజెక్టు
- సీఎం విజన్ సాకారానికి అందరం కలిసికట్టుగా పనిచేస్తున్నాం



6

- పూణే పబ్లిక్ పాలసీ ఫెస్టివల్ లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్

## మద్యం సీసాలతో తిరుమల పవిత్రతకు మచ్చ

- వైసీపీ కుట్ర బట్టబయలు
- భూమన స్క్రిప్ట్ ప్రకారమే కౌస్తుభం గెస్ట్‌హౌస్ వద్ద మద్యం సీసాలు
- టీటీడీ బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు 8

గన్ రాయలసీమ బిడ్డ కాదు...

## అభివృద్ధిని అడ్డుకునే క్యాన్సర్ గడ్డ

- రాయలసీమ లిఫ్ట్‌పై తప్పుడు మాటలు
- ఎన్జీటీ ఆదేశాలతో జగన్ హయాంలోనే నిలిచిన పనులు 13

## జగన్ అతిపెద్ద చోర్

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మండిపాటు
- జగన్ హయాంలో దోచుకోడానికే రాయలసీమ లిఫ్ట్ నిర్మాణం
- వైసీపీ నాయకుల కంపెనీలకు పనుల అప్పగింత
- అనుమతులు లేకపోవడంతో అడ్డుకున్న ఎన్జీటీ
- రూ.2,745 కోట్ల ప్రజాధనం వృథా
- దీనిపై మాట్లాడకుండా 18 నెలలుగా ఏం చేస్తున్నావ్?
- జగన్ ఎన్ని బెదిరింపులకు దిగినా అమరావతిని నిర్మించి తీరుతాం

13

## విధ్వంసం, అరాచకం.. జగన్ విధానం

- తేనె పూసిన కత్తి, గోముఖ వ్యాఘ్రం
- ప్రజలు తిరస్కరిస్తే.. తప్పు చేశారనడం అవివేకం
- కుప్పానికి నీళ్లు పేరిట డ్రామాలు
- పూర్తికాని వెలిగొండను జాతికి అంకితం చేసిన ఘనుడు
- రాష్ట్రానికి పెట్టుబడుల వరద చూసి కుళ్లు
- అమరావతి పనుల వేగంతో కడుపుమంట
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధ్వజం

9

## రాయచోటి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- విద్య, ఐటీ, స్కిల్ డెవలప్మెంట్ రంగాల్లో రాయచోటికి ప్రాధాన్యం
- మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి హామీ

4



# మీ భూమి... మీ హక్కు

తూర్పుగోదావరి జిల్లా/మండపేట (చైతన్యరథం): మీ భూమి-మీ హక్కు.. ఇదీ రైతులకు, భూ యజమానులకు ప్రభుత్వం ఇచ్చే భరోసా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రైతులకు వివాదాల్లేని క్లీన్ డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని... ఆ దిశగానే భూముల రీ-సర్వే చేపడుతున్నామని సీఎం వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం, రాయవరంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శుక్రవారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన చంద్రబాబుకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా రాయవరంలోని వ్యవసాయ క్షేత్రంలో రైతులతో సీఎం ముఖాముఖి మాట్లాడారు. క్యూఆర్ కోడ్, విశిష్ట సంఖ్య ఉన్న, మీ భూమి..మీ హక్కు పేరిట రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించారు. క్యూఆర్ కోడ్ ద్వారా తక్షణం భూమి వివరాలు తెలుసుకునేలా పట్టాదారు పాస్ పుస్తకాలను రెవెన్యూశాఖ ముద్రించిందని రైతులకు సీఎం వివరించారు. రైతులు, భూ యజమానుల ఆస్తులకు భద్రత కల్పించేలా కొత్త టెక్నాలజీతో ట్యాంపరింగ్ చేసేందుకు వీళ్ళేకుండా పట్టాదారు పాస్ పుస్తకం తయారు చేసినట్టు చెప్పారు. రీసర్వే పూర్తైన 6688 గ్రామాల్లోని భూములకు సంబంధించి 22.33 లక్షల పాస్ పుస్తకాలు ముద్రించగా... ప్రస్తుతం వాటిని పంపిణీ చేస్తున్నట్టు రైతులతో సీఎం చెప్పారు. రైతులు, భూ యజమానులకు తప్పుల్లేని కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసేలా అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు.

అనంతరం మీ భూమి- మీ హక్కు ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...పూర్వీకుల నుంచి సంక్రమించిన, స్వార్జితమైన భూమితో రైతులకు విడదీయలేని అనుబంధం ఉంటుందన్నారు. కరోనా సమయంలో అంతా సెలవు తీసుకున్నారు. కానీ అందరికీ అన్నం పెట్టే రైతన్నకు సెలవే లేదు. అలాంటి రైతులకు చెందిన భూ పత్రాల విషయంలో గత పాలకులు పాస్ పుస్తకాల జారీకి సంబంధించి అక్రమాలు చేశారు. గత పాలకుల్ని, ప్రభుత్వాన్ని హెచ్చరించాను. కానీ వారి అహంకారం నెత్తికెక్కి మీ ఆస్తులపై ఆయన ఫోటో వేసుకున్నారు. పూర్వీకులు ఆర్జించిన భూమిపై నాటి పాలకుని ఫోటో ఏమిటి.? సరిహద్దు రాళ్లపై గత పాలకుని ముద్రలేమిటి? ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంటూ ఓ చట్టాన్ని తెచ్చి వాళ్లకు నచ్చిన వాళ్ల ఆధీనంలోకి భూములు తీసుకువచ్చేలా చేశారు. దీనిని గతంలోనే తీవ్రంగా వ్యతిరేకించాను. మీ భూముల వివరాలన్నీ గత పాలకుల అనుచరులు ఆధీనంలో పెట్టుకున్నారు. కూటమి అధికారంలోకి రాకపోతే ప్రజల భూములన్నీ కాజేసేందుకు కుట్రపన్నారు. నిన్నా మొన్నా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు చాలా ప్రమాదకరమైన ఆలోచన చేశారు. రైతుల భూములకు సంబంధించిన పుస్తకాలపై వేరేవాళ్ల ఫోటోలెందుకని ప్రశ్నించాను. ప్రభుత్వంలోకి



- ఎన్నికల హామీమేరకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు
- రైతులభూములకు భరోసా ఇచ్చేందుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు
- రీ-సర్వేలో తప్పులుంటే అధికారులపై చర్యలు
- పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు... పెత్తనం భరించనక్కర్లేదు
- వివాదాలు సృష్టించే ప్రభుత్వం కాదు... పరిష్కరించే ప్రభుత్వం
- టెక్నాలజీతో ట్యాంపరింగ్ ఫ్రీ డాక్యుమెంట్లు
- భూములను లాక్కోలేరు... రికార్డులు తారుమారు చేయలేరు
- రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ సభలో సీఎం చంద్రబాబు

వచ్చాం... రాజముద్ర వేసి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చాం. గత పాలకులు తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తూ రెండో సంతకమే పెట్టాను. భూమి అనేది రైతుకు ఆస్తి మాత్రమే కాదు ఓ విశ్వాసం, కుటుంబంతో కలిసిపోయిన సెంటిమెంట్. గతంలో భూమి ఇవ్వకపోతే దానిని 22 ఏ రికార్డుల్లో పెట్టేసి వివాదం సృష్టించేవారు. అందుకే ప్రజలు ఆలోచించి సమయం వచ్చినప్పుడు చూద్దామని బ్యాలెట్ ద్వారా తగిన బుద్ధి చెప్పారు. ఏపీ ప్రాంతంలో ఉన్న రికార్డులు అన్నీ పక్కాగా ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ భూవివాదాలే. మున్సబు, కరణాల వ్యవస్థను రద్దు చేసి ఎన్టీఆర్ రైతులకు, భూ యజమానులకు మేలు చేశారు. ఈ వ్యవస్థ రద్దైనప్పుడు తెలంగాణాలో పండుగ చేసుకున్నారు. గత పాలకుల తీరు కారణంగా ఎక్కడకు వెళ్లినా భూ వివాదాలకు సంబంధించిన పిటిషన్లే వస్తున్నాయి. ఈ వివాదాలను పరిష్కరించేందుకు సంకల్పించి మీ వద్దకు వచ్చానని సీఎం చెప్పారు.


## గ్రామ సభల్లో ఆమోదం... ఆ తర్వాతే పాస్ పుస్తకాలు...

తహసీల్దారు కార్యాలయంలో కాదు... గ్రామసభలు నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించాను. ఎక్కడా మోసం జరక్కుండా, వివాదాలకు తావివ్వకుండా రాజముద్రతో మీ భూమి- మీహక్కు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. పద్ధతి ప్రకారం రీసర్వే చేయించి.. రికార్డులు అన్నీ అత్యంత సురక్షతంగా ట్యాంపర్ చేయలేని విధంగా భద్రపరుస్తున్నాం. భూ రికార్డులు ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగిస్తున్నాం. జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు మీ రికార్డు వచ్చేస్తుంది. ప్రభుత్వం ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకంతో మీ ఆస్తిపై మీకు పూర్తి భరోసా వస్తుంది. సర్వే చేసిన రికార్డులను మరోమారు తనిఖీ చేసి రైతులు చెప్పిన వివరాలు కూడా నమోదు చేసుకుంటున్నాం. ఈకేవైసీ పూర్తి అయ్యాకే పాస్ పుస్తకం ముద్రించి జారీ చేస్తాం. ఎక్కడా అవినీతి లేకుండా, పెత్తనం లేకుండా మీ భూమి - మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాలను గ్రామ సభ ద్వారా ఇస్తున్నాం. ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేసే విషయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి. క్షేత్రస్థాయి వరకూ రీసర్వే పూర్తైన గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ జరగాలి. ఓ యజ్ఞం తరహాలో ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు, భూ యజమానులకు అందించాలని కోరుతున్నాం. జారీ అయిన పాస్ పుస్తకాల్లో తప్పులు దొర్లితే నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం ఉన్నదే వివాదాలు పరిష్కరించడానికి. గత పాలకుడు సర్వే రాళ్లపై బొమ్మలు ముద్రించడానికి రూ.660 కోట్లు ఖర్చు పెట్టాడు. పట్టాదారు పాస్ పుస్తకాలపై ఆయన ఫోటో వేసుకోడానికి రూ.22 కోట్లు ఖర్చు చేశారు. 77 లక్షల సర్వే రాళ్లపై అతని ఫోటో వేయించుకున్నారు. వాటన్నిటినీ సరి చేయించాం. ఆర్వోఆర్, ఎఫ్ లైన్ లాంటి రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. బలవంతంగా 22ఏ జాబితాలో పెట్టేసిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తున్నాం. భూయజమానులకు ప్రయోజనం కల్పించేలా నాలా చట్టాన్ని రద్దు చేశాం. జాయింట్ కలెక్టర్ల వద్ద మాత్రమే ఉండిపోయిన కొన్ని అధికారాలను వికేంద్రీకరించాం. గతంలో కొందరు స్వార్థంతో, లాలూచీ రాజకీయాలతో భూములు కొట్టేసేందుకు ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు మళ్లీ రీసర్వే చేసి 6688 గ్రామాల్లో గ్రామసభలు కూడా నిర్వహించాం. వివాదాలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. సబ్ డివిజన్ ఫీజు కూడా మాఫీ చేశాం. కుటుంబాల మధ్య తగాదాలతో ఆస్తుల వివాదాలు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు.

## గోదావరి అందాలు... పర్యాటక ప్రాంతాలు

పర్యాటకంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. జగ్గన్న పేట ప్రభల తీర్థాన్ని కూడా రాష్ట్ర పండుగగా ప్రకటించాం. సంక్రాంతికి కోడిపందేలు మన సంప్రదాయమే. కానీ జూదాలు వద్దు. మన వారసత్వాన్ని పరిరక్షించుకుందాం. జూదాల ద్వారా దానిని బలహీన పర్చుకోవద్దు. జగ్గన్న పేట ప్రభల ద్వారా శివుని ప్రతిరూపం. వాడపల్లి, కాత్రేనికోన, భీమవరం, నల్లజర్ల, మేదునూరు, ముమ్మిడివరం, మొగల్తూరు, పాలకొల్లు, గంగాలకురవు అగ్రహారం, పుల్లేటి కుర్రు ప్రభల ద్వారా మన సంస్కృతి పరిఢవిల్లుతోంది. ప్రకృతి, ప్రజల మధ్య ఉన్న బంధం ఈ ప్రభల ద్వారా వెలుగు చూస్తోంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించి వారసత్వాన్ని కాపాడుతున్నాం. చరిత్రలో నరకాసురుడిని వధిస్తే దీపావళి జరుపుకుంటున్నాం. నరకాసురుడి పాలన రాకూడదని.. మంచికి చెడుకి వ్యత్యాసం తెలుసుకునేలా దీపావళి చేసుకుంటున్నాం. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల్ని ఎంతో వేడుకగా నిర్వహించుకుంటున్నాం. ప్రకృతిని ఆరాధించటం మన సంప్రదాయం. గోదావరి పుష్కరాలను వరుసగా మూడో మారు సీఎంగా నిర్వహించే అదృష్టం నాకు వచ్చిందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.





# పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో సీఎం చంద్రబాబు

మండపేట నియోజకవర్గం, రాయవరంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక వద్ద రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించారు. రాయవరంలో కంటిపూడి సత్యసాయిబాబా అనే రైతుకు పట్టాదారు పాసుపుస్తకాన్ని సీఎం అందించారు. అనంతరం పాసుపుస్తకంలో ముద్రించిన క్యూఆర్ కోడ్‌ను సెల్ ఫోన్‌లో స్కాన్ చేయించి మ్యాప్ ద్వారా పొలం వద్దకు రైతు, అధికారులతో పాటు సీఎం చంద్రబాబు వెళ్లారు. ఎవరి ఫోటోలు లేకుండా రాజముద్రతో తమకు పట్టాదారు పుస్తకం ఇవ్వడం సంతోషంగా ఉందని రైతు సత్యసాయిబాబా సీఎంతో అన్నారు.

















# మంచి చేసే ప్రణాళికలు మావి... ముంచేసే కుట్రలు వాళ్లవి

- పుణ్యక్షేత్రాల్లో పాపకార్యాలకు పాల్పడుతున్నారు
- అభివృద్ధి వాదం ఓవైపు... అరాచక వాదం మరోవైపు
- ఐదేళ్లు రాజధాని లేకుండా చేశారు... ఇప్పుడు రాజధాని పదమే లేదంటున్నారు
- వృథా జలాల కోసం రాష్ట్రాల మధ్య గొడవలు వ్యర్థం
- గొడవలకు నై నై... తెలుగు జాతికి జై జై
- పోలవరాన్ని యజ్ఞంలా చేపట్టాం... నదుల అనుసంధానం చేస్తాం
- విద్యుత్ ఛార్జీలు తగ్గించాం... మరింత తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం
- రాయవరం సభలో తాజా రాజకీయ పరిణామాలపై సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు




తూర్పుగోదావరి జిల్లా/మండపేట (చైతన్యరథం): ప్రజలకు సంక్షేమం అందిస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారని... రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరంలో శుక్రవారం కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు రాష్ట్రంలో తాజా పరిణామాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోంటే కొందరు కుట్రలకు ఏ విధంగా పాల్పడుతున్నారనే అంశాన్ని ప్రజలకు వివరించి చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇప్పుడు పెద్ద నేరస్థుడు ప్రత్యర్థిగా తయారయ్యాడన్నారు. మంచి జరుగుతుంటే ఆ నేరస్థుడు సహించలేడు.. చెడు జరగాలని కోరుకుంటాడు... చెడు జరిగేలా కుట్రలు పన్నుతున్నాడు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. కానీ మంచి చేస్తున్న ప్రభుత్వానికి కొందరు అడుగు అడుగునా అడ్డంకులు కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వారి కుట్రలను ఎప్పటికప్పుడు ఛేదిస్తున్నాం... ప్రజలకు వాస్తవాలు వెల్లడిస్తున్నాం. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం 2.0, స్త్రీశక్తి ఉచిత బస్సు లాంటి పథకాలు అమలు చేస్తున్నాం. సంక్షేమ పథకాలతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి. త్రిబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తరహాలో ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి కూటమి పనిచేస్తోంది. గుంతలు లేని రహదారులుగా రోడ్లను తయారు చేస్తున్నామని సీఎం అన్నారు.

## ప్రజలపై భారం తగ్గిస్తున్నాం... ఉపాధి పెంచుతున్నాం

గతంలో విద్యుత్ భారం అంతా ప్రజల నెత్తిన ట్రూ ఆప్ ఛార్జీల పేరిట వేశారు. మేం ట్రూ డౌన్ అని కరెంటు బిల్లుల భారం తగ్గించాం. రూ.4500 కోట్లు పెంచుకోమని ఈఆర్సీ అనుమతి ఇస్తే ప్రజలపై భారం వద్దని.. ఆ భారాన్ని ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. భవిష్యత్తులోనూ కరెంటు ఛార్జీలు పెంచబోమని మరోమారు స్పష్టం చేస్తున్నా. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు పేరిట సుపరిపాలన అందించేలా కార్యాచరణ రూపొందించాం. వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలన్నీ సులభతరం చేశాం. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులతో గూగుల్ విశాఖకు వస్తోంది. 2027 మార్చిలోగా పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ధవళేశ్వరం బ్యారేజీ కట్టిన కాటన్ మహాశయుడ్ని ఇప్పటికీ ఆరాధిస్తున్నాం. మన దేశం కాకపోయినా మనకు మంచి చేసిన వారిని గుర్తుంచుకోవటం మన సంప్రదాయం. పోలవరాన్ని ఒక యజ్ఞంగా భావించి ప్రాజెక్టును పూర్తి చేస్తున్నాం. గత పాలకులు వరదల్లో ప్రాజెక్టులు ముంచేసి ధ్వంసం చేశారు. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వచ్చాక వెయ్యి కోట్లతో డయాఫ్రం వాల్ మళ్లీ కట్టాల్సి వస్తోంది. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంతంలో ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా చేయటమే తన లక్ష్యం అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## వివాదాలు వద్దు... తెలుగుజాతి వికాసం కోసం పనిచేద్దాం

ఏటా 3 వేల టీఎంసీల గోదావరి నీళ్లు సముద్రం పాలవుతున్నాయి. ఇందులో 200 టీఎంసీలు వాడుకుంటే వచ్చే నష్టం ఏమీ లేదు. సముద్రంలోకి వెళ్లే నీళ్ల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య గొడవలు ఎందుకు? నీళ్లు వద్దు గొడవలే కావాలని కొందరు బయల్దేరారు. కొందరు రాయలసీమ ఎత్తిపోతల అంటూ వివాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. నాకు గొడవలు కాదు తెలుగు జాతి ప్రయోజనాలు కావాలి. పోలవరం పూర్తి అయితే నీళ్లు తెలంగాణా రాష్ట్రం కూడా వాడుకునే అవకాశం ఉంటుంది. వివాదాల వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అందరికీ చెబుతున్నాను. పట్టిసీమ కట్టి కృష్ణా డెల్టాలో వినియోగించుకుందామంటే వ్యతిరేకించారు. కృష్ణా డెల్టాలో ఇచ్చే నీళ్లను పొదుపు చేసి శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలించాం. ఈ ఏడాది రాయలసీమలోని రిజర్వాయర్లలో నీళ్లు నింపాం. గతంలో ఆ ప్రాంతంలో వేసిన వేరు శనగ పంట ఎండిపోయిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం రాయలసీమ నీటి కొరత తీర్చి ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దున్నాం. కొందరు నీళ్లు వద్దు వివాదాలే కావాలని నానా యాగీ చేస్తున్నారని సీఎం చంద్రబాబు తప్పుబట్టారు.

## కొండపై కుట్రలు చేస్తారా...

తిరుమల కొండపై ప్రసాదాన్ని కల్తీ చేశారు. కల్తీ నెయ్యి వాడి భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. కూటమి వచ్చాక మళ్లీ ఇప్పుడు ఎలాంటి కల్తీ లేకుండా ప్రసాదాన్ని పవిత్రంగా తయారు చేస్తున్నాం. వ్యవస్థలు సక్రమంగా నడుస్తుంటే మళ్లీ కొన్ని వివాదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి డిక్లరేషన్ కూడా ఇవ్వని వ్యక్తులు మద్యం బాటిళ్లను తిరుమల కొండపై వేసి అపవాదు వేసే ప్రయత్నం చేస్తున్నారు. బాటిళ్ల ద్వారా దొంగలు రెడ్ హ్యాండెడ్ గా దొరికి పోయారు. సాక్షి పత్రిక ద్వారా ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. బాబాయ్ హత్య సమయంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నా ఏమార్చారు. గంజాయితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. కోవిడ్ సమయంలో మాస్కు అడిగిన డాక్టర్ సుధాకర్ ను వేధించి చంపేశారు. ఆయన కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, కోటి రూపాయల పరిహారం ఇచ్చాం. వాళ్లు చేసిన పాపాలను కడిగేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఇది రాష్ట్ర ప్రజలందరికీ తెలియాలి. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వడమే కూటమి లక్ష్యం. గత పాలకుల వల్ల గాడితప్పిన పాలనను తిరిగి గాడిలో పెట్టాం. గత పాలకులు చేసిన విధ్వంసాన్ని సరిచేయడానికే సమయం సరిపోతోంది. కొందరు రాక్షసుల తరహాలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. తప్పుడు పనులు చేసి వాటిని ఇతరులపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని సీఎం అన్నారు.

## సుస్థిర పాలనతోనే సుస్థిరాభివృద్ధి

సుస్థిరమైన పాలన ఉంటేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ఐదేళ్లకు ఓ మారు ఒకర్ని మార్చేద్దామని అనుకుంటే నష్టమే జరుగుతుంది. రెవెన్యూ వివాదాలు పరిష్కరించడానికి రెండేళ్లు పట్టింది. పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారు. 2021లోనే పూర్తి కావాల్సిన పోలవరం ప్రాజెక్టు ఇప్పుడు 2027లో పూర్తి అవుతోంది. అమరావతిది కూడా అదే పరిస్థితి. ఆ ప్రాజెక్టునూ ఇబ్బందులు పెట్టారు. మొన్నటి వరకూ మూడు ముక్కలాట ఆడారు. మూడు రాజధానులని అన్నారు. ప్రజలు గుణపాఠం చెప్పినా అర్థం కావటం లేదు. రాజ్యాంగంలో రాజధాని అని ఎక్కడా పేరు లేదని చెబుతున్నారు. బెంగుళూరు ప్యాలెస్ లోనూ, ఇడుపులపాయలోనే కూర్చొంటే అదే రాజధానా... ఈ చాదస్తం ఏమిటి.. ఎవరికీ అర్థం కావటం లేదు. నదిపక్కన రాజధాని కడుతున్నారని మాట్లాడు తున్నారు. విజయవాడ, రాజమండ్రి, విశాఖ, లండన్, చెన్నై, ఢిల్లీ, ముంబై లాంటి నగరాలు ఎక్కడున్నాయి. ఇంగిత జ్ఞానం లేని వ్యక్తి రాజకీయాలు చేస్తున్నారు. పీపీపీ మెడికల్ కాలేజీలపై అందరినీ బెదిరిస్తున్నారు. రహదారులు పీపీపీల ద్వారానే వస్తున్నాయి. భోగాపురం ఎయిర్ పోర్టును మేం పూర్తి చేస్తుంటే అది నాదే అంటున్నారు. కూటమి ప్రభుత్వానికి పేరు వస్తుంటే.. భరించలేక ఆరోపణలు చేస్తున్నారు. భోగాపురం పీపీపీ అయితే అది ముద్దు... కానీ పీపీపీ కింద మెడికల్ కాలేజీలు కడితే వద్దంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు.

# రాయచోటి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- విద్య, ఐటీ, స్కిల్ డెవలప్మెంట్ రంగాల్లో రాయచోటికి ప్రాధాన్యం
- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి హామీ

అమరావతి (చైతన్యరథం): రానున్న మూడేళ్లలో రాయచోటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి, రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శుక్రవారం మంత్రి నారా లోకేష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకం గా కలిశారు.. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, ఐటీ రంగాల్లో రాయచోటిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని, విద్యా సంస్థలు, ఐటీ కాలేజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ వెల్లడించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖల నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

రాయచోటి నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ సానుకూలంగా చర్చించారని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.





### ఏరియల్ వ్యూ ద్వారా

## బ్లో అవుట్ ప్రాంతాన్ని పరిశీలించిన సీఎం

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం, ఇరుసుమండ బ్లోఅవుట్ ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం ఘటనపై ఓఎన్జీసీ అధికారులు, కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎంపీ హరీష్, ఎమ్మెల్యే వరప్రసాద్‌తో మండపేట నియోజకవర్గం, రాయవరంలో సమీక్ష నిర్వహించారు. బ్లో అవుట్ నివారణకు సంబంధించిన చర్యలను సీఎం అడిగి తెలుసుకున్నారు. వ్యాపించిన మంటల కారణంగా దెబ్బతిన్న కొబ్బరిచెట్లకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## తిరుమలలో వైకుంఠ ఏకాదశిని అత్యంత పవిత్రంగా, అద్భుతంగా నిర్వహించారు

**- టీటీడీకి, యంత్రాగానికి సీఎం చంద్రబాబు అభినందనలు**









అమరావతి (చైతన్యరథం): తిరుమల శ్రీవారి సన్నిధిలో వైకుంఠ ఏకాదశిని అత్యంత పవిత్రంగా, అద్భుతంగా నిర్వహించిన టీటీడీకి, జిల్లా యంత్రాంగానికి సీఎం చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ముఖ్యమంత్రి పోస్ట్ చేశారు. డిసెంబర్ 30 తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు కల్పించిన ఉత్తర ద్వార దర్శనంలో 97 శాతం మంది సామాన్య భక్తులే దర్శనం చేసుకోవడం అభినందనీయం. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే ఉత్తర ద్వార దర్శనంలో 7.83 లక్షల మందికి దర్శనం కల్పించడం ద్వారా శ్రీవారి అనుగ్రహానికి వారిని పాత్రులను చేశారు. క్యూలైన్ల మానిటరింగ్, అన్నప్రసాదం అందించడం నుంచి భక్తులకు కల్పించే ప్రతి సౌకర్యంలో తీసుకున్న జాగ్రత్తలు, అమలు చేసిన విధానాలు మంచి ఫలితాలు ఇచ్చాయి. శ్రీవారి భక్తులు సంతృప్తి చెందేలా వైకుంఠ ఏకాదశిని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా అభినందనలు, ధన్యవాదాలు తెలుపుతున్నాను. తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడుకునేందుకు భక్తులు కూడా కలిసి రావాలని కోరుతున్నానన్నారు.

## జగ్గన్నపేట ప్రభల తీర్థానికి ప్రభుత్వ సహకారం

**- సీఎం చంద్రబాబు స్పష్టం**

అమరావతి (చైతన్యరథం): జగ్గన్నపేట ప్రభల తీర్థానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. సుమారు 400 ఏళ్లుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుక జగ్గన్న తోట ప్రభల తీర్థం. ప్రతి ఏటా కనుమ రోజు జగ్గన్నతోటలో జరిగే ఈ అతిపెద్ద పండుగలో 11 పురాతన శివాలయాల నుంచి వచ్చే ఏకాదశ రుద్రుల ప్రభలు ఒకే వేదికపై దర్శనమిస్తాయి. తరతరాలుగా ఈ సంప్రదాయాన్ని కాపాడుతూ వస్తున్న కోనసీమ ప్రజల భక్తి, విశ్వాసాలను గౌరవిస్తూ... జగ్గన్న తోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. సుమారు 5 లక్షల మంది హాజరయ్యే ఈ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా చేయాలనే మంత్రివర్గ నిర్ణయంతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం అందుతుంది. కోనసీమలో సాంస్కృతిక పర్యాటకం మరింత అభివృద్ధి చెందడానికి ఈ నిర్ణయం దోహదం చేస్తుందని సీఎం పేర్కొన్నారు.

## మాస్టారూ.. మీరు భేష్

**- బహుముఖ ప్రతిభ ప్రశంసనీయం**

**- డ్రాయింగ్ టీచర్‌కు మంత్రి లోకేష్ అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): బహుముఖ ప్రతిభావంతుడైన టీచర్‌కు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. డ్రాయింగ్ టీచర్, సాహితీవేత్త, ఎన్‌సీసీ ఆఫీసర్, ఆర్టిస్ట్‌గా బహుముఖ ప్రతిభతో అన్ని రంగాల్లో రాణిస్తూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తున్న బెల్లంకొండ వెంకటేశ్వరరావు మాస్టారి కృషిని మంత్రి లోకేష్ ప్రశంసించారు. తెనాలి, మారిస్ పేట చీజ=చీవీ హైస్కూల్ డ్రాయింగ్ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తూ.. పిల్లలతో నాటకాలు ప్రదర్శించడం, బొమ్మలు వేయడం, మంచి చేతిరాత నేర్పిస్తూ.. విద్యార్థుల్లో విభిన్న ప్రతిభను వెలికితీస్తున్న వెంకటేశ్వరరావు కృషి ప్రశంసనీయమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.






## రాయవరంలో సీఎంకు ఘనస్వాగతం



రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండపేట నియోజకవర్గం, రాయవరం వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి శుక్రవారం మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.









## టెట్ ఫలితాలు విడుదల

**- ఎక్స్‌లో వెల్లడించిన మంత్రి లోకేష్**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత ఏడాది అక్టోబర్ 25న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)ను విజయవంతంగా నిర్వహించిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. టెట్-2025 ఫలితాలను మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఎక్స్ వేదికగా విడుదల చేశారు.

అభ్యర్థులు తమ మార్కుల మెమో, ఫలితాలను tet2dsc.apcfss.in వెబ్‌సైట్‌లో పొందవచ్చని మంత్రి లోకేష్ తెలిపారు. వాట్సాప్ నెంబర్ 9552300009లో కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. గతేడాది డిసెంబర్ 10 నుంచి 21 వరకు జరిగిన టెట్ పరీక్షలకు మొత్తం 2,48,427మంది అభ్యర్థులు హాజరయ్యారు. తాజాగా వచ్చిన ఫలితాల్లో 47.82 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. విజయం సాధించిన అభ్యర్థులందరికీ మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వాల కొనసాగింపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- త్వరలోనే మనమిత్ర ద్వారా అందుబాటులోకి ల్యాండ్ రికార్డులు
- ఫిబ్రవరిలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులకు శ్రీకారం
- చంద్రబాబుకు ఇష్టమైంది క్వాంటమ్ కంప్యూటర్ ప్రాజెక్టు
- సీఎం విజన్ సాకారానికి అందరం కలిసికట్టుగా పనిచేస్తున్నాం
- పూణే పబ్లిక్ పాలసీ ఫెస్టివల్‌లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్



పూణే/మహారాష్ట్ర (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో గతప్రభుత్వం పీపీఏలను రద్దుచేయడంతో 2019-24 మధ్య భయపడి చాలా కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లాయి.. అభివృద్ధికి ప్రభుత్వాల కొనసాగింపు చాలా ముఖ్యం.. ప్రజలు ఈ విషయంలో చైతన్య వంతులుకావాల్సి ఉందని రాష్ట్ర విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహారాష్ట్ర లోని పూణేలో గోఖలే ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనమిక్స్ సంస్థ ఆధ్వర్యాన శుక్రవారం నిర్వ హించిన పబ్లిక్ పాలసీ ఫెస్టివల్‌లో మంత్రి లోకేష్ కీలకోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి ఫెస్టివల్ కోకన్వీనర్ సిద్ధార్థ్ దేశాయ్ సంధానకర్తగా వ్యవహరిం చారు. ఈసందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టేందుకు ముందు కు వచ్చిన పరిశ్రమల గ్రౌండింగ్‌కు సంబంధించి రెండేళ్లలో పురోగతి చూపిస్తామన్నారు. ఆతర్వాత వచ్చే పరిశ్రమలు గ్రౌండ్ అయ్యే సరికి మళ్లీ ఎన్నికలు వస్తాయి. 1995, 99లలో వరుసగా రెండుసార్లు చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టడంవల్ల హైటెక్ సిటీ,మైక్రోసాఫ్ట్, ఐఎస్‌బి వంటి ఎన్నోసంస్థలు ఏర్పాటై నేడు లక్షలాదిమంది యువతకు ఉపాధి చూపుతున్నా యి. ప్రభుత్వకొనసాగింపు ఆవశ్యకతను ప్రజల గుర్తిం చాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనలో టెక్నాలజీ వినియోగం ద్వారా విప్లవాత్మ క మార్పులకు శ్రీకారం చుడుతున్నామన్నారు.

## మనమిత్ర ద్వారా సులభతరమైన సేవలు

గవర్నెన్స్‌లో టెక్నాలజీని తీసుకువచ్చి ప్రజలకు చేరువ చేస్తున్నాం. ప్రభుత్వ పాలసీలను ప్రజల్లోకి తీసుకెళ్లడమేగాక, వారికి మెరుగైన సేవలందించడా నికి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను విజయవంతంగా అమలుచేస్తున్నాం. దీనిద్వారా 36శాఖలకు చెందిన వెయ్యి రకాలసేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. జనరేటివ్ ఏఐ ప్లాట్ ఫాంను ఉపయోగించి మెరుగైన సేవలందించేందుకు కృషిచేస్తున్నాం.ప్రస్తుతం భారత్ లో వాట్సాప్ శకం నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో మేం అందిస్తున్న వాట్సాప్ గవర్నెన్స్ జాతీయస్థాయిలో ప్లాట్ ఫాం ఏర్పాటు చేయడానికి మార్గం సుగమం చేస్తుంది. మా ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మంగళగిరిలో స్కిల్ సెన్సస్‌ను తొలుత సాంప్రదాయ పద్ధతిలో మ్యాన్యువల్‌గా చేయా లని నిర్ణయించాం. ప్రాక్టికల్‌గా ఇది కష్టతరమైంది. దీంతో ఏఐని ఉపయోగించి విజయవంతంగా సులభ తర విధానంలో స్కిల్‌సెన్సస్ చేపట్టాం. ఈవిధానంలో కేవలం సప్లయ్ -డిమాండ్ అగ్రిగేషన్ మాత్రమే కాదు, కాన్వర్సేషనల్ ఏఐతో కార్పెంటర్, ఏసీ మెకా నిక్ తదితరుల్లో స్కిల్ స్థాయిని అంచనా వేస్తున్నాం. మంగళగిరిలో ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను త్వరలో విజయ వంతంగా పూర్తిచేస్తాం. మార్చిలో ఇండియా ఏఐ కాన్ఫరెన్స్‌కు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యంఇస్తోంది. నైపుణ్యం పోర్టల్‌ద్వారా మాక్ ఇంటర్వ్యూలు సైతం నిర్వహిస్తాం. భారత్‌లో ల్యాండ్ రికార్డ్స్ అతిపెద్ద సవాలు. దీనికి ఆంధ్రప్రదేశ్ కూడా మినహాయింపు కాదు. ఇప్పుడు మేం ఏఐ వినియోగం ద్వారా ల్యాండ్ రికార్డులన్నీ బ్లాక్ చైన్ మీదకు తీసుకువస్తున్నాం. దీనివల్ల ట్రేసబి లిటీ సులభతరమై, 24గంటల్లో టైటిల్ మార్పుచేసి భూ యజమానికి అందించే విధంగా మేం కసరత్తు చేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## ఆ మూడు కారణాల వల్లే పరిశ్రమల ప్రవాహం

గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి బడా కంపెనీలు ఆంధ్రాకు క్యూకట్టడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది నిరూ పితమైన నాయకత్వం. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఆయన తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు సైబరా బాద్ నిర్మాణం చేపట్టి, హైదరాబాద్‌ను ఐటీ డెస్టినేషన్ గా తయారుచేశారు. ఇప్పుడు అదేవిధానంలో ఆంధ్ర ప్రదేశ్‌లో మళ్లీ మ్యాజిక్ చేస్తున్నారు. రెండోది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఒకసారి ఏదైనా పరిశ్రమ ఏపీతో ఎంవోయూ కుదుర్చుకున్నాక ఆ ప్రాజెక్టును మా సొంతదిగా భావించి, ప్రాజెక్టు ఎగ్జిక్యూషన్‌కు వారితో కలిసి పనిచేస్తున్నాం. అతితక్కువ సమయం లో అన్నిరకాల అనుమతులు ఇస్తున్నాం. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ అలాగే ఏపీకి వచ్చింది. నేను ఆదిత్యమిట్టల్‌తో ఒకేఒక జూమ్‌కాల్ మాట్లాడి, వారు చెప్పిన సమస్యను 24గంటల్లో పరిష్క రించి దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఏపీకి రప్పించా. ఫిబ్రవరిలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులకు శ్రీకారం చుడతాం. మూడోది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నమో (నాయుడు-మోదీ) నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం జెట్ స్పీడ్‌తో పనిచేస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రధానమంత్రిగాఉన్నపుడు చంద్ర బాబు కేంద్రంలో పాలసీరిఫామ్స్‌కు ఎంతో కంట్రిబ్యూ షన్ అందించారు. ఇప్పుడు నరేంద్రమోదీ నేతృత్వంలో మళ్లీ అదేతరహా పాత్ర పోషిస్తున్నారు. పై మూడు కారణాలతో ఆంధ్రప్రదేశ్ పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోందని మంత్రి లోకేష్ వివరించారు.

## పరిశ్రమల అనుమతుల కోసం లిఫ్ట్ పాలసీ


పారిశ్రామిక సంస్థలను రప్పించేందుకు మేము అమలు చేస్తున్న 'లిఫ్ట్' పాలసీ ఉదారమైన నిర్ణయం. ఆంధ్రప్రదేశ్‌లో కావాల్సినంత టాలెంట్ పూల్, వాటర్, పవర్ అందుబాటులో ఉంది. అయితే భూమి చాలా ఖరీదైంది. గత దావోస్ సమావేశంలో కాగ్నిజెంట్ అధినేత రవికుమార్ ఇదే విషయాన్ని నా దృష్టికి తెచ్చారు. ఒక ఎకరాకు 500 ఉద్యోగాలు కల్పించే ప్రాతిపదికన ఎకరా 99పైసలకే భూమి ఇస్తానని చెప్పాను. ఆ తర్వాత నేను కేబినెట్ ముందుకు ఈ అంశాన్ని తీసుకెళ్లినపుడు 99పైసలకు భూమి ఇస్తే పరిశ్రమలు వస్తాయా అని ముఖ్యమంత్రి నన్ను అడిగారు. నేను రప్పించగలనని చెప్పడంతో కాగ్నిజెంట్‌కు భూమి ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత ఫ్లడ్ గేట్స్ మాదిరి పరిశ్రమల ప్రవాహం మొదలైంది. తొలుత ఐటి కంపెనీల కోసం పాలసీ ఫ్రేమ్ వర్క్ సిద్ధం చేశాం. అయితే ఆర్సెలర్ మిట్టల్ వంటి సంస్థలకు మార్కెట్ రేటుకే భూమి కేటాయించాం. ఐటీ రంగంలో ఒక జాబ్ వస్తే, పరోక్షంగా మరో 5 ఉద్యోగాలు తోడవుతాయి. ఆర్థిక కార్యకలాపాలు వృద్ధి చెందుతాయి. స్పేస్ ప్రాజెక్టుకు సంబంధించి మరొక కంపెనీకి తక్కువ ధరకు భూమి ఇస్తే, కొందరు కోర్టులో పిల్ ఫైల్ చేశారు. ప్రజాప్రయోజనం దృష్టా మా నిర్ణయాన్నే కోర్టు సమర్థించింది. పరిశ్రమలను రప్పించే విషయంలో మా అధినేత చంద్రబాబు చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఆలోచన మాకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ నుంచి వచ్చింది. ఒకరోజు నేను ఆయనతో కారులో ప్రయాణిస్తున్నపుడు వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టే సంస్థలకు అనుమతులు ఆరునెలలు ఆలస్యమైతే బిజినెస్ ప్లాన్స్ అన్నీ తారుమారు అవుతాయని చెప్పారు. ఆయన చెప్పిన మాటలు మా మనసులో నాటుకుపోయాయి. వెంటనే ఈ విషయాన్ని నేను ముఖ్యమంత్రి చంద్రబాబుకి వివరించాను. ఆయన వెంటనే స్పందించి వేగవంతంగా అనుమతులిచ్చేలా యంత్రాంగానికి ఆదేశాలిచ్చారని మంత్రి లోకేష్ తెలిపారు.

## స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా విధానం

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రస్తుతం మా విధానంగా మారింది. వాట్సాప్ లేదా వెబ్‌సైట్ ఉన్నా పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించడం ముఖ్యం. ఇందుకోసం సింగిల్ పోర్టల్ తెచ్చి మనమిత్రలో అనుమతులు ఇస్తున్నాం. పరిశ్రమ ప్రతినిధులతో కలిసి పనిచేస్తున్నాం. ఒక పద్ధతి ప్రకారం ప్రతి రెగ్యులేషన్, యాక్ట్‌ను ట్రాన్స్‌ఫార్మ్ చేస్తున్నాం. వాట్సాప్ గ్రూప్ లను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నాం. పరిశ్రమలకు సంబంధించిన 26 వాట్సాప్ గ్రూపుల్లో నేను చేరి అనునిత్యం అనుమతులను ఫాలో అప్ చేస్తున్నా. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి మేజర్ ఇన్వెస్ట్‌మెంట్స్ పై ఎప్పటికప్పుడు వాట్సాప్ ద్వారా వ్యక్తిగతంగా ట్రాక్ చేస్తున్నాం. గ్లోబల్ లీడర్స్ కు సంబంధించి అప్ డేటెడ్ స్టేటస్ రిపోర్టుతో డేటా సెంటర్ నుంచి సోలార్ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ వరకు బిజినెస్ స్టేటస్, టైమ్ లైన్స్, రెజిమెంటెడ్ అప్రోచ్, పూర్తిస్థాయి స్టేటస్ రిపోర్టుతో త్వరలో దావోస్ వెళ్తున్నాం. ఎంవోయూ లేకుండానే ప్రాజెక్టు గ్రౌండ్ కావాలన్నది మా లక్ష్యం. ఆర్సెలర్ మిట్టల్‌కు సంబంధించి ఎటువంటి ఎంవోయూ లేకుండానే ప్రాసెస్ పూర్తిచేశాం. వారు చెప్పిన మూడు సమస్యలను కేంద్రంతో మాట్లాడి ఒకరోజు వ్యవధిలోనే పరిష్కరించాం. ఫిబ్రవరిలో ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతాయి. గూగుల్ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి రెగ్యులేషన్, టాక్సేషన్ కు సంబంధించి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో మాట్లాడారు. అదే పాలసీని అమెజాన్, ఇతర గ్లోబల్ సంస్థలకు కూడా వర్తింపజేస్తాం. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి గేరు మారుస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు.

## చంద్రబాబుకు ఇష్టమెన క్వాంటమ్ ప్రాజెక్టు

క్వాంటమ్ వ్యాలీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇష్టమైన ప్రాజెక్టు. దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఆవిష్కృతమవుతున్న క్వాంటమ్ వ్యాలీ దేశానికే దిక్సూచిగా నిలవబోతోంది. 75ఏళ్ల వయసులో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎనర్జీని అందుకోవడం మాలాంటి వారికి కూడా కష్టమవుతోంది. ఒక టాస్క్ అప్పగించిన తర్వాత 45నిమిషాల వ్యవధిలోనే ఎక్కడివరకు వచ్చిందని అప్ డేట్ అడుగుతారు. ఏపీలో క్వాంటమ్ ఎకోసిస్టమ్ చంద్రబాబు డ్రీమ్. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ, ఐఐటీ మద్రాసు వంటి సంస్థలను ఏకతాటిపైకి తెచ్చి అమరావతి క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం చుట్టారు. భారత ఫ్రేమ్ వర్క్, నిధులతో దీనిని అభివృద్ధి చేస్తున్నాం. ఆంధ్ర క్వాంటమ్ మిషన్ అనౌన్స్ అయ్యాక ప్రతి స్టేట్ దీనిపై దృష్టిసారించింది. విద్యాశాఖ మంత్రిగా కరిక్యులమ్ సెటప్ ఏర్పాటుకు కృషిచేస్తున్నా. క్వాంటమ్ కంప్యూటింగ్ అనేది ఒక వాల్యూ చెయిన్. స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, కంప్రెస్డ్ బయో గ్యాస్ సిటీ, మెడికల్ డివైసెస్ మాన్యుఫాక్చరింగ్... ఇలా 22 సెక్టార్స్ తో దీనిని అనుసంధానిస్తున్నాం. పరిశ్రమలకు సంబంధించిన అనుబంధ యూనిట్లన్నీ 100 కి.మీ. రేడియస్‌లో ఉండేలా చర్యలు చేపడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా కరిక్యులమ్, ఐటిఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సుల నుంచి బ్లూ కాలర్ ఎంప్లాయిస్ సర్టిఫికేషన్ చేస్తున్నాం. మేము ఆ విధమైన ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయడం వల్లే ఈరోజు దేశం మొత్తమ్మీద 50శాతం ఏసీలు ఏపీలో తయారవు తున్నాయి. త్వరలోనే 70శాతానికి చేరుకుంటాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో స్థిరమైన పెట్టుబడులకు మరో కారణం రెన్యువబుల్ ఎనర్జీ. విశాఖ నగరంలో డేటా సెంటర్లకు అవసరమైన రెన్యువబుల్ ఎనర్జీని అతితక్కువ ధరకు మేం ఇవ్వబోతున్నాం. పోలవరం ఎడమ కాలువ ద్వారా అవసరమైన నీటిని అంద జేస్తున్నాం. డేటా సెంటర్స్‌కి మరిన్ని కాస్ట్ ఎఫెక్టివ్ సొల్యూషన్స్ మేం అందజేస్తున్నాం. అందువల్లే ఏపీలో డేటా సెంటర్లపై పెట్టుబడులు పెట్టేందుకు గ్లోబల్ సంస్థలు ముందుకు వస్తున్నాయి. వీటన్నింటికీ మించి పొలిటికల్ విల్ (రాజకీయ సంకల్పం) ముఖ్యం. గత ఎన్నికల్లో ఏపీ అసెంబ్లీకి ఎన్నికైన వారిలో 50శాతం మంది కొత్తవారు. 25మంది మంత్రుల్లో 17మంది తొలిసారి మంత్రి అయిన వారు. ముఖ్యమంత్రి విజన్, ఆలోచనలను అమలు చేసేందుకు మేమంతా కలిసికట్టుగా పనిచేస్తున్నాం. గూగుల్ అనుభవంతో భారీ ఎఫ్‌డీఐ లను రాష్ట్రానికి రప్పించేందుకు కృషిచేస్తున్నాం. రాష్ట్రాలు అభివృద్ధి చెందితే దేశం గెలుస్తుంది. ఎఫ్‌డీఐ రాకకు కావాల్సింది పాలసీల స్థిరత్వం. ఇందుకోసం మేం చిత్తశుద్ధితో అడుగులు వేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.



# డెయిరీ రంగం.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక

- మహిళా సాధికారత, గ్రామీణ ఉపాధులకు ప్రధాన ఆధారం
- ఈ రంగాన్ని లాభదాయకంగా మార్చడంలో ఇండియన్ డెయిరీ అసోసియేషన్ కీలక పాత్ర
- వ్యాపారంతో పాటు సామాజిక సేవలోనూ నారా భువనేశ్వరి విశేష కృషి
- కేరళలో సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్-2026 లో మంత్రి అచ్చెన్నాయుడు



కోజికోడ్/కేరళ (చైతన్యరథం): గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు డెయిరీ రంగం వెన్నెముకగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ ప్రాంతంలో సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్--2026 కార్యక్రమానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం హాజరయ్యారు. పాడి పరిశ్రమ ఉత్పత్తులను పరిశీలించిన అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతులకు నిత్య ఆదాయం, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించడంలో డెయిరీ రంగం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతులకు పశుపోషణ ఆర్థిక భద్రతనిచ్చే మార్గంగా మారిందని, పాల ఉత్పత్తి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ప్రాచీన కాలం నుంచే పశుపోషణ, డెయినీ రంగం భారతీయ నాగరికత ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక జీవితంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా డెయిరీ రంగం జాతీయ ఆర్థిక వ్యవస్థకే కాకుండా గ్రామీణ జీవనోపాధులకు, మహిళా సాధికారతకు, పోషకాహార భద్రతలో కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. అందువల్ల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ అభివృద్ధులను అన్వయిస్తూ డెయిరీ రంగాన్ని మరింత బలోపేతం చేయడం మన అందరి సమష్టి బాధ్యత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. డెయిరీ రంగాన్ని మరింత లాభదాయకంగా, సార్థకంగా మార్చేందుకు శాస్త్రీయ, సాంకేతిక పురోగతిని సమన్వయం చేస్తూ రంగాన్ని శక్తివంతం చేస్తున్న ఇండియన్ డెయిరీ అసోసియేషన్ చేసిన కృషిని మంత్రి హృదయపూర్వకంగా అభినందించారు. సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్--2026 గొప్ప విజయాన్ని సాధించి, దేశ డెయిరీ రంగం పురోగతికి గణనీయమైన తోడ్పాటు అందిస్తుందని ఆకాంక్షించారు. ఫెలిసిటేషన్‌కు సరైన వ్యక్తిని ఎంపిక చేసినందుకు కూడా ఇండియన్ డెయిరీ అసోసియేషన్‌ను అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి.. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్, అలాగే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అని మంత్రి పేర్కొన్నారు. మూడు దశాబ్దాల కృషి, దూరదృష్టి గల నాయకత్వంతో హెరిటేజ్ ఫుడ్స్ భారతీయ డెయిరీ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఆమె నాయకత్వంలో, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ద్వారా ప్రతిష్ఠాత్మక గోల్డెన్ పీకాక్ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్‌ను హెరిటేజ్ ఫుడ్స్ మూడు సార్లు పొందిందని మంత్రి గుర్తు చేశారు. నారా భువనేశ్వరి కేవలం విజయవంతమైన వ్యాపారవేత్త మాత్రమే కాకుండా, దయాగుణాలు కలిగిన ఉత్తమ మానవీయ విలువలు గల వ్యక్తి కూడా అని అన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా, విద్య, ఆరోగ్యం, మహిళా, యువజన అభివృద్ధి, విపత్తు సహాయం వంటి రంగాల్లో వెనుకబడిన వర్గాల సాధికారత కోసం ఆమె అంకితభావంతో సామాజిక సేవ చేస్తూ ఉన్నారని మంత్రి అచ్చెన్నాయుడు కొనియాడారు.

## ఎంఎస్ఎంఈల బలోపేతం దిశగా

# క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం

*- రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్*



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (సీడీపీ)కు గురువారం జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ఆమోదం లభించినట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 45 కామన్ ఫెసిలిటీ సెంటర్లు స్థాపిస్తారన్నారు. ఈ సెంటర్స్ ద్వారా ప్రింటింగ్, అగ్రి-బేస్డ్, గోల్డ్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో సాంకేతిక సదుపాయాలు, ప్యాకేజింగ్ యూనిట్లు, జాబ్ వర్క్ ఫెసిలిటీస్ ఏర్పాటు కానున్నాయన్నారు. ఈ కేంద్రాలు పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, సుమారు 1,840 ఎంఎస్ఎంఈ యూనిట్లకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. తద్వారా నిరుద్యోగ యువతకు 7,500 కు పైబడి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కలుగనున్నట్లు మంత్రి తెలిపారు.

శుక్రవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిన ఫలితంగా ఈ కార్యక్రమానికి రూపకల్పన జరిగిందన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో ఎంఎస్ఎంఈ రంగానికి బలాన్నిచ్చే విధంగా, సెక్టార్ ఆధారిత క్లస్టర్లను అభివృద్ధి చేయడం ద్వారా పరిశ్రమల సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులను కేటాయించిదని, ప్రతి ప్రాజెక్టుకు రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్ల వరకు ఆర్థిక సహాయాన్ని అందించనుందన్నారు. ఈ ప్రాజెక్టుల కింద మొత్తం 45 కామన్ ఫెసిలిటీ సెంటర్స్ అభివృద్ధి చేస్తారన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ సహకారంతో 40 క్లస్టర్ ప్రాజెక్టులు ఇప్పటికే గ్రౌండ్ అవుతున్నాయని, ఇప్పుడు రాష్ట్రం తన సొంత స్కీమ్‌గా సీడీపీని ప్రారంభించిందన్నారు.

సెంట్రల్ స్కీమ్ విధానానికి అనుగుణంగా, ఈ ప్రాజెక్టులలో మిషనరీపై 100% సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, భవనాలు ఎస్పీవీలు నిర్మించుకుంటాయని, భూమి ఏపీఐఐసీ పార్కుల్లో సమకూరుస్తారని మంత్రి తెలిపారు. ఈ విధానం ద్వారా పరిశ్రమలకు క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్, ఆపరేటింగ్ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయన్నారు.

ఇదే దిశగా, ముఖ్యమంత్రి.. సిఎం ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రాం (సిఎమ్ఈజిపి) ను కూడా ప్రారంభించేందుకు ఆమోదం తెలిపారన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పిఎంఈజిపి) తరహాలో ఉండి, ఆంట్రప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఉంటుందన్నారు. పిఎంఈజిపి తరహాలో సిఎమ్ఈజిపి లో కూడా మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్‌కి రూ.50 లక్షల వరకు, సర్వీస్ యూనిట్స్‌కి రూ.20 లక్షల వరకు రుణ సబ్సిడీ అందిస్తారన్నారు.

గతంలో పెండింగ్‌లో ఉన్న ఎంఎస్ఎంఈ ఇన్సెంటివ్స్ రూ.1500 కోట్లలో రూ.438 కోట్లను ఇప్పటికే విడుదల చేశామని, వీటిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రూ.230 కోట్ల కేటాయింపుతో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ఇంకా మిగిలిన పెండింగ్ ఇన్సెంటివ్‌ల కోసం మరో రూ.1000 కోట్ల నిధుల సమీకరణ జరుగుతోందని మంత్రి తెలిపారు.

మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం మైక్రో క్రెడిట్ ప్లాన్, యాన్యువల్ క్రెడిట్ ప్లాన్ లను అమలు చేస్తోందని, సిఆర్పీ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో మహిళలకు లోన్ సదుపాయాలు అందుబాటులోకి తెచ్చి, "మన డబ్బులు -- మన లెక్కలో" అనే మొబైల్ యాప్ ద్వారా డిజిటల్ లావాదేవీల్లో పారదర్శకతను తీసుకువచ్చామన్నారు. జరిగిందన్నారు.

అలాగే, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పెన్షన్ రీ-వెరిఫికేషన్ ప్రాసెస్ వేగవంతంగా కొనసాగుతోందని, సుమారు 8 లక్షల దివ్యాంగ పెన్షనర్లలో 6 లక్షలమందిని రీ-వెరిఫై చేసి, 90 వేల మందిని అనర్హులుగా గుర్తించినా, వారిలో అర్హత ఉన్నవారికి తిరిగి పెన్షన్ కొనసాగించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ ప్రక్రియలో పౌరుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని సక్రమమైన రీ-వెరిఫికేషన్ జరుగుతోందన్నారు.

# 'పీఠికాపుర సంక్రాంతి సంబరాలు' లక్ష్యం..

**అంతరించిపోతున్న కళలకు జీవం పోయడం: మంత్రి కందుల దుర్గేష్**



పిఠాపురం (చైతన్యరథం): అంతరించిపోతున్న ప్రాచీన కళలను కాపాడటానికి, చేతివృత్తులను ప్రోత్సహించి మన సాంస్కృతిక వైభవాన్ని పునర్జీవింపజేయడానికే 'పీఠికాపుర సంక్రాంతి సంబరాలను' నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఓ.బి.ఎస్. మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైన ఈ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, నాదెండ్ల మనోహర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఈ సంబరాల్లో తోలుబొమ్మలాట, తప్పెటగుళ్ళు, హరికథ, బుర్రకథ, జముకులాట వంటి అరుదైన కళారూపాలను ప్రదర్శించడం ద్వారా మన వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నామన్నారు. కొండపల్లి బొమ్మలు, చేనేత వస్త్రాల స్టాళ్లను ఏర్పాటు చేసి హస్తకళాకారులకు అండగా నిలిచామని తెలిపారు.

ప్రపంచ రాజకీయ చరిత్రలో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో జనసేనను గెలిపించి, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరణకు జనసేనాని పవన్ కళ్యాణ్ చేసిన త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. పంచాయతీరాజ్ మంత్రిగా ఒకే రోజు రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించడం, 'పల్లె పండుగ' ద్వారా గ్రామీణ రహదారుల నిర్మాణం చేపట్టడం విప్లవాత్మకమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన జల్ జీవన్ మిషన్ నిధులను వినియోగించి ఉభయ గోదావరి, ప్రకాశం జిల్లాల తాగునీటి కష్టాలను తీర్చేందుకు 'అమరజీవి జలధర వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు నిడదవోలు నియోజకవర్గం లోని పెరవలి వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని తెలిపారు.

ఎమ్మెల్యేగా తనకు వచ్చే వేతనాన్ని పిఠాపురంలోని అనాథ పిల్లల సంక్షమానికి కేటాయించడం పవన్ కళ్యాణ్ సేవా నిరతికి నిదర్శనమని మంత్రి కొనియాడారు. ఏపీని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో పరిపాలనాదక్షులైన సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి సూచనలు దిశానిర్దేశం చేస్తున్నాయని, పర్యావరణం మరియు ఎకో టూరిజంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని మంత్రి వివరించారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పేదరికం లేని సమాజం కోసం అందరూ భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# పిఠాపురంలో సంక్రాంతి సంబరాల్లో మంత్రి నారాయణ

**- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి పర్యటన**

పిఠాపురం (చైతన్యరథం): పిఠాపురంలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి శుక్రవారం మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఒకేసారి రూ.185 కోట్లతో శంకుస్థాపనలు, రూ.26 కోట్లతో ప్రారంభోత్సవాలు జరగడం సంతోషంగా ఉందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. పవన్ కళ్యాణ్ చొరవతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. గత ప్రభుత్వంలో ఎప్పుడు ఎవరిని అరెస్ట్ చేస్తారో ఎవరిని జైలుకు పంపుతారు అని భయంతో ఉండేవారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. కేంద్ర సహాయంతో రాష్ట్రంలో సంక్షేమం,అ భివృద్ధిని రెండు కళ్లు గా భావించి ముందుకెళ్తున్నాం. పెన్షన్ల పెంపు, ఉచిత బస్సు సౌకర్యం, తల్లికి వందనం,్రైతులకు 20 వేలు హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి 10 లక్షల కోట్లు అప్పు చేసి వెళ్ళిపోయింది. గత ప్రభుత్వానికి ఆర్థిక వ్యవస్థపై అవగాహన లేదు. ఫైనాన్సియల్ ప్లానింగ్ లేక ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసి వెళ్ళిపోయింది. పవన్ కళ్యాణ్ శాఖలోని జలజీవన్ మిషన్ కింద కేంద్రం రూ.25 వేల కోట్లు కేటాయిస్తే గత ప్రభుత్వం ఖర్చు చేయలేదు. కేవలం రూ.400 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి వెళ్ళిపోయారు. రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవడంతో కేంద్రం నిధులు విడుదల చేయలేదు. గత ప్రభుత్వ అవకతవకలు సరిదిద్ది సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు_్నారు. పిఠాపురం,గొల్లప్రోలు మున్సిపాలిటీల అభివృద్ధికి నా వంతు



సహకారం అందిస్తాను.

## దేవాదాయశాఖ మంత్రి అధ్వర్యంలో

# 108 తెలుగునాడు యూనియన్ తాత్కాలిక కమిటీ ఏర్పాటు

- **108 ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది**
- **రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 108 సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం శుభపరిణామం**
- **సమాజ సేవే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
- **మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టీకరణ**

అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వంలో సిఐటియులో ఉన్న 108 సిబ్బంది.. అరబిందో సంస్థ చేసిన అన్యాయానికి వ్యతిరేకంగా రెండుగా చీలింది. వారిలో అత్యధికులు.. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు అధ్యర్యంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమీక్షంలో తెలుగునాడు 108 ఎంప్లాయిస్ యూనియన్‌గా ఏర్పడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 108 సిబ్బంది భారీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మల్యాద్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు వారధిగా ఉన్న 108, 104 సేవలు అమూల్యమైనవన్నారు. గత ప్రభుత్వం ఈ సిబ్బందిని మోసం చేసింది. రూ.2 కోట్ల రాయితీలను కట్ చేసి, యాజమాన్యంతో కుమ్మక్కై దోచుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి పేదవాడికి న్యాయం చేస్తోంది. లక్షలాది ప్రాణాలు కాపాడుతున్న 108, 104 కార్మికులకు అండగా నిలుస్తాం. భారత్‌లోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానంతో 18 నెలల్లోనే 25.3% పెట్టుబడులు సాధించాం. కార్మికుల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని గుర్తుచేశారు. గతంలో దోచుకున్న వ్యక్తులను యూనియన్‌లో చేర్చుకోవద్దని సూచిస్తున్నా. 108 ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 108 సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం శుభపరిణామం అన్నారు.



గొట్టిముక్కల రఘురామరాజు మాట్లాడుతూ 2024 ఎన్నికల ముందు 108 సిబ్బంది తమ సమస్యలు వివరించారన్నారు.. కూటమి అధికారంలోకి వచ్చాక వారి సమస్యలకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 108 సిబ్బంది యూనియన్‌గా ఏర్పడ్డం సంతోషంగా ఉంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా 108 ఉద్యోగులు సభ్యత్వం తీసుకున్నారు. మిగతా వారు కూడా సభ్యత్వం తీసుకునే విధంగా కృషి చేస్తాం. మీరు గరుత్మంతుల్లా ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారు. టి.ఎన్.టి.యు.సి తరపున మీకు, మీ కుటుంబాలకు అండగా ఉంటాం. చంద్రబాబు నాయుడు 2003లో 4 అంబులెన్స్‌లతో 108ను ప్రారంభించారు. కార్మికుల సంక్షేమం కోసం నిజాయితీగా పోరాడాలని పిలుపునిచ్చారు.

గురజాల మల్యాద్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 30 నిమిషాల్లో చేరుకునే 108 వాహనం, ఇప్పుడు 18 నిమిషాల్లోనే ప్రమాద స్థలానికి చేరుతోందన్నారు. ఆరోగ్య రంగానికి గతంలో రూ.190 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ.310 కోట్లు ఖర్చు చేస్తోంది. నిర్మాణాత్మకంగా పనిచేస్తే యాజమాన్యం గుర్తిస్తుంది. ప్రతి కార్మికుడికి ఇల్లు ఉండేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. ఆపద్భాంధవులైన108 సిబ్బందికి గుర్తింపు రావాలని ఆకాంక్షిస్తున్నాను. కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.

అనంతరం తాత్కాలికంగా 7గురితో కూడిన 108 తెలుగునాడు కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రెసిడెంట్‌గా పూజారి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోను రత్తయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా శేషం ప్రశాంత్, జనరల్ సెక్రటరీగా జల్లేపల్లి యుగంధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ మస్తాన్, సెక్రటరీగా మురాల అమలేశ్వరావు, ట్రెజరర్‌గా బి వి శ్రీనివాసరావు, ప్రధాన సలహాదారులుగా సుంకర శ్రీనివాసరావులను ప్రకటించారు.

# మద్యం సీసాలతో తిరుమల పవిత్రతకు మచ్చ

- **వైసీపీ కుట్ర బట్టబయలు**
- **భూమన స్క్రిప్ట్ ప్రకారమే కౌస్తుభం గెస్ట్‌హౌస్ వద్ద మద్యం సీసాలు**
- **టీటీడీ బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు**

అమరావతి (చైతన్యరథం): తిరుమల కొండపై మద్యం సీసాలు వేసి వైసీపీ ముఠా అపవిత్రం చేయాలని చూసిందని మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు ఎం.ఎస్ రాజు మండిపడ్డారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కౌస్తుభం గెస్ట్ హౌస్ వద్ద వైసీపీ ముఠా పథకం ప్రకారమే మద్యం సీసాలు వేసి అసత్య ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. హిందువుల పవిత్ర ఆలయం తిరుమలపై నిత్యం వైసీపీ అనేక అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. మద్యం బాటిల్లు వేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి ఆయన అనుచరులు నిత్యం ఏదో ఒక కుట్రలు చేస్తూ.. ఆలయ పవిత్రను దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు.

**పథకం ప్రకారమే కుట్ర**



భూమన స్క్రిప్ట్ ప్రకారమే కౌస్తుభం గెస్ట్ హౌస్ వద్ద వైసీపీ నాయకులు మద్యం సీసాలు వేశారని ఎంఎస్ రాజు ఆరోపించారు. ఈ కుట్రలో సాక్షి ఫోటోగ్రాఫర్, వైసీపీ కార్యకర్త కోటి పాత్రధారులు కాగా.. వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధి ప్రధాన పాత్రధారి అని తెలిపారు. కావాలనే ఖాళీ మద్యం సీసాలు వేసి... వీడియోలు తీసి సోషల్ మీడియాలో విష ప్రచారం చేశారన్నారు. ఆ తరువాత భూమన మీడియా ముందుకు వచ్చి తిరుమలలో అపవిత్రం జరిగిందంటూ హై డ్రామా సృష్టించారన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన క్యూ ఆర్ కోడ్, సీసీ కెమెరాలు నిందితులను గుర్తించాయని వెల్లడించారు. క్షీర సాగర మథనంలో ఉద్భవించిన అమూల్యమైన రత్నం ఆ "కౌస్తుభం". ఆనాడు సముద్రుడు ఆ రత్నాన్ని శ్రీమహావిష్ణువుకు సమర్పిస్తే.. స్వామివారు దానిని తన వక్షస్థలంపై హారంగా ధరించారు. అంతటి పవిత్రమైన పేరు కలిగిన భవనం మన తిరుమలలోని "కౌస్తుభం" గెస్ట్ హౌస్. కానీ, అధికారం పోయినా అహంకారం చావని కొందరు నీచులు.. ఆ పవిత్ర నామానికి, ఆ పవిత్ర కొండకు ద్రోహం తలపెట్టారని ఎంఎస్ రాజు ధ్వజమెత్తారు. గతంలో కూడా భూమన ఇలానే అనేక కుట్రలు చేయగా.. అన్నీ విఫలమయాయని మండిపడ్డారు. భూమన లాంటి నాస్తికులను టీటీడీ చైర్మన్‌గా చేసి వైసీపీ చాలా పెద్ద అపచారం చేసిందని విమర్శించారు. వైకుంఠ ఏకాదశి నాడు అధిక సంఖ్యలో భక్తులు వస్తే.. సాక్షి అసత్య ప్రచారాలు చేసిందని మండిపడ్డారు. ఇకనైనా తిరుమలపై ఇలాంటి నీచ ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు.

**లడ్డూ నుంచి పట్టు వస్త్రాల వరకు కుంభకోణాలే**

జగన్ ఐదేళ్లలో తిరుమలను ఆర్థిక వనరుగా మార్చుకున్నారని ఎంఎస్ రాజు ఆరోపించారు. లడ్డూ నుంచి స్వామి వారికి సమర్పించే పట్టు వస్త్రాలు వరకు అనేక కుంభకోణాలకు పాల్పడ్డారని ఆరోపించారు. మరమ్మతుల పేరుతో గోవింద స్వామి ఆలయంపై ఉన్న బంగారం కొట్టేసిన ఘనులు వైసీపీ నాయకులన్నారు. వైసీపీ హయంలో తిరుమలల్లో అన్నప్రసాదంలో సైతం నాణ్యత లోపించిందని పేర్కొన్నారు. టీటీడీ నిధులను దారి మళ్లించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. ఇప్పటికీ భూమన అనుచరులే కొండపై అనేక అసత్య ప్రచారాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అలాంటి వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పరకామణి దొంగతనం గురించి హైకోర్టే విస్తుపోతుంటే.. జగన్ మాత్రం చిన్న కేసు అని అవహేళనగా మాట్లాడటం విడ్డూర మన్నారు. జగన్ కోట్లాది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని.. ఇకనైనా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**తిరుమలలో మరింత అభివృద్ధి**

నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వంలో తిరుమలలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. బీఆర్ నాయుడు చైర్మన్‌గా కాకుండా శ్రీవారి భక్తుడుగా ఆలయ ప్రతిష్టను కాపాడుతున్నారని కొనియాడారు. నాణ్యమైన లడ్డూలను భక్తులకు సరఫరా చేస్తున్నామన్నారు. గతంలో కంటే అధిక సంఖ్యలో లడ్డూ విక్రయాలు పెరిగాయని పేర్కొన్నారు. అలానే నాణ్యమైన అన్నప్రసాదం భక్తులకు ఇస్తున్నామన్నారు. తిరుమలలో భద్రత పెంచి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వంలో రూ.3000 భృతి ఇస్తున్నట్లు ఎంఎస్ రాజు గుర్తు చేశారు.

# విధ్వంసం, అరాచకం.. జగన్ విధానం

- తేనె పూసిన కత్తి, గోముఖ వ్యాఘ్రం
- ప్రజలు తిరస్కరిస్తే.. తప్పు చేశారనడం అవివేకం
- గంజాయి బ్యాచ్‌ని ప్రోత్సహించి, యువశక్తిని నిర్వీర్యం చేశారు
- కుప్పానికి నీళ్లు పేరిట డ్రామాలు
- పూర్తికాని వెలిగొండను జాతికి అంకితం చేసిన ఘనుడు
- రాష్ట్రానికి పెట్టుబడుల వరద చూసి కుళ్లు
- అమరావతి పనుల వేగంతో కడుపుమంట
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధ్వజం

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అరాచక పాలనతో అతలాకుతలం చేసిన జగన్ మోహన్ రెడ్డి, ఇప్పుడు ఓటమి భారంతో నీతులు మాట్లాడటం హాస్యాస్పదమని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాజాగా జగన్ నిర్వహించిన మీడియా సమావేశంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని ప్రజలు కేవలం 11 స్థానాలకే పరిమితం చేశారంటేనే సమాజం ఆయన్ని ఎంతగా అసహ్యించుకుంటుందో అర్థమవుతోంది. ఆ ఓటమికి బాధ్యత వహించాల్సింది పోయి, అది ప్రజల తప్పే అన్నట్లుగా జగన్ మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనం. సభ్య సమాజం తిరస్కరించిన వ్యక్తి కూడా బుద్ధి తెచ్చుకోకుండా ఇంకా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. మీడియా ముందు మాట్లాడిన సమయంలో జగన్ హావభావాలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోంది. నోట్లో వేలు పెడితే కొరకలేనంత మృదువుగా, ఏదో పాలు తాగే పసిబిడ్డలా నటిస్తున్నారు. కానీ, ఆ మృదుత్వం వెనుక ఉన్న కర్కశత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదు. ఆయన ఐదేళ్ల పాలనలో ఎంతటి దుర్మార్గం జరిగిందో, ప్రజలను ఎంతగా భయభ్రాంతులకు గురిచేశారో అందరికీ గుర్తుంది. రాజకీయాల్లో ఉనికి కోసం జగన్ పడుతున్న పాట్లు చూస్తుంటే జాలి వేస్తోంది. ఆయన చూపిస్తున్న అమాయకత్వాన్ని గుర్తించలేనంత అమాయకులు కాదు రాష్ట్ర ప్రజలు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, ఇప్పుడు ప్రజలకే వదిలేస్తున్నా అని చెప్పడం విడ్డూరం. ఇప్పటికే ప్రజలు విజ్ఞతతో తీర్పు ఇచ్చారు కాబట్టే, కూటమి ప్రభుత్వాన్ని బలపరిచి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకున్నారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో సాగించిన విధ్వంసాన్ని ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే, ప్రతి ఒక్కరూ భయపడాల్సిన పరిస్థితి ఉండేది. వ్యవస్థలన్నింటినీ నాశనం చేసి, ఇప్పుడు కొత్తగా ముసుగు వేసుకుని వస్తే ఎవరూ నమ్మరు. కేవలం రాజకీయ ఉనికి కోసం చేస్తున్న ఈ ప్రయత్నాలు జగన్ పతనానికి పరాకాష్టగా మంత్రి ఆనం అభివర్ణించారు.

**మతి భ్రమించిన మాటలు**

జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి, మాదక ద్రవ్యాలను పెంచి పోషించారు. గంజాయి బ్యాచ్‌లను ప్రోత్సహించి యువతను సర్వ నాశనం చేశావు. వీధి వీధినా గంజాయి విచ్చలవిడిగా దొరికేలా చేసి, రాష్ట్రంలోని యువతను మత్తుకు బానిసలుగా మార్చారు. యువత చేతులకు ఉపాధి ఇవ్వాల్సింది పోయి, గంజాయిని ఇచ్చి వారి భవిష్యత్తును నాశనం చేశారు. జగన్ ఒక ఆర్థిక ఉగ్రవాది. రాజకీయాల్లో మార్పులు రావడం సహజం, కానీ జగన్ మోహన్ రెడ్డి అరాచకాలను, అబద్ధాలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. అబద్ధాలు చెప్పడానికి జగన్ తన క్రిమినల్ బ్రెయిన్‌ను వాడుతున్నారు. జగన్ .. మీకు ఏమైనా మతి భ్రమించిందా? ఏ పని జరిగినా అది నేనే చేశాను అని క్రెడిట్ తీసుకోవడం ఏంటి? ఐదేళ్లు అరాచకమే సిద్ధాంతంగా రాష్ట్రాన్ని పీడించారు. ఇప్పుడు ఏమీ తెలియనట్లు ప్రజల మధ్యకు వచ్చి అబద్ధాలు చెబుతున్నారని మంత్రి ఆనం దుయ్యబట్టారు.

పోలవరం ప్రాజెక్టులో జగన్ ఐదేళ్ల పాలనలో కనీసం 2 శాతం పనులు కూడా చేయలేదు. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టు నేనే కట్టాను, నా వల్లే పూర్తయింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు. పూర్తి కాని ప్రాజెక్టుల దగ్గర శిలాఫలకాలతో ఫోటోలు దిగడం మీకే చెల్లింది. హంద్రీ-నీవా ప్రాజెక్టులో మీ హయాంలో ఒక్క అడుగు పని కూడా జరగలేదు. కుప్పానికి నీళ్లు ఇచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారు.. ఆనాడు మీరు చేసిన పని ఏంటి? సగం తవ్విన కాలువలో ట్యాంకర్లతో నీళ్లు పోసి, తాత్కాలికంగా ఒక గేటు పెట్టి, హెలికాప్టర్‌లో వెళ్లి ఫోటోలు దిగారు. మీరు వెళ్లిపోయిన అరగంటకే ఆ గేటు ఊడిపోయింది. కాలువలో కాళ్లు కడుక్కుందామన్నా నీళ్లు లేని పరిస్థితి. అదీ మీరు కుప్పానికి ఇచ్చిన నీరు!



మీ దగ్గర సొంత పేపర్, సొంత ఛానల్ ఉంది కదా అని అవాస్తవాలను నిజాలుగా నమ్మించాలని చూడకండి. ఆ మీడియా సంస్థలు మీకు ఎలా దక్కాయో అందరికీ తెలుసు. కేవలం అబద్ధాలు ప్రచారం చేసి పబ్బం గడుపుకోవడం మీ అలవాటు. మీరు మాట్లాడిన మాటలు వింటుంటే.. సర్ ఆర్థర్ కాటన్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు సాగునీరు ఇచ్చింది తానే అన్నట్లుగా జగన్ నటన ఉందని మంత్రి ఆనం ఎద్దేవా చేశారు

**రాయలసీమ ద్రోహి జగన్**

ప్రతిపక్ష హోదా స్పీకర్ ఇవ్వలేదని, చంద్రబాబు నాయుడు ఇవ్వనివ్వలేదని ఏడుస్తున్నారు. మీకు 11 సీట్లు ఇచ్చింది ప్రజలా లేక చంద్రబాబు నాయుడా? మీ ఆలోచనా ధోరణి ఎంత విచిత్రంగా ఉందో ప్రజలు గమనిస్తున్నారు. ఐదేళ్లలో రాయలసీమ ప్రజల జీవితాలను నాశనం చేసి, ఇప్పుడు రాయలసీమ ఉద్ధారకుడిలా మాట్లాడటం హాస్యాస్పదం. మీ అరాచకాలు చూసి సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా ప్రజలు మిమ్మల్ని ఓడించే పరిస్థితికి వచ్చారు. అయినా మీలో ఏమాత్రం మార్పు రాలేదు. ప్రతిపక్ష హోదా రాకుండా ప్రజలు మీకు తక్కువ సీట్లు ఇస్తే.. ఆ తప్పు ప్రజలది కాదన్నట్లు, కేవలం చంద్రబాబు నాయుడు, స్పీకర్ మీకు హోదా ఇవ్వడం లేదని ఏడవడం మీ అవివేకానికి నిదర్శనం. అసెంబ్లీకి వెళ్లం, మాకు గౌరవం లేదు అని చెప్తున్న మీరు.. మీ ఎమ్మెల్యేలను పంపి అసెంబ్లీ రిజిస్టర్లలో సంతకాలు ఎందుకు పెట్టించారు? ప్రజల పన్నుల ద్వారా వచ్చే జీతాలు, అలవెన్సులు తీసుకోవడానికి ఏమాత్రం సిగ్గు అనిపించడం లేదా? జీతాలు కావాలి కానీ, ప్రజల సమస్యలపై అసెంబ్లీలో చర్చించడానికి మాత్రం ధైర్యం లేదా? నిజంగా రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసి తప్పు చేశారని మీరు భావిస్తే.. మీకు అంతగా ప్రజా మద్దతు ఉందని నమ్మకం ఉంటే, మీతో పాటు గెలిచిన ఆ 11 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి. మళ్లీ ఎన్నికలకు వెళ్లి ప్రజలు మీకు ఓటు వేస్తారో లేదో తేల్చుకోండి. అంతేకానీ, రాజ్యాంగ వ్యవస్థలను, ప్రజాస్వామ్యాన్ని కించపరిచేలా మాట్లాడటం ఆపండి. రాజకీయాల్లో విలువలు కాపాడేవారు మీ తీరు చూసి కన్నీటి పర్యంతమవుతున్నారు. అబద్ధాలతో, క్రిమినల్ ఆలోచనలతో రాజకీయాల్లో మనుగడ సాగించాలని చూడటం ప్రజాస్వామ్యానికే అవమానం. రాజ్యాంగాన్ని గౌరవించని జగన్‌కు ప్రజాస్వామ్యవాది అని పిలుచుకునే అర్హత కూడా లేదని మంత్రి ఆనం స్పష్టం చేశారు.

**సిగ్గుగా లేదా..**

మీ ఐదేళ్ల పాలనలో ఒక్క కొత్త పరిశ్రమనైనా తెచ్చారా? ఉన్న పరిశ్రమలను తరిమికొట్టిన చరిత్ర మీది. పెద్ద కంపెనీలను పక్కన పెడితే, చివరికి బనియన్లు, డ్రాయర్లు కుట్టే కంపెనీలు కూడా మీ అరాచకాలు భరించలేక పక్క రాష్ట్రాలకు పారిపోయాయి. పరిశ్రమలని తరిమేసి, మీ ప్యాలెస్‌ల మీద ఉన్న శ్రద్ధ రాష్ట్రం మీద లేక యువతకు ఉపాధి లేకుండా చేశారు. నేడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ విదేశాల్లో పర్యటిస్తూ, పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలను కలుస్తూ పెట్టుబడులు తీసుకువస్తున్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ఇటీవల ఇచ్చిన నివేదిక ప్రకారం.. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో 25.3 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. ముంబై లాంటి నగరాలను కాదనుకుని మరీ కంపెనీలు ఆంధ్ర వైపు వస్తున్నాయంటే, అది కూటమి ప్రభుత్వ విజయం. గతంలో భోగాపురం విమానాశ్రయం ఎందుకు అని ప్రశ్నించిన జగన్, నేడు అక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి సిగ్గుపడాలి. దాదాపు 200 పైగా విమానాలు పార్కింగ్ చేసుకునే వెసులుబాటు, 6 మిలియన్ల ప్రయాణీకుల సామర్థ్యంతో ఈ విమానాశ్రయం రూపుదిద్దుకుంటోంది. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదు, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇదొక గేట్ వే. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నిరంతర కృషితో సాకారమైన.. భోగాపురం విమానాశ్రయాన్ని కూడా నేనే కట్టాను అని జగన్ క్రెడిట్ తీసుకోవడం సిగ్గుచేటు అని మంత్రి ఆనం మండిపడ్డారు.

2014-19 మధ్య రాష్ట్రం విడిపోయిన కష్టాల్లో ఉన్నా సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమించి అభివృద్ధి బాట పట్టించారు. ఇప్పుడు మళ్ళీ అదే స్ఫూర్తితో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. రిలయన్స్, ఇండిచిప్ సెమీకండక్టర్స్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి రావడం మన యువతకు దక్కిన వరం. ఈ రాష్ట్రంలో విమానాశ్రయాలు కట్టినా, నీటిపారుదల ప్రాజెక్టు కట్టినా ఆ ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదే. ఆయన ఆలోచనా విధానంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలా అండగా ఉంటోంది. జగన్ ఓడిపోయాక సైలెంట్‌గా ఉన్నారా అంటే అదీ లేదు. ధర్నాలు, ర్యాలీల పేరుతో దౌర్జన్యాలు చేశారు. మనుషుల తలలపై నుంచి కార్లు పోనిచ్చి చంపేసి.. ఆ నెపం ప్రభుత్వంపై నెట్టాలని చూశారు. కానీ భగవంతుడు సీసీ కెమెరాల రూపంలో మీ ఆకృత్యాలను బయటపెట్టాడు. సొంత డ్రైవర్‌ను చంపిన వ్యక్తిని కౌగిలించుకునే మీరు.. గంజాయి మత్తులో అరాచకాలు చేసే వారిని పరామర్శించే మీరు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం ఏంటి? జగన్ ప్రోత్సహిస్తున్నది హత్యలు, మాదక ద్రవ్యాలనేనా అని మంత్రి ఆనం సూటిగా ప్రశ్నించారు.

**విజన్ అంటే చంద్రబాబుదే**

వెలుగొండ ప్రాజెక్టును జాతీయం చేశానని ప్రెస్ మీట్‌లో చెప్పుకునేందుకు సిగ్గు అనిపించ లేదా? అక్కడ చుక్క నీరు లేక ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతుంటే.. మీరు మాత్రం ట్యాంకర్లతో నీళ్ల పోయించి, శిలాఫలకం వేసి, హెలికాప్టర్‌లో ఫోటోలు దిగి వచ్చారు. మీరు తిరిగి రాకముందే ఆ నీళ్లు ఎండిపోయాయి. ఆ ప్రాజెక్టును వచ్చే ఏడాదిలోగా పూర్తి చేసి నీరు ఇవ్వాలని మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారు. 10 ఏళ్ల క్రితమే చంద్రబాబు పట్టిసీమ తెచ్చి గోదావరి జలాలను కృష్ణాతో కలిపారు. దానివల్ల కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి.. శ్రీశైలం, సాగర్ జలాలను రాయలసీమకు, తెలంగాణకు మళ్లించే గొప్ప అవకాశం కల్పించారు. అదీ విజన్ అంటే! మీరు రాయలసీమ లిఫ్ట్ కోసం ఒక్క అనుమతి అయినా తెచ్చారా? సోమశిల, సంగం, నెల్లూరు బ్యారేజీలు మీరు కట్టారా? తెలుగుగంగ ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. సోమశిల, కండలేరు రిజర్వాయర్లను పూర్తి చేసి 169 టీఎంసీల నిల్వ సామర్థ్యం తెచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం. ఈరోజు అక్కడ 120 టీఎంసీల నీరు ఉందంటే అది మా ప్రభుత్వం చేసిన పుణ్యమే. మీ హయాంలో కరువు కాటకాలతో రైతులు ఒక పంటకు కూడా ఇబ్బంది పడేవారు. కానీ నేడు చంద్రబాబు నాయుడు కృషితో రెండో పంటకు కూడా నీరు ఇస్తున్నాం. ఎన్నడూ లేని విధంగా 7.5 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని మంత్రి ఆనం చెప్పారు.

**అమరావతి పనులు చూసి కడుపుమంట**

మెడికల్ కాలేజీలకు శంకుస్థాపనలు చేసి పారిపోవడం కాదు, వాటిని పూర్తి చేసే దమ్ము మా కూటమి ప్రభుత్వానికి ఉంది. గతంలో ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు తెచ్చింది చంద్రబాబు నాయుడే. మీరు కేవలం ఫోజులు కొట్టారు తప్ప, ఒక్క విద్యార్థికి కూడా ఉపయోగపడే పని చేయలేదు. రాష్ట్రవ్యాప్తంగా మీ బంధువులను, అనుచరులను పెట్టి దోచుకున్నారు. విశాఖ నుంచి ఇచ్ఛాపురం దాకా ఒకరు, కోస్తాలో మరొకరు, తిరుపతిలో ఇంకొకరు.. ఇలా రాష్ట్రం మొత్తాన్ని దోచుకున్నారు. చివరకు తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడి హిందువుల మనోభావాలను దెబ్బతీశారు. దేవుడి ప్రసాదాన్ని కలుషితం చేసిన పాపం మిమ్మల్ని వదలదు. రాష్ట్రానికి రాజధాని అవసరం లేదంటావు కానీ, నీకు మాత్రం తాడేపల్లి, హైదరాబాద్, బెంగళూరు, పులివెందులలో ప్యాలెస్‌లు కావాలా? అమరావతిని నాశనం చేసి ప్రజలను రోడ్డున పడేశావు. అమరావతి రైతులు పాదయాత్ర చేస్తుంటే వారిపై కేసులు పెట్టి వేధించావు. ఈరోజు అమరావతిలో పనులు వేగంగా జరుగుతుంటే కడుపు మంటగా ఉందా అని జగన్‌ను మంత్రి ఆనం నిలదీశారు.

**తరిమికొట్టే రోజు దగ్గరలోనే..**

వైకుంఠ ఏకదశి వేడుకలు ప్రశాంతంగా జరుగుతుంటే, మీ సోషల్ మీడియా కార్యకర్తలు తిరుమలలో ఖాళీ మద్యం సీసాలు తెచ్చి అక్కడ పెట్టి అపచారం చేయాలని చూశారు. సింహాచలంలో ప్రసాదంలో నత్తలు ఉన్నాయని తప్పుడు వీడియోలు చేయించారు. మీ వికృత చేష్టలన్నీ సీసీ కెమెరాల్లో బయటపడ్డాయి. రాజకీయాల కోసం ఇంత నీచానికి ఒడిగడతారా? హిందూ ఐక్యతను చూసి ఓర్వలేక ఇలాంటి సైకో పనులు చేస్తున్నారా? యువతకు మీరు ఇచ్చింది ఉద్యోగాలు కాదు.. గంజాయి, మాదక ద్రవ్యాలు. మీ ఆఫీసులే డ్రగ్స్ ముఠాలకు అడ్డాలుగా మారాయి. హత్యలు, నేరాలు చేసేవారిని పరామర్శించడానికి వెళ్తున్నారంటే మీరు దేన్ని ప్రోత్సహిస్తున్నారు? మీరు ఒక రాజకీయ, ఆర్థిక ఉగ్రవాది. మిమ్మల్ని ఏ విధంగా శిక్షించాలో అని న్యాయస్థానాలు కూడా ఆలోచించాల్సిన పరిస్థితి వచ్చింది. రాయలసీమను రత్నాల సీమ చేస్తానని చెప్పి రాళ్ల రప్పల సీమగా మార్చావు. కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు దండుకున్నావు తప్ప ఒక్క గ్రామానికి నీళ్లు ఇవ్వలేదు. మీ పాలనలో రథలు తగలబడ్డాయి, విగ్రహాలు ధ్వంసమయ్యాయి. అవన్నీ చూస్తుంటే రక్తం మరుగుతోంది కానీ, సభ్యత అడ్డు వస్తోంది కాబట్టి గ్రామీణ భాష వాడలేకపోతున్నాం. ఇకనైనా మీ వికృత చేష్టలు మానుకోండి. ప్రజలను, వారి మతాలను ప్రశాంతంగా ఉండనివ్వండి. ఈ రాష్ట్రం నుంచి మిమ్మల్ని చీడపురుగులా ప్రజలు తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉందని మంత్రి ఆనం హెచ్చరించారు.

## జూదం, పందెం భోగిమంటల్లో కాలాలి..

# ఆచారం, సంప్రదాయం వెలగాలి

- **భావి తరాలకు సంక్రాంతి గొప్పదనాన్ని తెలిపేలా పండుగ చేసుకుందాం**
- **పిఠాపురంలో పోటీ చేయడం భగవంతుడి సంకల్పం**
- **ఇక్కడ కులాల మధ్య చిచ్చు పెడితే ఉపేక్షించను**
- **లా అండ్ ఆర్డర్ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి**
- **పొత్తులను బలహీనపరిచేలా కూటమి నాయకులు మాట్లాడొద్దు**
- **పిఠాపురంలో "పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలను" ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



పిఠాపురం (చైతన్యరథం): తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన పండగ సంక్రాంతి.. మట్టిని నమ్మిన ప్రతి ఒక్కరు మతాలకు అతీతంగా కేరళలో ఓనం పండుగను ఎలా జరుపుకుంటారో... అదే విధంగా మన రాష్ట్రంలో సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షంచారు. సంక్రాంతి అనేది ప్రత్యేకంగా ఒక మతానికి నిర్దేశించిన పండుగ కాదని, మన సనాతన ధర్మ మూలాల్లో చెప్పే ప్రకృతి ఆరాధన పండుగ అన్నారు. ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయని చెప్పారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. అప్యాయత, అనురాగాలకు నిలువటద్దాలు. వాటి మూలలను, గొప్పతనాన్ని ముందుకు తీసుకెళ్లాలి తప్ప కోడిపందాలు, పేకాట, ఇతర జూదాలను కాదని అన్నారు. మన మూలలను మనం మరిచిపోతే సంస్కృతి దారి తప్పుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్రాంతి నుంచి కోడిపందాల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి అనే మాటలు పోవాలని, శ్రమైక జీవన సౌందర్యానికి సంక్రాంతి వేదిక కావాలని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం పిఠాపురంలోని ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలను ప్రవన్ కళ్యాణ్ ప్రారంభించారు.

తొలుత పిఠాపురం నియోజకవర్గంలో రూ. 186 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, రూ. 26 కోట్ల నిధులతో పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పిఠాపురం చాలా కీలకమైన శక్తి పీఠం.. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది.. ఏ రోజు కూడా సినిమాల్లో నటించాలి, రాజకీయాల్లో పోటీ చేయాలని అనుకోలేదు.. అలాగే పిఠాపురం నుంచి పోటీ చేస్తానని కలలో కూడా ఊహించలేదు. అంతా ఆ భగవంతుడి సంకల్పం అన్నారు.

గత 18 నెలల్లో పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. గత ఏడాది దాదాపు రూ. 308 కోట్లతో అభివృద్ధి పనులు చేపడితే... ఈ ఏడాది రూ. 211 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఇంత ఖర్చు చేసి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పని చేస్తా. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరి శ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తాను. నాయకుడు అవసరం లేని వ్యవస్థను నిర్మించడమే నిజమైన అభివృద్ధి. అలాంటి అభివృద్ధి కోసమే మేమంతా శ్రమిస్తున్నాం.

### బాబాయ్‌ను లేపేస్తే అది వార్త కాదు...

పిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా దానిని వైరల్ చేస్తున్నారు. పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు.. పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుంది. గత ప్రభుత్వానికి తెలిసింది ఒక్కటే... బూతులు తిట్టడం, కేసులు పెట్టడం, ప్రజలకు మనశ్శాంతి లేకుండా చేయడం. ఇప్పుడు అదే పద్ధతిని అవలంబిస్తున్నారు. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దాం.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడదాం అనుకుంటే ఇక్కడే కూర్చొని ఏరివేస్తాను. శాంతి భద్రతల విషయంలో పోలీసులు చాలా కఠినంగా వ్యవహరించాలి. వ్యవస్థలకు ఎవరూ అతీతులు కాదు. ముఖ్యమంత్రి అయినా, నేను అయినా తప్పు చేస్తే శిక్షించే పరిస్థితులు ఉండాలని అసెంబ్లీలో చెప్పాం. నన్ను ఒక మాట అన్నా పడతాను, పార్టీని దూషించినా భరిస్తాను.. ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే మాత్రం ఉపేక్షించను. దాని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. నా మాటలు మెత్తగా ఉంటాయి.. కానీ చర్యలు మాత్రం చాలా గట్టిగా తీసుకుంటానని పవన్ స్పష్టం చేశారు.

### ఎటువంటి అరమరికలు లేవు

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద 63.50 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ఇందుకుగానూ ప్రతి నెల రూ. 2,750 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఎక్కడా హడావుడి లేకుండా ప్రతి నెల ఒకటో తేదీనే ప్రభుత్వ అధికారులు ఇళ్లకు వెళ్లి అందిస్తున్నారు. దీని కోసం గత ప్రభుత్వం మాదిరి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయలేదు. మగ్గాలపై పని చేసే చేనేత కార్మికులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద 62.27 లక్షల మందికి లబ్ధిని చేకూర్చాం. గత ప్రభుత్వం నాసికరం మద్యం అమ్మకాలతో రూ. 23 వేల కోట్లు దోచుకుంటే .. మా ప్రభుత్వం ఆ దోపిడీని అరికట్టి రూ. 10 వేల కోట్లు తల్లికి వందనం పథకానికి ఖర్చు చేశాం. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలనే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఇప్పటి వరకూ 4 కోట్ల మందికి భోజనాలు అందించాము. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 15 వేల చొప్పున 2.90 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 436 కోట్లు వారి ఖాతాల్లో వేశాం. జలజీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే ... కూటమి పాలనలో కేంద్రాన్ని మళ్ళీ ఒప్పించి రూ. 24 వేల కోట్లు తీసుకొచ్చి పనులు ప్రారంభించాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవం రాష్ట్రానికి చాలా అవసరం. ఆయనకు నా మధ్య ఎలాంటి అరమరికలు, విభేదాలు లేవు. పొత్తులను బలహీనపరిచేలా కూటమి నాయకులు మాట్లాడొద్దని పవన్ హితవు పలికారు.

### అభివృద్ధికి కేరాఫ్ గా పిఠాపురాన్ని మారుస్తాం

ఈ సంక్రాంతి సంబరాలతో పాటు మన నియోజకవర్గానికి అభివృద్ధి పండుగను కూడా తీసుకువచ్చింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గవ్యాప్తంగా రూ. 211 కోట్ల 72 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం రెట్టింపు ఆనందాన్నిచ్చింది. పిఠాపురం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నాను. మొదటి ఏడాది కాలంలోనే నియోజకవర్గంలో రూ. 308 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టాం. ఇప్పుడు మరో రూ. 211 కోట్లతో చేపట్టబోతున్నాం.

### అత్యుత్తమ యుద్ధ విద్యల అకాడమీ

పిఠాపురాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే క్రమంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నాం. వచ్చే మూడున్నరేళ్లు ఈ అభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపడతాం. పిఠాపురంలో రోడ్డు సౌకర్యం లేని గ్రామం ఉండకూడదు. ఏ రోడ్డుపై కూడా గుంతలు కనబడకూడదు. ముంపు అన్న మాట వినబడకూడదు. అదే నా లక్ష్యం. ఇండియాలోనే అత్యున్నతమైన యుద్ధకళల అకాడమీని పిఠాపురంలో ఏర్పాటు చేస్తాం. యువత మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి. మంగళగిరి పార్టీ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ హెడ్ క్వార్టర్ అయితే... ఐడిలాజికల్ హెడ్ క్వార్టర్ మాత్రం పిఠాపురమే. ప్రతి ఏడాది ఈ నియోజకవర్గంలోనే జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు చేయాలని నిర్ణయించుకున్నామని పవన్ వెల్లడించారు.

# పేదల ఆరోగ్యానికి అండగా సీఎంఆర్ఎఫ్

- **మంత్రి కొలుసు పార్థసారథి**
- **రూ.14.71లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**
- **36మందికి క్యాంపు కార్యాలయంలో చెక్కులు అందించిన మంత్రి**



నూజివీడు (చైతన్యరథం): ఏటూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ, వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారి కుటుంబాలకు రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అండగా నిలిచారు. 36మందికి రూ. 14,71,225 విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కులను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ముసునూరులోని మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ముసునూరు మండలం నుండి ఏడుగురికి రూ. 2,79,924, చాట్రాయి మండలం నుండి 11మందికి రూ. 4,69,040, నూజివీడు మండలం నుండి ఆరుగురికి రూ. 2,23,310, నూజివీడు పట్టణం నుండి ఒక కుటుంబానికి రూ. 85,158, ఆగిరిపల్లి మండలం నుండి 11మందికి రూ. 3,13,793 చొప్పున చెక్కులను మంత్రి అందించడంతో లబ్ధిదారులు మంత్రికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....నూజివీడు నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య ఉన్నా క్యాంపు కార్యాలయానికి వచ్చి, అవసరమైన వివరాలు ఇచ్చి ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. గత వైసీపీ ప్రభుత్వం అటకెక్కించిన సీఎంఆర్ఎఫ్ విధానాన్ని తిరిగి అమల్లోకి తెచ్చారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని, ఆర్థికంగా చితికిపోయిన ఎవరైనా సరే క్యాంపు కార్యాలయంలో వివరాలు అందించి, సీఎంఆర్ఎఫ్ పొందవచ్చు. వైసీపీ పాలనలో ప్రజారోగ్యాన్ని, ప్రజా సంక్షమాన్ని పూర్తిగా గాలికొదిలేశారు. అరకొర సంక్షమ పథకాలను పప్పు, బెల్లాల్లా ఇచ్చి ప్రచారం మాత్రం ఊదరగొట్టారు. ప్రజలకు అవసరమైన ఆరోగ్య రంగం, ఆర్థికరంగాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించింది. కానీ కూటమి ప్రభుత్వం ప్రజలను అత్యవసరమైన ఆరోగ్యరంగాన్ని, ఆర్థిక రంగాన్ని పటిష్టం చేస్తూ...ప్రజలకు బాసటగా నిలుస్తోంది. ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా మా కార్యాలయంలో సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటారు. సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎమ్మార్వోలు, ఎంపీడీఓలు, ఇతర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గుంతల రహితంగా రహదారులు

**- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**
**- మంత్రి గొట్టిపాటితో కలిసి అద్దంకిలో పర్యటన**



అద్దంకి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సంక్రాంతి నాటికి గుంతల రహితంగా రహదారులను తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చెప్పారు. ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలో శుక్రవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 1061 కోట్లతో గుంతల రహిత రహదారుల అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లకోసారి రహదారులకు చేయాల్సిన రెన్యువల్ పనులు కూడా చేయలేని దుస్థితి నెలకొందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడు లేనంతగా నేడు రహదారులకు నిధులు కేటాయించాం. దాదాపు ఈ ఏడాది రూ. 3వేల కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ఒక్క జిల్లాకే దాదాపు రూ. 118 కోట్లు రహదారుల అభివృద్ధికి నిధులు విడుదల చేసాం. గత పాలకులు చేసిన పాపాలు నేటికీ వెంటాడుతున్నాయి. ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ చేసాం. యువనేత లోకేష్ హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు యువతకు అందించబోతున్నాం. ఇప్పటికే విశాఖ సిఐఐ సదస్సులో దాదాపు 14 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అమరావతి, పోలవరంతో సహా రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి అనే మాటే లేకుండా చేశారు. నాడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేస్తే నేడు అమరావతిని పరుగులు పెట్టిస్తున్నాం. మొన్న రాజధాని అమరావతి అన్నారు..నేడు అమరావతి రివర్ ఫ్రంట్ లో ఉందంటున్నారు. జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు పట్టపగలే కలలు కంటునట్లుగా ఉన్నాయి. పనిచేసే నాయకుల తప్ప మాటలు చెప్పే నాయకులు అవసరం లేదని సీఎం చంద్రబాబు చెప్తుంటారు. ప్రజలను, పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టుకుని, వారికి అన్ని రకాలుగా అండగా నిలిచే వ్యక్తిత్వం గొట్టిపాటి రవిది. అటువంటి నాయకుడిని గెలిపిస్తున్న అద్దంకి ప్రజలకు అభినందనలు. నియోజకవర్గం అభివృద్ధి కోసం తపించే వ్యక్తి గొట్టిపాటి రవి. ఎన్నికల్లో రాజకీయాలు తప్ప గెలిచిన తర్వాత అభివృద్ధి మన అజెండా కావాలని మంత్రి జనార్దన్ రెడ్డి అన్నారు.

# అందరి సహకారంతో రోల్ మోడల్‌గా అద్దంకి

**- మంత్రి గొట్టిపాటి రవికుమార్**
**- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో కలిసి పర్యటన**
**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

అద్దంకి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర మంత్రులందరి సహకారంతో అద్దంకి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలంలో సహచర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తో కలిసి మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. సుమారు రూ.17 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఇరువురు మంత్రులు చేశారు. ముందుగా రూ.4 కోట్లతో నిర్మించనున్న సంతమాగులూరు - అద్దంకి రోడ్డుకు మంత్రులు భూమి పూజ చేశారు. అనంతరం రూ.2 కోట్లతో ఏబీసీ కాలువపై నిర్మించిన హై లెవల్ వంతెనను మంత్రులు ప్రారంభించారు. రూ.50 లక్షలతో నిర్మించిన గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా ప్రజలఅకు అంకితం చేశారు. ఆ తరువాత రూ.1.64 కోట్లతో నిర్మించిన కస్తూర్బా బాలికల వసతి గృహాలను ఇరువురు మంత్రులు ప్రారంభించారు. కొత్తపాలెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. రూ. 8.80 కోట్లతో నిర్మించబోయే పెదజాగర్లమూడి - పూరిమెట్ల రోడ్డుకు కూడా మంత్రులు శంకుస్థాపన చేశారు.

**అద్దంకిలో విద్యార్థులకు 6,500 సైకిళ్ల పంపిణీ...**

బల్లికురవ జిల్లా పరిషత్ పాఠశాలలో 248 మంది విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి, బీసీ జనార్దన్ రెడ్డిలు ఉచితంగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు అద్దంకి నియోజకవర్గంలో సుమారు 6,500 మంది విద్యార్థినీ, విద్యార్థులకు దాతల సహాయంతో, సీఎస్ఆర్ నిధుల ద్వారా సైకిళ్లను ఉచితంగా అందజేసినట్లు వెల్లడించారు. రవాణా సౌలభ్యం లేకపోవడం వల్ల ఎవరూ పాఠశాలకు దూరం కాకూడదనే ఏకైక ఉద్దేశంతోనే విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బల్లికురవలో శుక్రవారం ఇచ్చిన సైకిళ్లను తన వంతు సహాయంగా తన సొంత కంపెనీ నిధుల నుంచి సమకూర్చినట్లు ఆయన తెలిపారు. గతంలో విద్యా సంవత్సరం సగం పూర్తయిన తరువాత మాత్రమే విద్యార్థులకు పుస్తకాలు అందేవని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫాం, షూ, బెల్ట్ అందించామన్నారు. మంత్రి లోకేష్ ప్రవేశ పెట్టిన సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేశామని ఆయనఅబ తెలిపారు.



**మంత్రులందరి అండదండలు....**

అందరి మంత్రుల అండదండలతో కోట్లాది రూపాయిల అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాల నిర్వహణ ద్వారా అద్దంకి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి రూ.40 కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. అర్బన్ పరిధిలోని రోడ్ల కోసం మంత్రి నారాయణ నిధులు మంజూరు చేశారన్నారు. అదే విధంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ 11 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి రూ.10 కోట్లు నిధులు ఇచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అద్దంకి పరిధిలోని సుమారు 2000 మంది బాధితులు లబ్ధి పొందారని చెప్పారు. అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తున్న సీఎం చంద్రబాబుతో పాటు సహచర మంత్రులంరికీ ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**కిషోర్ గ్రానైట్స్ ఎండి హర్షవర్ధన్‌కు అభినందనలు**

బల్లికురువ జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి తోడ్పాటు లభించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతను గుర్తించి 248 సైకిళ్లను పంపిణీ చేయడానికి ముందుకొచ్చిన కిషోర్ గ్రానైట్స్ ఎండి హర్షవర్ధన్‌ను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ లోకేష్ విశేష శ్రద్ధ చూపుతున్నారని, ప్రతి స్కూలును అభివృద్ధి చేసి ప్రతి విద్యార్థిని గ్లోబల్ స్టూడెంట్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గతంలో వైసీపీ నాడు--నేడు కార్యక్రమం పేరుతో ప్రారంభించి మధ్యలో వదిలేసిన పనులను నేడు కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన స్కూలు కిట్లు అందించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే దృఢ సంకల్పంతో లోకేష్ పని చేస్తున్నారని, దేశ విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావడానికి ఆయన చేస్తున్న కృషి ఫలితాలు ఇస్తుందని అన్నారు. నేటితరం విద్యార్థులు మొబైల్‌కు దూరంగా ఉండి కష్టపడి చదువుకుంటే తప్పకుండా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

# తీవ్ర అనారోగ్యానికి గురైన గురుకుల విద్యార్థి ప్రాణాలు కాపాడిన మంత్రి డీఎస్‌బీవీ స్వామి

**- మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థి, తల్లితండ్రులు**

విశాఖపట్నం (చైతన్యరథం): తీవ్ర అనారోగ్యానికి గురైన విద్యార్థికి ప్రత్యేక వైద్యం చేయించి ప్రాణాలను కాపాడిన మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి విద్యార్థి, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే...శ్రీకాకుళం జిల్లా కొల్లివలస డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి బోనెల చరణ్ గత ఏడాది అక్టోబర్ లో జీబీ సిండ్రోమ్ వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో అధికారులు తొలుత శ్రీకాకుళం రిమ్స్ లో చేర్పించారు, అనంతరం విశాఖ కేజిహెచ్ లో చేర్పించి వైద్యం అందించారు. అక్కడా విద్యార్థి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడక పోవడంతో విషయం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న మంత్రి వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం విద్యార్థిని విశాఖ మెడికవర్ ఆసుపత్రిలో చేర్పించారు. విద్యార్థి వైద్యానికి అయ్యే రూ.10 లక్షలను ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడి మంత్రి సీఎం.ఆర్.ఎఫ్ ద్వారా మంజూరు చేయించి విద్యార్థికి ప్రత్యేక చికిత్స అందించారు. సుమారు నెల రోజుల చికిత్స అనంతరం అనారోగ్యంతో కోలుకున్న విద్యార్థి చరణ్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. అనంతరం శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఫిజియో థెరపీ సెంటర్ లో చేర్పించి విద్యార్థికి వైద్యం అందించారు. ప్రస్తుతం విద్యార్థి పూర్తి ఆరోగ్యంతో ఉన్నాడు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు విశాఖ కలెక్టరేట్లో మంత్రి డా.స్వామిని కలిసి విద్యార్థి చరణ్, తల్లిదండ్రులు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ....అడిగిన వెంటనే సీఎం.ఆర్.ఎఫ్ ద్వారా రూ 10 లక్షలు సాయం అందించి పేదింటి విద్యార్థి ప్రాణాలు కాపాడిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థుల ఆరోగ్యం, సంక్షమం పట్ల సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారనే దానికి ఇదే నిదర్శనం. ఇప్పటివరకు అనారోగ్యానికి గురైన అంబేద్కర్ గురుకులాలు, సంక్షమ వసతి గృహాల విద్యార్థులు సుమారు 40 మందికి పైగా ప్రత్యేక చొరవతో వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాం. ఆయా జిల్లా కలెక్టర్లు, అధికారులు, అందరి సహకారం వలనే పేద విద్యార్థుల ప్రాణాలు కాపాడామని మంత్రి డా.స్వామి అన్నారు.



## ఆత్మనిర్భర్ భారత్ నినాదం సాకారం దిశగా..

# దేశ మైనింగ్ రంగాన్ని అభివృద్ధి చేసుకుందాం

- ప్రపంచ దేశాలపై ఆధారపడే పరిస్థితిని మారుద్దాం
- క్రిటికల్ మినరల్స్ రంగంలో వేల్యూ యాడెడ్ పరిశ్రమలు రావాలి
- ఏపీ ఇసుక నిర్వహణ వ్యవస్థకు స్కోచ్ సిల్వర్ అవార్డు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం
- గుజరాత్‌లో నిర్వహించిన జాతీయ మైనింగ్ మంత్రుల కాన్ఫరెన్స్‌లో మంత్రి కొల్లు రవీంద్ర




గాంధీనగర్/గుజరాత్ (చైతన్యరథం): దేశానికి అవసరమైన క్రిటికల్ మినరల్స్ కోసం ప్రపంచంపై ఆధారపడకుండా ఇక్కడే తయారు చేసుకున్నపుడే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన స్వయం సమృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ నినాదం సాకారం చేసుకునే అవకాశం కలుగుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ మైనింగ్ మంత్రుల కాన్ఫరెన్స్- ఞురతీఅఋ ఖష్ఖుఅఱ జష్రఅత్ఖుఅ ఎష్రఅజఅతీ-2026లో కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి వర్యు జి.కిషన్ రెడ్డితో కలిసి పాల్గొన్న మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన సమయంలో, మైనింగ్ రంగం అనేక సవాళ్లు ఎదురయ్యాయన్నారు. గనుల శాఖ సామర్థ్యాన్ని పెంచడంతో పాటుగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూనే ఆదాయం పెంచేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. 2025--26 ఆర్థిక సంవత్సరంలో 41 ప్రధాన ఖనిజ బ్లాకులకు చీఌలను జారీ చేశాం. 10 ప్రధాన ఖనిజ బ్లాకులను విజయవంతంగా వేలం నిర్వహించాం. 2015 తర్వాత ఒక ఆర్థిక సంవత్సరంలో ఇంత మొత్తంలో వేలం నిర్వహించడం ఇదే. ఏప్రిల్ 2025లో 'ఆంధ్రప్రదేశ్ మైనర్ మినరల్ పాలసీ'ని తీసుకొచ్చాం. ఇందులో భాగంగా.. వేలం, దరఖాస్తు విధానం ఒకేసారి అమలు చేయడం, ప్రీమియం చెల్లింపులకు వాయిదా పద్ధతి, లీజు కాలపరిమితి పెంపు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పెనాల్టీ కేసుల కోసం 'వన్-టైమ్ సెటిల్మెంట్ విధానం, ఆన్ లైన్ ద్వారా లీజు ప్రక్రియ మొత్తం నిర్వహించడం, వ్యర్థ పదార్థాల పునర్వినియోగానికి ప్రోత్సాహకాలు అందించడం వంటి సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేశాం. నిర్వహణ ఖర్చులను మాత్రమే వసూలు చేస్తూ ఇప్పటి వరకు 200 లక్షల టన్నులకు పైగా ఇసుకను ప్రజలకు అందించాం. దీనివల్ల సామాన్యులకు ఇసుక అందుబాటులోకి రావడంతో భవన నిర్మాణ రంగం బలోపేతమైంది. ఏపీ ఇసుక నిర్వహణ వ్యవస్థకు ఉత్తమ పాలన విభాగంలో స్కోచ్ సిల్వర్ అవార్డు' లభించడం కూటమి ప్రభుత్వ నిర్ణయాలకు నిదర్శనం.

రాష్ట్ర స్థూల విలువ జోడింపులో మైనింగ్ రంగం వాటా 1.83 శాతం నుండి 2.41 శాతానికి పెరిగింది. ఇది ఖనిజ అభివృద్ధిలో ప్రభుత్వ పారదర్శకమైన విధానాలకు నిలువుటద్దం. ఈ నేపథ్యంలో, మైనింగ్ రంగంలో జాతీయ ప్రాధాన్యతలను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంది. 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఎలక్ట్రానిక్స్, రక్షణ రంగాలకు అవసరమైన ఖనిజాలపై భారతదేశం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతర్జాతీయంగా క్రిటికల్ మినరల్స్ సరఫరాలో ప్రస్తుతం చైనా అగ్రస్థానంలో ఉంది. అందువలన మన దేశంలో ఉన్న అపారమైన ఖనిజ వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశీయంగా మైనింగ్ నిర్వహణ, ప్రాసెసింగ్ మరియు విలువ జోడింపు ప్రక్రియలపై దృష్టి పెట్టడం అత్యంత అవసరం.

భారతదేశ తీరప్రాంత ఇసుక ఖనిజ వనరులలో మూడవ వంతు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ప్రాసెసింగ్ పార్కును ప్రకటించడం అభినందనీయం. ముడిసరుకు లభ్యత, ఓడరేవుల సౌకర్యాలు, ఎదుగుతున్న పారిశ్రామిక క్లస్టర్లను పరిగణనలోకి తీసుకుని, మచిలీపట్నంలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, వ్యూహాత్మక నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వినమ్రంగా కోరుతున్నాం. మేకిన్ ఇండియా నినాదంతో ముందుకు వెళ్తున్న మన దేశానికి ఈ నిర్ణయం అత్యంత ప్రోత్సాహకరంగా నిలుస్తుంది.

ముఖ్యంగా లోతైన ఖనిజాల విషయంలో అన్వేషణ, ప్రాసెసింగ్ సంయుక్తంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. కొత్త ఖనిజాలను చేర్చడం, లీజు విస్తీర్ణాన్ని ఒకసారి పొడిగించడం, కొన్ని ముందస్తు అనుమతులను తొలగించడం వంటి నిర్ణయాలు అత్యుత్తమ ఫలితాలు అందిస్తాయి. మైనింగ్ ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటు కూడా మరింత తోడుగా నిలుస్తుందని భావిస్తున్నాను. అధిక గ్రేడ్ ఖనిజాలు తగ్గిపోతున్న తరుణంలో ప్రాసెసింగ్ సాంకేతికతలే కీలక మార్పులను తెస్తాయి. మైనింగ్ విధానంలో 'విలువ జోడింపు' కేంద్ర బిందువుగా ఉండాలి. గనులు వేలం వేయడం మాత్రమే కాకుండా, అవి ఉత్పత్తి దశకు చేరుకున్నప్పుడే అసలైన ఫలితం ఉంటుంది. అనుమతులను వేగవంతం చేయడానికి మరియు గనుల నిర్వహణను సులభతరం చేయడానికి బలమైన 'సింగిల్ విండో డిజిటల్ సిస్టం అవసరం.

దేశ వ్యాప్తంగా నిలిచిపోయిన గనుల విషయంలో ఆచరణాత్మకమైన మరియు సానుకూల దృక్పథంతో వ్యవహరించడం ముఖ్యం. మైనింగ్ కార్యకలాపాలకు వివిధ అనుమతులు, మౌలిక సదుపాయాలు, ఆర్థిక వనరులు, ప్లాంట్ సంసిద్ధత అవసరం. నిలిచిపోయిన గనులను పునరుద్ధరించడానికి ప్రస్తుతం ఉన్న ఒక ఏడాది సడలింపును రద్దు చేయాలని కేంద్ర గనుల శాఖ ప్రతిపాదించినట్లు తెలిసింది. అందుకు బదులుగా, గనులు ఎందుకు నిలిచిపోయాయనే అంశాన్ని కేసుల వారీగా పరిశీలించి, వాటిని పునరుద్ధరించడానికి ఒక కార్యాచరణను రూపొందించడం మెరుగైన ఉత్పత్తికి తోడ్పాటు అందించినట్లు అవుతుందని భావిస్తున్నాను.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పని చేస్తే.. ప్రస్తుతం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పాలనలో పారదర్శకత, వేగం పెంచారని చెప్పడానికి గర్వంగా ఉంది. రాబోయే మూడేళ్లలో గరిష్టంగా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించి, 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో పని చేస్తున్నాం. 2025-26లో భారతదేశానికి వచ్చిన మొత్తం ఎఫ్‌డిఐల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వచ్చినట్లు ఇటీవల ఫోర్బ్స్ నివేదిక పేర్కొనడం ఏపీ ప్రభుత్వంపై ఇన్వెస్టర్లకు ఉన్న నమ్మకానికి నిదర్శనం అని మంత్రి రవీంద్ర అన్నారు. కార్యక్రమంలో గనుల శాఖ కార్యదర్శి పీయూష్ గోయల్, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన మంత్రులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కూడా చెత్త ప్రాసెసింగ్ సెంటర్లు

- చెత్త సేకరణకు కార్పొరేషన్ ద్వారా యంత్రాల కొనుగోలు
- త్వరలో డంప్ యార్డ్ ఫ్రీ స్టేట్ గా ఏపీ
- ఆకస్మిక తనిఖీలు చేయనున్న సీఎం
- 'స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామ పంచాయతీ' సభలో పట్టాభిరామ్




అమరావతి (చైతన్యరథం): గ్రామాల్లో కూడా చెత్త ప్రాసెసింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు, ప్రాసెస్ చేసిన చెత్తను రీసైక్లింగ్ సెంటర్ల వారు కొనుగోలు చేస్తారని, ఈ విధంగా గ్రామాలకు కొంత ఆదాయం సమకూరుతుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు. చెత్త నుంచి సంపద సృష్టించడం అనేది మనం చేసి చూపిస్తున్నామన్నారు. ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గం రావినూతల గ్రామంలో శుక్రవారం జరిగిన 'స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామ పంచాయతీ' సభలో ఆయన ప్రసంగించారు. సంక్రాంతి సందర్భంగా మన ఇళ్లను శుభ్రపరిచి, నూతన వస్త్రాలు ఎలా ధరిస్తామో, అలాగే గ్రామాలను కూడా శుభ్రపరిచి స్వచ్ఛంగా రూపొందించాలనే ఆలోచనతోనే 'స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామ పంచాయతీ' కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. 2025, జనవరి 25న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమానికి నాంది పలికిన తర్వాత అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. మహానగరాలు, నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో చేపట్టవలసిన కార్యక్రమాలకు సంబంధించి ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు వెళు తున్నామన్నారు. పట్టణాలలో బయోమైనింగ్ ద్వారా కొంతవరకు లెగసీ వేస్ట్ ని క్లియర్ చేస్తున్నామని, ప్రాసెసింగ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

### గ్రామాలపై ప్రత్యేక దృష్టి

ఇప్పుడు ప్రత్యేకంగా గ్రామాలపైన కూడా దృష్టిపెట్టినట్లు పట్టాభిరామ్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా తమకు అన్ని విధాల సహకరిస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ తరఫున పారిశుద్ధ్యానికి సంబంధించి అనేక రకాల యంత్రాలను కొనుగోలు చేసి, వాటి ద్వారా చెత్త సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో 311 పుష్ కార్ట్స్( చేతితో నెట్టే బండ్లు), 982 ట్రైసైకిల్స్, 13 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ యూనిట్స్, 8 ఎలక్ట్రిక్ వెహికల్స్ కేటాయించినట్లు వివరించారు. ఒక్క రావినూతల గ్రామ పంచాయతీకే రూ.20 లక్షల విలువైన యంత్రాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ యంత్రాల ద్వారా డోర్ టూ డోర్ వేస్ట్ సేకరణ మెరుగుపడాలన్నారు. తడిచెత్త, పొడి చెత్త వేరు చేయాలని చెప్పారు. పొడి చెత్తలోని ప్లాస్టిక్ కోసం ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ యూనిట్ ఒకదానిని రావినూతల గ్రామంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. రావినూతల గ్రామానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, అలాగే, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు కూడా గ్రామస్తులు సహకరించాలని కోరారు.

### పట్టణాలలో 90 లక్షల టన్నుల చెత్త తొలగింపు

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఇప్పటి వరకు చేసినది ఒక ఎత్తైతే, ఇక ముందు చేయబోయేది చాలా ముఖ్యమైనదని, గ్రామాలలో మార్పు రావాలని అధికారులను ఉద్దేశించి చెప్పారు. గ్రామాలలో చిరకాలంగా పేరుకుపోయిన లెగసీ వేస్ట్ ని, అలా వదిలేయకుండా తొలగించాలన్నారు. పట్టణాలలోని దాదాపు 90 లక్షల టన్నుల చెత్తని తొలగించామని చెప్పారు. గత పాలకులు చెత్తపై పన్ను వేయడమే కాకుండా, డంపింగ్ యార్డులలో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోయే విధంగా చేశారన్నారు. ఆ చెత్తనంతా తొలగిస్తున్నట్లు చెప్పారు.

### త్వరలో డంప్ యార్డ్ ఫ్రీ స్టేట్ గా ఏపీ

రాష్ట్రంలో డంపింగ్ యార్డు కనిపించకుండా చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని, అందు కోసం ఆయన తమతో పని చేయిస్తున్నారన్నారు. డంప్ యార్డ్ ఫ్రీ స్టేట్ గా త్వరలో రాష్ట్రం అవతరించబోతుందని చెప్పారు. గ్రామాలలో పేరుకుపోయిన చెత్తని కూడా దగ్గరలో ఉన్న బయో మైనింగ్ సెంటర్లకు తరలించే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా గ్రామాల ప్రజలు, అధికారులు కూడా పూర్తిగా సహకరించాలని కోరారు. అధికారులు ప్రభుత్వానికి సమర్పించే నివేదికల్లో మనల్ని మనం మోసం చేసుకోకుండా, ఉన్నవి ఉన్నట్లు వివరించమని కోరారు. ఏవైనా లోపాలు ఉన్నా తెలియజేయమని స్పష్టంగా చెప్పారు.

### త్వరలో సీఎం ఆకస్మిక తనిఖీలు

సీఎం చంద్రబాబు త్వరలోనే గ్రామాలతో సహా ఆకస్మిక తనిఖీలు ప్రారంభించనున్నట్లు పట్టాభిరామ్ చెప్పారు. వేస్ట్ మేనేజమెంట్ ప్రాసెస్ ద్వారా మీరు ప్రాసెస్ చేసిన దానిని రీసైకిలర్స్ వచ్చి కొనుక్కొని తీసుకువెళతారన్నారు. తాము ఇచ్చిన యంత్ర సామాగ్రిని పూర్తిగా వినియోగించుకోమని పారిశుద్ధ్య సిబ్బందికి, ఇతర సిబ్బందికి చెప్పారు. తాము ఇచ్చినవి చాలకపోతే, మరికొన్ని అడగాలని, సమకూరుస్తామని చెప్పారు. వాటిని వినియోగించకుండా కొత్తవాటిని అడగొద్దన్నారు.

### సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ పరిశీలన

చైర్మన్ పట్టాభిరామ్ తొలుత గ్రామంలోని ఎస్ డబ్ల్యూపీసీ(చెత్తను శుద్ధి చేసి సంపదగా మార్చే కేంద్రం)ను సందర్శించి, అక్కడ పనితీరును పరిశీలించారు. వర్కర్స్, సిబ్బంది, అధికారులను అడిగి అన్ని వివరాలు తెలుసుకున్నారు. అక్కడ సిబ్బంది సమస్యలను అర్థం చేసుకుని, పరిష్కార మార్గాలు చెప్పారు. అలాగే, గ్రామానికి రెండు ట్రై సైకిల్స్ ఇస్తామని, ప్రతి రోజూ ప్రతి ఇంటికి వెళ్లి వేస్ట్ ని సేకరించి, తడిచెత్త, పొడిచెత్త వేరుచేయాలని వివరంగా చెప్పారు. ఏపీ మారిటోరియమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి పట్టాభిరామ్ ఇ-ఆటోని ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో ఒంగోలు డీడీఓ సీహెచ్ సువార్త, కొరిశపాడు ఎంపీడీఓ ఎంఆర్ రాజ్యలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీఓ టీవై చంద్రసేన్, రావినూతల ఆర్ఎస్‌సీపీ అధ్యక్షుడు కారుశాల నాగేశ్వరరావు(బాబు), సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామపెద్దలు బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అద్దెబస్సుల యజమానుల సమ్మె ప్రతిపాదన విరమణ

అమరావతి (చైతన్యరథం): ఆర్టీసీలో అద్దె బస్సుల యజమానులు తలపెట్టిన సమ్మె విరమించుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12 నుంచి సమ్మె జరపాలని అద్దెబస్సుల యజమానులు నిర్ణయించారు. ఈ మేరకు సమస్యల పరిష్కారంపై అద్దెబస్సుల యజమానులతో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు శుక్రవారం చర్చించారు. అద్దెబస్సుల యజమానులు 5 ప్రధాన సమస్యలను ఆర్టీసీ ఎండీ ముందుంచారు. బస్సుల్లో ఓవర్లోడ్ వల్ల వచ్చే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చే బీమా సమస్యలు పరిష్కరించాలన్నారు. కేఎంపీఎల్‌ను 5.77 నుంచి 5.27కు తగ్గించాలని కోరారు. నిర్వహణ ఖర్చును పెంచాలని కోరారు. అద్దెబస్సుల కార్మికులకు ఇచ్చే వేతనాలు పెంచాలని కోరారు. సమస్యలపై మంత్రి మండిపల్లితో చర్చించిన అనంతరం ఈ నెల 20లోగా సమస్యలు పరిష్కరిస్తామని అద్దెబస్సుల యజమానులకు ఆర్టీసీ ఎండీ హామీ ఇచ్చారు. ఎండీ హామీతో ఈ నెల 12 నుంచి తలపెట్టిన సమ్మె విరమించామన్న యజమానులు ప్రకటించారు. సంక్రాంతి వేళ ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే సమ్మె విరమిస్తున్నట్లు తెలిపారు.

## విజయవాడ, వైజాగ్ ప్రాంతాల్లో ఘనంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ జన్మదిన వేడుకలు



చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర రాజధాని విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. ఎంపీ దగ్గుమళ్ళ శ్రేయోభిలాషి, వీరాభిమాని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ సెంట్రల్ పరిశీలకులు దేవతోటి నాగరాజు నేతృత్వంలో విజయవాడలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అన్నదానాలు చేశారు. విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 300 మందికి అన్నదానం చేసి, ఎంపీ దగ్గుమళ్ళ పై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొబ్బిలి లీలా కుమార్, పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్ఎస్ఎల్ వైస్ ప్రెసిడెంట్ పల్లిపోగు ప్రసాద్, హెల్ప్ ది ఓ ప్లస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజర్ ఈదులూరి రాధాకృష్ణ, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చుక్కా నరేష్, విజయవాడ నగర ఎంఆర్పీఎస్ నాయకులు వీర్ల అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

అలాగే చిల్డ్రన్ గ్రోత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్టణంలోని అనాథ శరణాలయంలో తల్లి తండ్రులు కోల్పోయిన అనాథ పిల్లలకు అన్న ప్రసాదాలను అందించి, మానవీయతను చాటుకున్నారు.

# జగన్ అతిపెద్ద చోర్

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మండిపాటు
- జగన్ హయాంలో దోచుకోడానికే రాయలసీమ లిఫ్ట్ నిర్మాణం
- వైసీపీ నాయకుల కంపెనీలకు పనుల అప్పగింత
- అనుమతులు లేకపోవడంతో అడ్డుకున్న ఎన్జీటీ
- రూ.2,745 కోట్ల ప్రజాధనం వృథా
- దీనిపై మాట్లాడకుండా 18 నెలలుగా ఏం చేస్తున్నావ్?
- జగన్ ఎన్ని బెదిరింపులకు దిగినా అమరావతిని నిర్మించి తీరుతాం




పెనుకొండ (చైతన్యరథం): జగన్ ఎన్ని బెదిరింపులకు దిగినా ప్రజా రాజధాని అమరావతిని నిర్మించి తీరుతామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షమ, చేనేత , జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. అన్ని వ్యవస్థలను నాశనం చేసి, వేల కోట్లు దోచుకున్న జగన్ అతి పెద్ద చోర్ అని ఆరోపించారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు చేసిన రాయలసీమకు తీవ్ర ద్రోహం చేసి కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతే రాజధాని అని, తన సొంతింటిని తాడేపల్లిలో కట్టుకున్నానని ప్రజలను జగన్ నమ్మించాడన్నారు. అధికారంలోకి రాగానే, రాజధాని పేరుతో మూడు ముక్కలాట ఆడారన్నారు. అయిదేళ్లు పాటు రాజధాని లేకుండానే పాలించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏక కాలంలో అభివృద్ధి, సంక్షమ పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తుండడంతో, జగన్ ఓర్వలేకపోతున్నాడని మంత్రి సవిత విమర్శించారు.

### 18 నెలలుగా ఏం చేస్తున్నావ్..?

ప్రజాధనాన్ని దోచుకోవడానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పేరుతో జగన్ పెద్ద కుట్రకు తెర తీశారని మంత్రి సవిత మండిపడ్డారు. ఎటువంటి అనుమతులూ లేకుండా వైసీపీ నాయకుల సొంత కంపెనీలకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు అప్పగించారన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు చేపట్టడడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ కోర్టు(ఎన్జీటీ) అడ్డుకుందన్నారు. కేవలం డీపీఆర్ కోసమే రూ.900 కోట్లకు పైనా ఖర్చు చేశారని, ఎత్తిపోతల పథకం పేరుతో రూ.2,745 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారన్నారు. అక్రమార్జన కోసం రాయలసీమకు, రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్ రెడ్డి తీవ్ర ద్రోహం చేశారన్నారు. రాయలసీమపై జగన్‌కు నిజంగా ప్రేమే ఉంటే, 18 నెలల నుంచి ఏం చేస్తున్నారని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఇన్నాళ్లూ ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. తమ రాజకీయ ఉనికి కోసం తెలంగాణా రాజకీయ పార్టీలు సీఎం చంద్రబాబు పేరును వాడుకుంటాయని, జగన్ కూడా తప్పుడు ఆరోపణలతో విషం చిమ్ముతున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. రాయలసీమకు తాగు నీరు, సాగు నీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. అన్ని చెరువులను నీటితో నింపామన్నారు. రాయలసీమలో అన్ని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.6,613 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా కుప్పానికి, మడకశిరకు నీరందించామని మంత్రి సవిత గుర్తు చేశారు.

### అమరావతిని నిర్మించి తీరుతాం...

జగన్ ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, ప్రజా రాజధాని అమరావతిని నిర్మించి తీరుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఏపీకి రాజధాని అమరావతేనని, ఇక్కడే ఇల్లు కట్టుకున్నాని రాష్ట్ర ప్రజలను జగన్ మభ్యపెట్టారన్నారు. అధికారంలోకి రాగానే మూడు ముక్కలాట ఆడుతూ, ఏపీకి రాజధాని లేకుండా చేశారన్నారు. వైజాగ్ ఎయిర్ పోర్టులో ఈగలు తోలుకుంటున్నారని, ఎర్ర బస్సు కూడా రాని భోగాపురంలో ఎయిర్ పోర్టు ఎందుకని ఆనాడు జగన్ ప్రశ్నించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగనే భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేస్తోందన్నారు. ఇప్పుడు భోగాపురం ఎయిర్ పోర్టు ఘనత తనదేనని జగన్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అన్ని అనుమతులున్నా అయిదేళ్లలో భోగాపురంలో ఎయిర్ పోర్టు నిర్మించలేకపోవడం, 73 శాతానికి పైగా పనులు పూర్తయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయలేకపోవడం జగన్ అసమర్థత అని మంత్రి సవిత విమర్శించారు.

# జగన్ రాయలసీమ బిడ్డ కాదు... అభివృద్ధిని అడ్డుకునే క్యాన్సర్ గడ్డ

- రాయలసీమ లిఫ్ట్‌పై తప్పుడు మాటలు
- ఎన్జీటీ ఆదేశాలతో జగన్ హయాంలోనే నిలిచిన పనులు
- మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ధ్వజం

అమరావతి (చైతన్యరథం): పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ “నేను ఒత్తిడి తెచ్చి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపాను” అని చెప్పడం హాస్యాస్పదమని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజానికి ఆ ప్రాజెక్టు ఆగిపోయింది తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం వల్లనే అని అప్పటి తెలంగాణ మంత్రి హరీష్ రావు స్వయంగా చెప్పారన్నారు. కేవలం రాజకీయ ప్రచారం కోసం పక్క రాష్ట్ర సీఎం మాటలను పట్టుకుని వైసీపీ నాయకులు ఇప్పుడు గగ్గోలు పెట్టడం విడ్డూరమని విమర్శించారు. చట్టపరమైన అనుమతులు తెచ్చుకోకుండా, కేవలం కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి, గ్రీన్ ట్రిబ్యునల్ ద్వారా రాష్ట్రానికి కోట్లాది రూపాయల జరిమానా పడేలా చేసింది గత ప్రభుత్వమే. వాస్తవానికి ఎన్జీటీ ఆదేశాలతో జగన్‌రెడ్డి హయాంలోనే రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు నిలిచిపోయాయి. పులివెందులకు నీళ్లు ఎవరి హయాంలో వచ్చాయో ఒకసారి ఆలోచించుకోవాలి. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత.. 2009 నుండి 2014 వరకు రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవు. అప్పట్లో జగన్ సొంత పార్టీ పెట్టే వరకు అంతా సజావుగానే ఉంది. కానీ, అధికారంలోకి వచ్చాక జగన్ తన అసమర్థతతో రాయలసీమ ప్రాజెక్టులను గోదావరిలో కలిపారు. 1978 నుంచి వైఎస్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేలుగా ఉన్నా పులివెందులకు తాగునీరు ఇవ్వలేకపోయారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు చూసినా అది తెలుగుదేశం పార్టీ పుణ్యమే. హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి బృహత్తర ప్రాజెక్టులకు డిజైన్ చేసి, శ్రీకారం చుట్టిన స్ఫూర్తిదాత నందమూరి తారక రామారావు. ఆనాడు ఎన్టీఆర్ గారు గండికోట, ఆర్‌టీపీపీ వంటి ప్రాజెక్టులు తీసుకురాకపోతే ఈరోజు రాయలసీమ ఎడారిగా ఉండేదని బీటెక్ రవి అన్నారు.

### సీమపై చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం

ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ చంద్రబాబు నాయుడు గండికోట ముంపు వాసులకు రూ. 475 కోట్లు ప్యాకేజీ ఇచ్చి, ఆవుకు టన్నెల్ దగ్గర స్వయంగా పడుకుని పనులు పూర్తి చేయించి పులివెందులకు కృష్ణా జలాలు తెచ్చారు. ఇది టీడీపీకి ఈ ప్రాంతంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో మన ప్రాంతానికి ఎంతో కీలకమైన మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును దాదాపు రూ. 1200 కోట్లతో గతంలోనే ప్లాన్ చేశారు. అయితే, జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పనులు చేస్తున్న మేఘా సంస్థకు బిల్లులు చెల్లించకుండా వేధించారు. చివరికి ఆ సంస్థ డబ్బులు రాక చాప చుట్టేసుకొని వెళ్ళిపోయింది. ఈ ప్రాజెక్టు పూర్తయి ఉంటే పులివెందుల నుండి వేంపల్లి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేది. కానీ జగన్ తన కమీషన్ల కోసం రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారు. ఎన్నికలకు ముందు ఎలాంటి అనుమతులు లేని ప్రాజెక్టులకు కూడా రూ. 950 కోట్లు చకచకా చెల్లించి కమీషన్లు వెనకేసుకున్న జగన్, పులివెందుల రైతుల కోసం మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకపోవడం దారుణం. ప్రజాధనాన్ని తన వ్యక్తిగత లాభాల కోసం దుర్వినియోగం చేశారు తప్ప, మన ప్రాంతం సస్యశామలం కావాలని ఆయన ఎప్పుడూ కోరుకోలేదు. గతంలో కేసీ కెనాల్ నీరు రివర్స్‌లో పారుతుందా అని అడిగిన వ్యక్తి జగన్. తన సొంత నియోజకవర్గంలోని గండికోట, పైడిపాలెం, చిత్రావతి లిఫ్ట్ స్కీముల మధ్య తేడా తెలియని వ్యక్తి రాయలసీమ గురించి మాట్లాడటం హాస్యాస్పదమని బీటెక్ రవి విమర్శించారు.



### వైఎస్ కుటుంబం చేసిందేమీ లేదు

పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లు ఇస్తే, శ్రీశైలం నీటిని రాయలసీమకు వాడుకోవచ్చనే చిన్న లాజిక్ కూడా ఆయనకు తెలియదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని గ్రీన్ ట్రిబ్యూనల్ నిపివేయడానికి జగన్ అసమర్థతే కారణం. 1978 నుంచి పులివెందుల ఎమ్మెల్యేలుగా ఉన్న వైఎస్ కుటుంబం, కనీసం తాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేకపోయిందని ఆయన ధ్వజమెత్తారు. గండికోటను నింపి, ఆవుకు టన్నెల్ పూర్తి చేసి పులివెందులకు కృష్ణా జలాలు తెచ్చింది చంద్రబాబు నాయుడు. ఇప్పుడు రూ. 175 కోట్లతో ప్రతి గ్రామానికి తాగునీరు అందించే పథకాన్ని కూడా కూటమి ప్రభుత్వమే చేపడుతోంది. జగన్ కేవలం తన నాన్న పేరు చెప్పుకుని ముఖ్యమంత్రి అయ్యారే తప్ప, ఈ ప్రాంత అభివృద్ధికి చేసిందేమీ లేదని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధిపై చర్చించాల్సిన డీడీఆర్సీ సమావేశంలో రాయలసీమ ఎత్తిపోతల పథకంపై డిక్లరేషన్ ఇవ్వాలని ఎంపీ అవినాష్ రెడ్డి కోరడం హాస్యాస్పదం. ఏ సమస్య గురించి ఎక్కడ మాట్లాడాలో కూడా ఆయనకు తెలియదు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిని, కలెక్టర్‌ను స్టాండ్ చెప్పమని అడిగే బదులు, మీ అన్న జగన్ మోహన్ రెడ్డిని అసెంబ్లీకి పంపించు.. అక్కడ మా ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి స్పష్టమైన సమాధానం చెబుతారని సవాల్ విసిరారు. ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం లేక, కేవలం అల్లరి చేయాలనే ఉద్దేశంతో సమావేశాన్ని బహిష్కరించి బయటకు రావడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్న వ్యక్తులు, ఇప్పుడు అభివృద్ధి పనులకు క్రెడిట్ దక్కించుకోవాలని చూడటం సిగ్గుచేటని, అవినాష్ రెడ్డి తన బాధ్యతను విస్మరించి కేవలం రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని బీటెక్ రవి ధ్వజమెత్తారు.

### చంద్రబాబుకు పేరొస్తుందనే...

చంద్రబాబు నాయుడుకి మంచి పేరు వస్తుందనే ఏకైక కారణంతో, అమరావతి రాజధానిని జగన్ నాశనం చేశారు. అమరావతిని కంటిన్యూ చేస్తే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందేది. కేవలం రాజకీయ కక్షతో రాజధానిని అటకెక్కించి, రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రాధాన్యతలు ఎంత విచిత్రంగా ఉంటాయో చెప్పడానికి రిషికొండ, భోగాపురం ఉదాహరణలని ఆయన పేర్కొన్నారు. రిషికొండలో జగన్ తలదాచుకోవడానికి నిర్మించుకున్న విలాసవంతమైన ప్యాలెస్‌పై చూపించిన శ్రద్ధలో 50 శాతం భోగాపురం ఎయిర్‌పోర్టుపై చూపించి ఉంటే, అది ఎప్పుడో పూర్తయ్యేది. సొంత సౌకర్యాల కోసం కోట్లు ఖర్చు చేసిన జగన్, ఉత్తరాంధ్ర అభివృద్ధికి తోడ్పడే భోగాపురం ప్రాజెక్టును పట్టించుకోలేదు. ఇప్పుడు అదే ప్రాజెక్టును మేమే కట్టామని క్రెడిట్ చోరీ చేయడం ఆయనకే చెల్లిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అప్పుల గురించి మాట్లాడుతూ మద్యంపై రాబోయే 20 ఏళ్ల ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన ఘనత జగన్‌ది. రాష్ట్ర పరువును ఢిల్లీ కోర్టుల దగ్గర తాకట్టు పెట్టారు. ప్రజాధనాన్ని పులివెందుల అభివృద్ధికి వాడకుండా, కమీషన్ల కోసం ప్రాజెక్టులను పక్కన పెట్టారు. 1978 నుంచి ఎమ్మెల్యేలుగా ఉండి పులివెందుల తాగునీటి సమస్యను తీర్చలేకపోయిన వీరు, ఇప్పుడు సాగునీటి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేసి, ఈ ప్రాంతాన్ని సస్యశామలం చేస్తుందని, స్టీల్ ప్లాంట్ వంటి హామీలను నెరవేర్చి తీరుతామని పునరుద్ఘాటించారు. కేవలం తన స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను ఢిల్లీలో తాకట్టు పెట్టారు. ఈ వాస్తవాలను రాయలసీమ ప్రజలు గమనిస్తున్నారని బీటెక్ రవి హెచ్చరించారు.

చైతన్యరథం

## జీజీహెచ్ సేవలపై

# 60 నుంచి 70 శాతం రోగుల సానుకూల స్పందన

- మిగిలిన ప్రతికూలతను తొలగించాలి
- వైద్యుల గైర్హాజరీని ఉపేక్షించేది లేదు
- సర్వీస్ నుంచి పూర్తిగా తొలిగించేందుకు కూడా వెనుకాడేది లేదు
- ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు వైద్య సిబ్బంది పునరంకితం కావాలి
- మంత్రి సత్యకుమార్ స్పష్టీకరణ
- సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళ్ల పనితీరుపై 7 గంటల సుదీర్ఘ సమీక్ష
- ఆసుపత్రులు, వైద్యుల పనితీరును రియల్ టైంలో నిరంతరం పర్యవేక్షిస్తామన్న కార్యదర్శి

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల్లో నిరంతరం పెరుగుతున్న ఓపీ, ఐపీ రోగుల సంఖ్య వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని తెలియచేస్తోందని, అయితే పలు విషయాల్లో పరిస్థితి ఇంకా మెరుగుపడాల్సి ఉందని, ఈ దిశగా వైద్యులు, వైద్య సిబ్బంది పునరంకింతం కావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో శుక్రవారం సుమారు ఏడు గంటలపాటు 17 జీజీహెచ్‌ల సూపరింటెండెంట్లు, అడ్మినిస్ట్రేటర్లు, ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లతో వివిధ అంశాలపై సుదీర్ఘంగా సమీక్షంచారు.

### వైద్యుల గైర్హాజరీపై కఠిన వైఖరి

గత 19 నెలలుగా కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో వైద్యులు, ఇతర సిబ్బంది హాజరులో 8%కుపైగా వృద్ధి నమోదైందని, అయితే కేవలం దీని ఆధారంగానే వైద్య సేవల నాణ్యతను మదింపు చేయలేమని మంత్రి పేర్కొన్నారు జీజీహెచ్ కు వచ్చే రోగుల అనుభవాలు, సేవలపట్ల వారు వ్యక్తంచేసే అభిప్రాయాలు ముఖ్యమైనవని పేర్కొన్నారు. ఈ దిశగా పూర్తిసానుకూల ఫలితాలు సాధించేందుకు వైద్యులు, సహాయక సిబ్బంది సమష్టిగా కృషిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలన కాలంలో అధిక సంఖ్యలో వైద్యులు అనధికారికంగా విధులకు దూరంగా ఉన్నారన్నారు. కొంతమంది రెండేళ్ల నుంచి నాలుగేళ్ల వరకు విధులకు దూరంగా ఉన్నందున ప్రభుత్వ వైద్య సేవలపై తీవ్ర ప్రభావం కనబడుతోందని మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుత నియమాల మేరకు సంవత్సరం కాలం కంటే పైగా అనుమతి లేకుండా విధులకు దూరంగా ఉండే వారిని విధుల నుంచి శాశ్వతంగా తొలగించేందుకు కూడా వెనుకాడమని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. పలువురు వైద్యులు తమకు నచ్చని చోట్లకు పోస్టింగులు వస్తే కుంటిసాకులతో దీర్ఘకాలంగా కొత్త ప్రదేశాల్లో బాధ్యతలు చేపట్టడంలేదని తెలిపారు. కొంతమేరకు వ్యవస్థలోని అలసత్వంవల్ల కూడా ఈ సమస్య తీవ్రరూపం దాల్చిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో వైద్యులు పోస్టింగు ఇచ్చిన లేదా బదిలీ చేసిన స్థానాల్లో నిర్దిష్ట సమయంలో విధులు చేపట్టకపోతే వారిని వెంటనే డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) కు సరెండర్ చేసి, సదరు వైద్యుల నుంచి వివరణలు తీసుకుని అవసరమైతే క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. సంవత్సరంపాటు అదే తీరు కొనసాగితే ఎందుకు సర్వీసుల నుంచి తొలగించకూడదో



నోటీసులు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.

### చిరునవ్వుతో సేవలు అందించాలి

అనారోగ్యంతో వచ్చే వారికి స్వస్థత చేకూర్చడం వైద్యులకు లభించిన మహత్తర అవకాశమని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. రోగులను చిరునవ్వుతో పలుకరించి, వారితో అప్యాయంగా మాట్లాడి, వ్యాధిని నయంచేసి, వారు చిరునవ్వుతో ఇంటికి వెళ్లేలా వైద్యులు వ్యవహరించాలని మంత్రి సూచించారు ప్రభుత్వ వైద్యులు కొన్ని ప్రతికూల పరిస్థితుల్లో విధులు నిర్వహస్తున్నారని పేర్కొన్నారు. వైద్య సేవల కోసం వచ్చే రోగుల సంఖ్య పెరుగుతుండడం వైద్యుల కృషికి అద్దంపడుతుందని మంత్రి ప్రశంసించారు.

### ప్రజల్లో సానుకూలత

గత డిసెంబరులో సేకరించిన ప్రజాభిప్రాయం మేరకు జీజీహెచ్ లో లభించే వైద్యసేవలపట్ల వివిధ అంశాలపై 60% నుంచి 70% రోగులు సంతృప్తి వ్యక్తంచేశారని మంత్రి వెల్లడించారు. వైద్యుల అందుబాటు, ఉచిత మందుల సరఫరా, అవినీతి, పరిశుభ్రత అంశాల్లో ప్రజల్లో సానుకూలత ఈ మేరకు వ్యక్తమైందని, అయితే 30% నుంచి 40% వరకు ఉన్న ప్రతికూలతను తొలగించడం సూపరింటెండెంట్ల బాధ్యత అని మంత్రి స్పష్టంచేశారు. రొటీన్‌గా కాకుండా.. వినూత్న ఆలోచనలతో, ఇనుమడించిన దీక్షతో ప్రజల్లో వ్యతిరేకతను తగ్గించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. 17 ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో మంజూరైన పడకల కంటే అదనంగా అధిక సంఖ్యలో వాటిని ఏర్పాటుచేసి, రోగులకు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అయితే కొన్ని చిన్నచిన్న లోపాలతో మీడియాలో వచ్చే వ్యతిరేక వార్తలవల్ల అననుకూల అభిప్రాయం ఏర్పడుతోందని, సమరమైన నిర్వహణతో సూపరింటెండెంట్లు దీనిని పరిష్కరించాలని మంత్రి సూచించారు.

### ఉత్తమ వైద్య విద్యను అందించాలి

ప్రభుత్వ వైద్య కళాశాలల ద్వారా ఉత్తమ వైద్యులను సమాజానికి అందించేందుకు పటిష్టమైన ప్రమాణాలతో వైద్య విద్య బోధన జరగాలని ప్రిన్సిపాళ్లకుమంత్రి సత్యకుమార్ స్పష్టంచేశారు. వివిధ కళాశాలల మధ్య పోటీతత్వాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలలు నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్కులో పాల్గొని రాష్ట్రం, దేశ వ్యాప్తంగా ర్యాంకులు పొందేలా ప్రిన్సిపాళ్లు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు బోధనా సిబ్బంది పటిమను నిరంతరం మదింపు చేయాలని, దేశ వ్యాప్తంగా ప్రఖ్యాత సంస్థల్లో పనిచేసే వైద్య నిపుణులను రాష్ట్రంలోని కళాశాలలకు ఆహ్వానించాలని వైద్యులకు పాఠాలు చెప్పించాలని సూచించారు.

### పనితీరును నిరంతరం పర్యవేక్షస్తాం

సాంకేతికత సాయంతో ప్రభుత్వాసుపత్రులు, వైద్యుల పనితీరును రియల్ టైములో నిత్యం పర్యవేక్షించేందుకు తగిన వ్యవస్థను ఏర్పాటుచేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంటిన్యువస్ కేర్ సూత్రం కింద ప్రాథమిక, సెకండరీ మరియు టెర్షియరీ ఆసుపత్రుల మధ్య ఏకీకృత విధానంలో రోగులకు ఎటువంటి ఆటంకం లేకుండా అవసరాల మేరకు సేవలు అందించాలని ఆదేశించారని, ఈ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

### డిసెంబరులో జీజీహెచ్‌ల పనితీరు

గత డిసెంబరులో జీజీహెచ్‌లు లక్ష్యాలలకు మించి ఫలితాలు సాధించాయని సౌరభ్ గౌర్ వెల్లడించారు. ఓపీ సేవల లక్ష్యం 6,54,875 కాగా 9,45,653 మందికి ఓపీ సేవలు అందించడం ద్వారా 44% వృద్ధి నమోదైందని ఆయన తెలిపారు. అదేవిధంగా శస్త్రచికిత్సల్లో 40%, రోగ నిర్ధారణ పరీక్షల్లో 150% పెరుగుదల సాధించామని సౌరభ్ గౌర్ వివరించారు.

### తొలి 3 స్థానాల్లో విశాఖపట్నం, అనంతపురం, విజయవాడ

ఆసుపత్రులు గత నెల (డిసెంబరు) లో ఓపీ సేవలు అందించడంలో విశాఖపట్టణం, అనంతపురం, విజయవాడ ప్రభుత్వాసుపత్రులు లక్ష్యం కంటే వంద శాతానికిపైగా రోగులకు సేవలు అందించి అగ్రస్థానంలో నిలిచాయి. నెల్లూరు, మచిలీపట్నం, ఏలూరు ప్రభుత్వాసుపత్రులు అట్టడుగు నుంచి మూడు స్థానాల్లో నిలిచాయి. శస్త్ర చికిత్సలు చేయడంలో విజయవాడ, మచిలీపట్టణం, ఒంగోలు ప్రభుత్వాసుపత్రులు తొలి 3 స్థానాల్లో, అట్టడుగు నుంచి 3 స్థానాల్లో గుంటూరు, కడప, పాడేరు ఆసుపత్రి ఉన్నాయి.

### పరిశోధనలు పెంచేందుకు కృషి

ఈ సమావేశంలో ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్య కళాశాలల్లో పరిశోధనలు పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. వేదికను అలంకరించి వారిలో డీఎంఈ డాక్టర్ రఘునందన్, ఏడీఎంఈ వెంకటేశ్, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### సమీక్ష ఎజెండా

శుక్రవారంనాడు ఏడు గంటల పాటు జరిగిన సమీక్షలో పలు అంశాలపై లోతైన చర్చలు జరిగాయి. ఆసుపత్రుల్లో ఆవరణల్లో పారిశుద్ధ్యానికి సంబంధించి సూపరింటెండెంట్లు ఏజెన్సీలతో నిష్కర్షగా వ్యవహరించాలని సమీక్షలో నిర్ణయించారు. గతంలో కొందరు సూపరింటెండెంట్లు ఏజెన్సీలకు 95% మార్కులు ఇచ్చి, అనంతరం వారి సేవలు సరిగా లేనట్లు ఫిర్యాదులు రావడంతో కోర్టుల్లో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని, అవి పునరావృతం కాకుండా చూడాలన్న దానిపై సమీక్షలో చర్చ జరిగింది. సెక్యూరిటీ సిబ్బంది నియమాలకు సంబంధించి ఆడిటింగ్ చేయించాలన్న అభిప్రాయం కూడా వ్యక్తమైంది. రోగులకు అందించే ఆహారం విషయంలో నిర్దిష్ట ప్రమాణాలను పాటించాలని, ఆసుపత్రుల్లో అవినీతి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అవసరం ఉందన్న అభిప్రాయం సమీక్షలో వ్యక్తమైంది. ఉచితంగా సరఫరా చేసే మందుల కొనుగోళ్లకు సంబంధించి బడ్జెటు విషయంలో శాస్త్రీయ దృక్పథన్ని అనుసరించాల్సిన విషయంపై విస్తృతంగా చర్చ జరిగింది. కొవిడ్ అనంతరం కూడా పలు ఆసుపత్రుల్లో ఆక్సిజన్ వినియోగం భారీగా పెరిగినట్లు వచ్చిన కొన్ని నివేదికలపై ఆందోళన వ్యక్తంకాగా ఈ విషయాన్ని లోతుగా పరిశీలించాలని నిర్ణయించారు. బయోమెడికల్ ఎక్విప్మెంటు కొనుగోలు, నిర్వహణకు సంబంధించి తగు చర్యలద్వారా వ్యయాన్ని తగ్గించాలన్న అభిప్రాయం కూడా సమీక్షలో వెల్లడింది

# పార్వతీపురం మన్యం జిల్లాలో సంక్రాంతి సంబరాలు

**- మన్యం కళావేదికను ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి**

పార్వతీపురం (చైతన్యరథం) పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో శాసనసభ్యులు తోయక జగదీశ్వరి గారు, నిమ్మక జయకృష్ణ, కలెక్టర్ ప్రభాకరరెడ్డిలతో కలసి భోగి మంటను వెలిగించి పండుగను ఆరంభించారు. సంప్రదాయ పద్ధతిలో భోగి వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. మన్యం కళావేదికపై పిల్లల నృత్యాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. పిల్లలతో కలిసి సంబరంగా పండుగ జరుపుకోవడం ఉత్సాహాన్ని నింపిందని, చిన్నారుల ఉల్లాసాన్ని చూసి తాను ఎంతో ఆనందించానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు

### వాజపేయి విగ్రహావిష్కరణ

పార్వతీపురంలో అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని మంత్రి సంధ్యారాణి ఆవిష్కరించారు. వాజపేయి గొప్ప రాజకీయ నాయకుడు, కవి, వక్తగా దేశ ప్రజల హృదయాల్లో నిలిచారని కొనియాడారు. మూడుసార్లు భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించి దేశానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. పోఖ్రాన్ అణు పరీక్షలతో దేశ భద్రతను బలోపేతం చేసి భారత్ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటారని అన్నారు. లాహోర్ బస్ యాత్ర ద్వారా భారత్--పాక్ శాంతి ప్రయత్నాలకు నాంది పలికారని చెప్పారు. సువర్ణ చతుర్భుజి ప్రాజెక్టుతో దేశ రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి బాటలు వేశారని గుర్తు చేశారు. రాజకీయాల్లో సౌమ్యత, సమ్మతి, విలువలకు వాజపేయి ప్రతీకగా నిలిచారని మంత్రి తెలిపారు. భారత రత్న, పద్మ విభూషణ్ వంటి అత్యున్నత పురస్కారాలతో గౌరవింపబడిన మహానేత అని అన్నారు. ఈ విగ్రహం యువతకు దేశభక్తి, సేవాభావానికి ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అటల్ బిహారీ వాజపేయి సేవలు తరతరాలకు ఆదర్శమని మంత్రి సంధ్యారాణి అన్నారు





# క్లుప్తంగా విశాఖ డీఆర్సీ సమావేశం

విశాఖపట్టణం, చైతన్యరథం): జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అధ్యక్షతన కలెక్టరేట్ మీటింగు హాలులో (డీఆర్సీ) జిల్లా సమీక్ష మండలి సమావేశం జరిగింది. ప్రభుత్వ విప్ గణబాబు, ఎంపీ శ్రీ భరత్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏపీ గ్రోవర్స్ ఆయిల్స్, సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండిబాబ్జీ, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు మాట్లాడారు. కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, డీసీపీ మేరీ ప్రశాంతి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ తేజ్ భరత్, జేసీ . మయూర్ అశోక్, విశాఖ, భీమిలి ఆర్డీవోలు, సుధాసాగర్, సంగీత్ మాధుర్, సీపీవో శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆస్తులకు ప్రభుత్వ రాజముద్ర

### పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

వేపాడ, (చైతన్యరథం): ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి గారు ఈరోజు అనగా శుక్రవారం వేపాడ మండలం కేంద్రంలో గల తహసీల్దార్ వారి కార్యాలయంలో జరిగిన ‹మీ భూమి – మీ హక్కు› ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొన్నారు. వేపాడ మండలం రైతులకి సంబందించి 2176 పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని, అందులో భాగంగా ఈరోజు అనగా శుక్రవారం రీ సర్వే పూర్తయిన గ్రామాలు జమ్మాదేవిపేట, రాజపురం, నీలకంఠరాజపురం, రాయుడుపేట, బాణాది, చామలాపల్లి గ్రామాల రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు.

# వినతులు పరిష్కారించే బాధ్యత మాది

### ప్రజా వేదికలో సియ్యారి దొన్ను దొర

విజయనగరం, (చైతన్యరథం): ప్రజా వేదికకు వచ్చే ప్రతి వినతికి పరిష్కారం చూపే బాధ్యత ప్రభుత్వానిదని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. అరకు వేలి నియోజకవర్గ పెదబయలు మండలం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ప్రజా వేదిక గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ కు మండలంలో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న వారి వారి సమస్యలపై పలు వినతులు అందజేశారు. అందులో సామాజిక ప్రజా సంబంధ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. కొందరు తమ గ్రామాలలో రహదారులు నిర్మించాలని మరికొందరు డ్రైన్లు కావాలని, సామాజిక పెన్షన్లు మంజూరు చేయాలని వినతులు సమర్పించారు.

# చరితార్థుడు సీఎం చంద్రబాబు.. చరిత్ర హీనుడు జగన్‌రెడ్డి!



విజయవాడ, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రమంతా సమగ్రాభివృద్ధి జరుగుతుంటే చూడలేక రాయల సీమ లిఫ్ట్ ఇరిగేషన్, అమరావతి రాజధాని విషయంలో పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. రాయల సీమ లిఫ్ట్ ఇరిగేషన్, అమరావతి రాజధాని విషయంలో పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్ ఎస్ కన్వెన్షన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని జగన్ ప్రభుత్వమే అటకెక్కించిందంటూ జగన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తన హయంలో జగన్ ఎన్విరాన్మెంటల్ పరిష్మన్ తీసుకోకుండా రూ.925 కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు తన అనుచరులకు కాంట్రాక్ట్ కట్టబెట్టింది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. హై కోర్ట్ లో పిల్ కూడా జగన్ తన స్నేహితులు, తమ్ముళ్ల ద్వారా వేయించి స్టే తెచ్చి ఆపించి....ఇవాళ సీఎం చంద్రబాబు నాయుడు ఆపారని గగ్గోలు పెట్టడానికి సిగ్గుందా లేదా అంటూ మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ తమ కలల రాజధాని అమరావతి బ్రహ్మాండమైన శరవేగంతో సాగుతుందనే ఆనందంలో వుంటే సైకో మనస్తత్వం కలిగిన పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ తట్టుకోలేక వికృత క్రీడ మొదలు పెట్టాడన్నారు. వై.ఎస్. జగన్ కి రాష్ట్రంలో రాజధాని ఎక్కడ వుందో కూడా తెలియకుండా మాట్లాడటం హాస్యస్పదమన్నారు. వై.ఎస్. జగన్ విజయవాడ గుంటూరు మధ్యలోనే రాజధాని పెట్టాలంటాడు. జగన్ ముఖ్యమంత్రి గా వున్న సమయంలో విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని ఎందుకు కట్టలేదంటూ సూటిగా ప్రశ్నించారు. విజయవాడకి అత్యంత సమీపంలో కృష్ణానది ఒడ్డున, అటు పక్క గుంటూరు సమీపంలో చక్కటి ఇన్ ప్రాస్ట్రక్చర్ తో రాజధాని నిర్మాణం జరుగుతోంటే కళ్లు వుండి చూడలేని కబోధిలా జగన్ మాట్లాడుతున్నాడన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే బోగాపురం ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి తీసుకురావటంతో పాటు...రాష్ట్ర మంతా సమగ్ర అభివృద్ధి జరుగుతోందన్నారు. అనంత పురంలో డిఫెన్స్ పరిశ్రమ, ఎలక్ట్రానిక్ పరిశ్రమ,కర్నూల్ లో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, చిత్తూరు లో ఇతర పరిశ్రమలు, కోస్టల్ ప్రాంతంలో అమరావతి ...ఇలా సమగ్ర అభివృద్ధి రాష్ట్రమంతటా చేస్తుంటే ..ఏమి చేయాలో తెలియక వై.ఎస్.జగన్ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చకొట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. .సైకో మనస్తత్వం కలిగిన వై.ఎస్.జగన్ రాజధాని విషయంలో రోజుకో మాటమారుస్తారన్నారు.ఒక మాట మీద నిలబడలేని జగన్ మాటలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. అసెంబ్లీ లో రాజధానికి 50 వేలు ఎకరాలు కావాలన్న జగన్ ఆ తర్వాత మూడు రాజధానులు అన్నాడు. ఎన్నికలకు ముందు విశాఖ పట్టణం రాజధాని అంటూ కొత్త రాగం పలికాడు. ఇప్పుడెమో విజయవాడ –గుంటూరు మధ్య రాజధాని కావాలంటూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికి కొత్త డ్రామాకి తెరదీశాడని....ప్రజలు జగన్ మాటలనే కాదు...జగన్ ను కూడా పట్టించుకునే పరిస్థితిలో లేరన్నారు.వికృతమైన మనస్తత్వం కలిగిన పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డి కి ప్రజలు సంతోషంగా వుంటే నచ్చదన్నారు. ప్రపంచంలో నోటి వెంట నిజం రాని వ్యక్తి వై.ఎస్.జగన్ రెడ్డి ఒక్కడే...అబద్ధపు కథనాలతో బ్లూ మీడియా జగన్ కి తోడుగా వుంటుందన్నారు. జగన్ ఎన్ని డ్రామాలు ఆడినా విజయవాడ– గుంటూరుప్రజలు జగన్ బూటకపు మాటలు నమ్మే పరిస్థితిలో లేరని తేల్చిచెప్పారు.వై.ఎస్. జగన్ కు అండ్ బ్యాచ్ కి రాయలసీమకు నీళ్లు ఇవ్వటం ఇష్టం వుండదు... రాజధాని నిర్మాణం ఇష్టం వుండదు...రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగుంటే ఇష్టం వుండదు...రాష్ట్రంలో ఏది బాగున్నా వైసిపి బ్యాచ్ వాళ్లకి నచ్చదని అందుకే పిచ్చి ప్రేలాపనలు చేస్తుంటారన్నారు.అమరావతి అవకాయ్ ఉత్సవాల ప్రారంభోత్సవం లో సీఎం చంద్రబాబు మంగళగిరి అమరావతి, గుంటూరు విజయవాడ లను కలిసి పెద్ద నగరం గా అమరావతి నగరంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలపటంతో పాటు, ఇటువంటి నగరం దేశ విదేశాల్లో ఎక్కడ లేని విధంగా అమరావతి నగరం నిర్మించబోతున్నట్లు ప్రకటించారని వివరించారు. గుంటూరు– విజయవాడ ప్రజలు అమరావతి లో భాగంగా వాళ్లు ఫీల్ అవుతున్నారని తెలిపారు. జగన్ పాలన లో గుంటూరు– విజయవాడ లో ఒక రాయి కూడా వేయిలేదన్నారు. అందుకే జగన్ డ్రామాలు, వికృత మనస్తత్వం తెలిసిన మంగళగిరి, గుంటూరు విజయవాడ ప్రజలే కాదు రాష్ట్ర ప్రజలందరూ ఓడించటం జరిగిందన్నారు.చరిత్ర హీనుడు జగన్‌విధ్వంసం, వినాశనం కోరుకునే వై.ఎస్.జగన్ చరిత్ర హీనుడుగా తయారైతే ...చరిత్ర సృష్టించే నాయకుడిగా సీఎం చంద్రబాబు ప్రజలు గుండెల్లో నిలిచారన్నారు. నిన్నసైబరాబాద్, నేడు అమరావతి నగరాలతోపాట భవిష్యత్తులో రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్ కి విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం వేదికగా మూడో నగరం నిర్మించనున్నారన్నారు. మూడు నగరాలు కట్టిన చరిత్ర ఎవరికైన దక్కుతుందంటే ప్రపంచంలో ఒక చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అలాగే కృష్ణా– గోదావరి రెండు నదులను అనుసంధానం చేసిన చరిత్ర దేశంలో సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు.సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో గోదావరి ,,కృష్ణా నదులు అనుసంధానం చేయటమే కాకుండా రాయలసీమ లో చివర ప్రాంతం వరకు వరకు నీళ్లు ఇవ్వటానికి గోదావరి – బనకచర్ల తీసుకువస్తుంటే కోర్టులో కేసులు వేసి అడ్డుకోవాలని చూస్తాడన్నారు. గత ఐదేళ్లలో జగన్ వికృత మనస్తత్వం అర్థమైన రాష్ట్ర ప్రజలు 11 సీట్లు ఇచ్చి తగిన బుద్ధి చెప్పినా ఇంకా సిగ్గు తెచ్చుకోలేదన్నారు.

# గురివింద పూసలు.. వైసీపీ మూకలు!

విజయవాడ, (చైతన్యరథం): ప్రతిపక్షంలో వైసీపీ రాష్ట్రంలో పోలీసోళ్లు ఎలా బిహేవ్ చేయాలో కూడా తెలియదా? హేయ్ తప్పుకోవయ్యా... బుద్ధి ఉండా లేదా? ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదా? రెండే రెండు సంవత్సరాలు. నేను ఎవర్నీ మర్చిపోను గుర్తుపెట్టుకోండి. కేంద్ర ప్రభుత్వ స్థలాల్లో రాష్ట్ర పోలీసులు ఉండకూడదు. ఐడీ కార్డు లేదు, ఏమీ లేదు. చంద్రబాబు గూండాలను తీసుకొచ్చారు. మమ్మల్ని ఏం చేయాలి అనుకుంటున్నారు? 2014– 2019 మధ్య జగన్ రెడ్డి, వైసీపీ నేతల వ్యాఖ్యలు విధ్వంసం ప్రతిపలపై అక్రమ అరెస్టులు అక్రమ కేసులు చూసి రాష్ట్ర ప్రజలు సిగ్గుపడుతున్నారు. (26–01–2017) మీరు పోలీసులా, చంద్రబాబునాయుడు బంట్రోతులా. అంబటి రాంబాబు (26–01–2017) నువ్వు చాలా చేస్తున్నావు నిన్ను డెఫెనెట్ గా మర్చిపోను అంటూ ఓ పోలీసు అధికారికి ఎంపీ విజయసాయిరెడ్డి బెదిరింపులు. (26–01–2017) డీజీపీ టీడీపీ కార్యకర్త– ఆయనకు మతి భ్రమించినట్టుంది కాపీ కొట్టి ఐఏఎస్ అయినట్టున్నారు విజయసాయిరెడ్డి (26–10–2018) ఏపీ పోలీస్ ను నమ్మను వాంగ్మూలం ఇచ్చేది లేదు దర్యాప్తు బాధ్యత మరో రాష్ట్రానికి ఇవ్వాలి. –కోతికత్తి కేసులో జగన్ రెడ్డి 27–10–2018 అధికార పక్షంలో వైసీపీ:– కానిస్టేబుల్ గూడూరు సురేంద్ర కుమార్ ను ఆటకాయించి నంద్యాలలో దారుణంగా హత్య చేసిన దుండగులు – 08.08.2022. కృష్ణాజిల్లా పమిడిముక్కలలో అనుమతులు లేకుండా అర్థరాత్రిళ్లు జరుగుతున్న మట్టి తవ్వకాలను అడ్డుకున్న పోలీసులుపై వైసీపీ సర్పంచ్ దాడి చేయడంతో కానిస్టేబుల్ బాలకృష్ణ తల పగిలింది –08.06.2022 పోలీసులపై ఎంపీ నందిగం సురేష్ మరోసారి తన ప్రతాపం చూపించారు. తనిఖీలు నిర్వహించిన కానిస్టేబుల్ ను ఇంటికి రావాలని, ఫోన్ లో మర్యాద లేకుండా మాట్లాడారు అని కానిస్టేబుల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు 19–04–2022 కారు తీయమని చెప్పింది ఎవరు అన్నారు? నేను ఎవరో నా దా ఏమిటో తెలుసా లేదా? అంటూ రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన కారును పోలీసులు తొలగించినందుకు మంత్రి దాలో పేర్ని నాని, 04–3–2022. విశాఖ జిల్లాలో మకవరపాలెంలో వైసీపీ నాయకులు యాళ్ల సన్యాస నాయుడు. పేరెంట్ కమిటీ చైర్మన్ పాతూరి సన్యాసి నాయుడు పోలీసు వాహనంపై బీర్లు బిర్యానీ పెట్టి పోలీసులను దుర్భాషలాడారు 20–02–2022.ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ కొట్టుబడ్డ నందిగామ అనుచరులను విజయవాడలోని కృష్ణలంక పోలీస్ స్టేషన్ కు తరలించారు ఎంపీ నందిగామ సురేష్ స్టేషన్గ వెళ్లి పోలీసులతో సహా వీడియో తీస్తున్న కానిస్టేబుల్ నుండి సెల్ఫోన్ల కొన్ని పగలకొట్టారు. 16–02–2022. విశాఖపట్నంలో విధి నిర్వహణలో ఉన్న సీఐపై ::చొక్కా పట్టుకుని లాగేసి నా కొడకా ఏమి తమాషాలు చేస్తున్నావేంటి ?:: అంటూ తీవ్ర పదజాలాలతో మంత్రి సిదిరి అప్పలరాజు దూషించారు. 19–02–2022, నెల్లూరు జిల్లా కోవూరు పరిధిలోని బసవాయ పాలెంలో ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులపై తప్పుడు కేసులు బనాయించలేదని ఎస్పీని దూషించారు ::ఎన్ని రోజులు ఉంటావు జిల్లాలో ?రెండు మూడు రోజుల తర్వాత నీ బ్రతుకు ఏంటి?::. 19–01–2021,15. కుప్పం నియోజకవర్గంలో సీఐ సాధిక్ ఆలీపై రెస్కో చైర్మన్ సింధిల్ కుమార్ అనుచరుడు కోదండరెడ్డి చాతి పై చెయ్యెత్తి వెనక్కి నెట్టే దౌర్జన్యానికి దిగారు. ఈ ఘటన 22– 10 –2021న చోటుచేసుకుంది, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఏంటి బొంగు పోలీసులు! ఏమైంది.. మొన్న ఎన్నికలు అవగానే వచ్చి నా కాళు ్ళపట్టుకుంటారు, 12–10–2021. విశాఖపట్నం జిల్లాలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆఫీస్ పై వైసీపీ నేతలు దాడికి తెగబడ్డారు అడ్డుకోవడానికి వెళ్లిన పోలీసులపై వైసీపీ నేతలు దాడికి దిగబడ్డారు దీన్ని కప్పిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అధికారికి సోషల్ మీడియా ఎకౌంట్లో క్రిందపడి లేచిన పోలీసులకు మసాజ్ చేస్తున్నారని కప్పిపుచ్చుకున్నారు 19–12–2020.. శ్రీకాకుళం జిల్లా వన్ టౌన్ సిఐ లలిత ఎన్నికల విధులు నిర్వహిస్తుండగా వైసీపీ నేత లక్ష్మీనరసమ్మ చేయి చేసుకున్నారు 12–3–2020, తిరుపతి జిల్లా చంద్రగిరిలో పోలీసు శాఖకు చెందిన స్థలాన్ని వైసీపీ కార్యాలయానికి కేటాయింపులు చేశారు దీనిపై పోలీసు అధికారుల సంఘం ప్రశ్నించలేదు. పోలీస్ అధికారులకు . జగన్ బెదిరింపులు .... 18. ఫిబ్రవరి 20 25. వంశీని పరామర్శించడానికి వెళ్ళినప్పుడు. తప్పు చేసినోళ్లు.. ఎక్కడున్నా వదలం.. వారు రిటైర్డ్ అయిన వదలిపెట్టాం.. సప్త సముద్రాల అవతల ఉన్న రప్పించి చట్టం ముందు నిలబెడతాం... పోలీసులు.. మూడు సింహాలకు సెల్యూట్ చేయండి.. టిడిపి నాయకులకు కాదు.. అన్యాయం చేసిన అధికారులను బట్టలూడదీసి నిలబెడతాం. 13 జనవరి 2025. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు.. నేతలపై కేసులు పెట్టడంపై డిఎస్పిని బెదిరించిన జగన్.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అని. నిన్ను వదిలిపెట్టేది లేదంటూ డిఎస్పి మురళి నాయక్ కు జగన్ వార్నింగ్ ఇచ్చాడు. 25 డిసెంబర్ 2024 న వైసీపీ మళ్ళీ అధికారులకు వచ్చాక సిఐ సుబ్బారావు అరే రవిలా అంతు చూస్తానని ఇద్దర్ని శాశ్వతంగా విధులు నిర్మించకుండా చర్యలు తీసుకుంటామని కాకాని వార్నింగ్ ఇచ్చారు. 7. నవంబర్ 20 24న సోషల్ మీడియా కేసుల గురించి.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎల్లకాలం ఉండదని అనుకోవద్దు,

# కేంద్ర పథకాలపై ప్రజల్లో అవగాహన కలిగించాలి

## బ్యాంకర్లకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన



ఏలూరు, (చైతన్యరథం): ఇతర జిల్లాలతో పోల్చితే ఏలూరు జిల్లాలో వ్యవసాయ రుణాలపై వడ్డీ రేటు ఎక్కువగా ఉందని, పంటల బీమా ప్రీమియం కూడా ఎక్కువగా ఉందని, తగ్గించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బ్యాంకర్లకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో జరిగిన బ్యాంకర్ల సమీక్ష సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. వ్యవసాయ రుణాలు, ఎమ్ఎస్ఎమ్ఈ, పీఎం స్వానిధి లాంటి రుణాల అమలు తీరుపై బ్యాంకర్లను అడిగి తీసుకున్నారు. ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై బ్యాంకుల ప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యేలకు నివేదికను అందజేశారు. 2025-26 సంవత్సరానికి జిల్లాలో బ్యాంకులకు నిర్దేశించబడిన వార్షిక రుణ ప్రణాళిక మొత్తం రూ. 21,261 కోట్లుగా నివేదికలో పేర్కొన్నారు. ఇందులో వ్యవసాయ రుణాలకు కేటాయింపు రూ. 13,845 కోట్లు. మొత్తం ప్రణాళిక వ్యయంలో ఇది 65.11 శాతం డిసెంబర్, 2025 నాటికి బ్యాంకులు డిఆర్డిఏ పరిధిలోని 15,535 గ్రూపులకు రూ. 1,421.17 కోట్ల రుణ లక్ష్యం నిర్దేశించుకోగా, ఇప్పటివరకూ 13,562 గ్రూపులకు రూ. 1,233.67 కోట్లు ఆర్థిక సహాయం అందించాయి. 2025-26 ఆర్థిక సంవత్సర లక్ష్యంలో ఇది 77.13శాతం. మెప్మా పరిధిలోని 2,050 గ్రూపులకు రూ. 205 కోట్ల లక్ష్యనికి గాను, 1,127 గ్రూపులకు రూ. 134.63 కోట్లు ఆర్థిక సహాయం అందించినట్లు బ్యాంకర్లు తెలియచేశారు. పీఎం సూర్యఘర్ పథకంలో రుణ తిరస్కరణలు ఎక్కువగా ఉండటంపై బ్యాంకుల ప్రతినిధులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రశ్నించారు. పీఎం స్వనిధి పథకం కింద వీధి వ్యాపారులకు ఇచ్చే రుణ పరిమితి పెంచే విషయం పరిశీలించాలని బ్యాంకర్లను ఎంపీ కోరారు. బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని కోరారు. చిన్న, మధ్యతరహా సంస్థలకు రుణ సహాయం అందించేందుకు తెచ్చిన పీఎంఈజిపి వంటి అనేక కేంద్ర పథకాల గురించి ప్రజలకు తెలియని పరిస్థితి ఉందని, వీటిపై ప్రజలకు అవగాహన కలిగేందుకు బ్యాంకుల ప్రతినిధులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. ఇతర జిల్లాలతో పోల్చితే ఏలూరు జిల్లాలో వ్యవసాయ రుణాలపై వడ్డీ రేటు ఎక్కువగా ఉందని, పంటల బీమా ప్రీమియం కూడా ఎక్కువగా ఉందని, తగ్గించాలని, బ్యాంకర్లకు సూచించిన ఎంపీ, రుణాల వసూళ్లపై కూడా శ్రద్ధ వహించాలని బ్యాంకుల ప్రతినిధులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, కలెక్టర్ వెట్రి సెల్వి, బ్యాకింగ్ రంగ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సామర్లకోటలో ప్రజాదర్బార్

## పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురం, (చైతన్యరథం): సామర్లకోటలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించగా, అందిన అన్ని దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిశీలించి తగిన పరిష్కారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షుడు కుమారస్వామి, నూనె రామారావు, సామర్లకోట మండల అధ్యక్షుడు శ్రీరాములు, శ్రీకాంత్, నియోజికవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.




# రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి




ఏలూరు, (చైతన్యరథం): అవసరమైన నిధులను రాబట్టుకుంటూనే, ప్రత్యేక అభివృద్ధి కార్యాచరణను ప్రజామోదంతో దశలవారీగా, ప్రాధాన్యతాక్రమంలో అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దానిలో భాగంగానే రహదారుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఏలూరు 5వ డివిజన్ టీచర్స్ కాలనీలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు 27లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును పరిశీలించడంతో పాటూ, స్థానికులతో మాట్లాడి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయన్నారు. కనీసం రహదారులను అభివృద్ధి చేసిన దాఖలాలు కూడా ఎక్కడా లేవంటూ ఆయన ఎద్దేవా చేశారు. అక్కడితో ఆగకుండా శంకుస్థాపనలతో పేరుతో హడావిడి చేసేసిన నాటి వైసిపి పాలకులు,,, కొబ్బరి కాయలు కొట్టడంపైనే శ్రద్ధపెట్టారంటూ సెటైర్ వేశారు. తాము అలాకాదని చేయాలనుకున్న పనిని చేతల్లోనే చేసి చూపిస్తున్నామని, మాకంటే,,, మేము చేసిన అభివృద్ధే ప్రజలతో మాట్లాడిస్తుందంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు. నగర మేయర్ నూర్జహాన్, ఆర్టీసి జోన్ -2 చైర్మన్ అప్పల నాయుడు మాట్లాడుతూ ప్రజాసంక్షమంతో పాటూ, రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టెలికాం అడ్వైజరీ బోర్డ్ మెంబర్ లంకపల్లి మాణిక్యాలరావు, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దొడ్డిగర్ల సుభా మాలిక్,కో–ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్ఎంఆర్ పెదబాబు, క్లస్టర్ ఇంచార్జ్ అమరావతి అశోక్, డివిజన్ ఇంచార్జ్ దాసరి కామేశ్వరి, డివిజన్ కో ఇంచార్జ్ రెడ్డి నాగమణి , డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డి ఈశ్వరరావు, పరస రాంబాబు, మన్యం కృష్ణ, కంపా విటల్, మాఊరి గంగాధర్ రావు, పరస ప్రసాద్ నాయకులు బొద్దాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భీమడోలులో ప్రజాదర్బార్


## పాల్గొన్న ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు

భీమడోలు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కాంపు కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యలను పరిష్కరించమని కోరారు. పలువురు వ్యక్తి గత సమస్యలపై పిర్యాదు అందించగా స్థానిక నాయకులకు చరవాణీలో మాట్లాడి వాటిని పరిష్కరించమని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కొవ్వూరులో టీడీపీ ప్రజాదర్బార్

## పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మద్దిపట్ల శివరామ కృష్ణ గారు, టౌన్ టీడీపీ ప్రెసిడెంట్ అర్జిల్లి రామకృష్ణ, పొట్రూ మురళి, సుంకర సత్తిబాబు గారు, కొప్పాక విజయ్ కుమార్ గారు, ఎరుబండి వెంకట్రావు, జొన్న బాలకృష్ణ గారు కూటమి నాయకులు పాల్గొన్నారు. గ్రీవెన్స్‌లో పాల్గొన్న ప్రజలు వారి సమస్యలు తెలుపుతూ 17 వినతి పత్రాలు అందించారు. హెల్త్ పింఛన్లు, రెవిన్యూ సమస్యలు, బరియల్ గ్రౌండ్ కి ఫెన్సింగ్ వేయాలని, పొలం పాస్ బుక్ కొరకు, ఇంటి స్థలాల కోసం, రేషన్ కార్డులు, దేవాదాయ భూముల సమస్యలపై వినతి పత్రాలను అందించారు.



# అర్హులందరికీ అందుబాటులో సీఎం సహాయనిధి

## ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ భరోసా



పెదన, (చైతన్యరథం): నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 41 మంది లబ్ధిదారులకు రూ.15,45,856 విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యం విషయంలో అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తూ అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని స్పష్టం చేశారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నవారికి రాజకీయాలు, పార్టీ భేదాలు ఏమాత్రం అడ్డుకావని, సహాయం కోసం వచ్చిన ప్రతి అర్హుడికీ సీఎం సహాయనిధి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత పాలకుల కాలంలో సహాయ నిధుల కోసం దళారీ వ్యవస్థ రాజ్యమేలిందని, ప్రజలు చెక్కు పొందాలంటే డబ్బులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అలాంటి పరిస్థితికి పూర్తిగా తెరదించామని చెప్పారు. ప్రజల కష్టలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వేగంగా పరిష్కారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు.

# పారిశ్రామిక ప్రగతికి ప్రత్యేక కృషి

దెందులూరు, (చైతన్యరథం): నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంలో భాగంగా పారిశ్రామిక ప్రగతికి సైతం కృషి చేస్తున్నామని, సోమవరపాడు వద్ద ఎం.ఎస్.ఎం.ఈ పార్కు ఏర్పాటుకు సైతం ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు, ప్రముఖులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పలు ఆహ్వాన పత్రికలు అందించి శాలువాలతో సత్కరించారు. ఇటీవల ఏలూరు జిల్లా ఏపీఎన్జీజీవోస్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ప్రమాణ స్వీకారం చేసిన చోటగిరి శ్రీనివాస్ నేరుసు రామారావు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు హరినాథ్‌తో పాటు పలువురు



# గుణదలలో రెండు ఆర్వోబీలు

## త్వరలో శంకుస్థాపన : ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి



విజయవాడ, (చైతన్యరథం): రియల్ ఎస్టేట్ రంగం బాగుంటేనే రా(ష్టాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. బందర్ రోడ్డులోని ఎ కన్వేన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన 11వ క్రెడాయ్ ప్రాపర్టీ షోను శక్రవారం ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ బొండా ఉమాహహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్ లతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రారంభించారు. సభ అనంతరం ప్రజాప్రతినిధులను క్రేడాయ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాల్సి వుందని, అయితే బిజీ షెడ్యూల్ వల్ల రాలేకపోయారని తెలిపారు. క్రేడాయ్ నిర్వహించే ఇతర కార్యక్రమాలకు తప్పకుండా వస్తానన్న సీఎం చంద్రబాబు సందేశం తెలియజేశారు. అమరావతి అభివృద్ధి తో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కష్టపడుతున్న సీఎం చంద్రబాబు ప్రజలందరి తరుఫున ధన్యవాదాలు తెలిపారు. గతంలో రియల్ ఎస్టేట్ అంటే చిన్న చూపు వుండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవన్నారు. కానీ 2019 నుంచి 2023 వరకు బిజినెస్ సరిగా చేయలేకపోయామని....తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా అయిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగానికి కాస్త వెసులు బాటు దొరికిందన్నారు. హైదరాబాద్ దేశంలోనే అగ్రగామి నగరం అబివృద్ధి చెందటానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలు కారణమన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో రియల్ ఎస్టేట్ ప్రముఖ పాత్ర పోషించిందని పేర్కొన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ ను అభివృద్ధి దిశగా నడిపించేందుకు సీఎం చంద్రబాబు ఆనాడు మొదట గుర్తించిన రంగం రియల్ ఎస్టేట్ రంగమన్నారు. రియల్ ఎస్టేట్ రంగం బాగుండాలంటే మౌలిక సదుపాయాలు అవసరం...ఉద్యోగవకాశాలు వుండే ఇండస్ట్రీలు రావాలి. ఇందుకోసం మంత్రి నారాయణ మిగతా రా(ష్టాల్లో వున్న బెస్ట్ పాలసీను రాష్ట్రంలో అమలు చేయటంతో పాటు , చాలా రూల్స్ కి వెసులుబాటు కల్పించారని గుర్తు చేశారు. ఈ రంగం బాగుంటేనే అమరావతి, విశాఖపట్టణం, అనంతపురం ముందుకు వెళతాయన్నారు. రియల్ ఎస్టేట్ బిజినెస్ పర్సన్స్ కు ఏమైనా సమస్యలు వుంటే జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. నగరంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం వస్తుందన్నారు. రాబోయే నేషనల్ హైవే ఇబ్రహీం పట్నం, గోల్లపూడి ప్రాంతాల మీద నుంచి కనకదుర్గమ్మ వారధి వరకు రెండు ఫ్లై ఓవర్లు రాబోతున్నాయన్నారు. అలాగే గంగూరు పెనమలూరు నుంచి నేషనల్ హైవే ఇవ్వాలని నేషనల్ హైవే అధికారులను ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్‌లతో కలిసి కోరటం జరిగిందన్నారు. అలాగే గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా కేసరపల్లి మీదుగా రామవర్పపాడు ఆంధ్రజ్యోతి మీదుగా ఒక సర్వసు రోడ్డు ఇవ్వాలని కూడా కోరటం జరిగిందన్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి అమరావతి వెళ్లేందుకు నిడమానురు, ఎనికేపాడు కాకుండా విజయవాడ వచ్చేందుకు మరొక రోడ్డు ఇవ్వాలని అధికారులను అడగటం జరిగిందన్నారు. సెంట్రల్ నియోజకవర్గం లోని గుణదల వాసుల 20 ఏళ్ల కల రెండు ఆర్.వో.బిలు...ఆ రెండు ఆర్.వో.బిలకు మరో పదిహేను రోజుల్లో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. అలాగే ఎల్.సి నెంబర్ 8 కి సంబంధించి నెల రోజుల్లో టెండర్లకు వెళ్లనున్నట్లు తెలిపారు. రెండు ఆర్.వో.బిలు నిర్మాణం పూర్తి అయితే గుణదలకు మంచి కనెక్టివిటీ వస్తుందన్నారు. అదే విధంగా సింగ్ నగర్ నుంచి మధుర నగర్ వరకు కూడా ఆర్.యు.బి మంజూరు అయినట్లు చెప్పారు. వాంబే కాలనీ వాసులు నగరంలోకి రావటానికి సింగ్ నగర్ ఫ్లై ఓవర్ మీద నుంచి రావాల్సి వస్తుందని..ఈ ఆర్.యు.బి వల్ల ట్రాపిక్ ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. గుణదల రైల్వే స్టేషన్ కూడా మరో 6 నెలల సమయంలో ప్రారంభం కానుందన్నారు. గొల్లపూడి నుంచి రాయనపాడు రైల్వే స్టేషన్ దాకా ఆర్.అండ్ బి అండ్ రైల్వే స్ కలిసి వంద అడుగుల రోడ్డు వేయబోతున్నాట్లు తెలిపారు. వీటివల్ల గొల్లపూడి పెనమలూరు గుణదల ప్రాంతాలు రియల్ ఎస్టేట్ బాగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా మరి ఎక్కువగా ధరలు పెంచకుండా మధ్య తరగతి వారికి అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ చైర్మన్ సి.సతీష్ బాబు, ప్రెసిడెంట్ జి.ఎస్.ఆర్.మోహన్ రావు, సెక్రటరీ రఘురామ్, ఏపీ క్రెడాయ్ సెక్రటరీ దాసరి రాంబాబు , ఎస్.బి.ఐ జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కూటమితోనే సంతోషాల సంక్రాంతి

## కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వెల్లడి

కాకినాడ, (చైతన్యరథం): జగన్నాధపురంలోని అన్నవరం సత్యవతి దేవి మహిళా డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలకు సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై సంక్రాంతి సంబరాలను విద్యార్థనిలతో ప్రారంభించారు తొలుత విద్యార్థులు ఏర్పాటుచేసిన బొమ్మల కొలువులు రంగవల్లులను పరిశీలించారు అనంతరం భోగిమంటను వెలిగించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులును ఆయనా అభినందించారు అనంతరం కళాశాలలో ఇటీవల నిర్మించిన నూతన సెమినార్ హాలును ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం లైబ్రరీని పరిశీలించి విద్యార్థులతో ప్రతిరోజు పుస్తక పఠనం చేసే విధంగా అధ్యాపకులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలను గత ప్రభుత్వం పండుగలకు ఆనందాలకు దూరం చేసిందని ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ప్రజలు నిజమైన పండుగలను జరుపుకుంటున్నారని ఈ సంక్రాంతి సందర్భంగా విద్యార్థినులు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆయన కోరుతూ ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ను సిబ్బందిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు. రాష్ట్ర లేబర్ కార్పొరేషన్ డైరెక్టర్ గదుల సాయిబాబు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం అనంతలక్ష్మి. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం సువర్చల. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఎం.వసంత లక్ష్మి. కల్చరల్ కమిటీ కన్వీనర్_ప్టెన్ డాక్టర్ జీ ప్రమీల రాణి, సభ్యులు డా.కృష్ణ గాయత్రి, శాంతి, డా.నాగమల్లిక,ఎ. స్వాతి లైబ్రరీ డిపార్ట్మెంట్ ఇన్చార్జ్ సులక్షణ లైబ్రేరియన్ ఆచార్యులు. పాల్గొన్నారు.







# ప్రతి టీడీపీ కార్యకర్త సైనికుడిగా పని చేయాలి

## కార్యకర్తలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుల పిలుపు



రాయచోటి, (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మండిపల్లి లక్ష్మప్రసాద్ రెడ్డి ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ, క్రమశిక్షణతో పార్టీ కోసం పని చేసి ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికయ్యిన వారికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు, డాక్టర్ మండిపల్లి లక్ష్మ ప్రసాద్ రెడ్డి అభినందించారు. రాయచోటి నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులతో కలిసి రాయచోటి మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రశంసా పత్రాలను అందజేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. రానున్న రోజుల్లో కూడా పార్టీ కోసం మరింత కృషి చేయాలని వారికి సూచించారు. ఉత్తమ కార్యకర్తలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మప్రసాద్ రెడ్డి, యువనాయకులు మౌర్యా రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారు మరింత బాధ్యతగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియచేశారు.

# పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి




కావలి, (చైతన్యరథం): బోగోలు మండలం సిద్ధనపాలెం గ్రామంలో రైతులకు రాజముద్రతో పొలం పట్టా పాస్ పుస్తకాలు అధికారులు నాయకులతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పంపిణీ చేశారు. గత వైసీపీ పాలనలో రైతులు ఎదుర్కొన్న పట్టా పాస్ పుస్తకాల సమస్యలను గుర్తు చేసిన ఎమ్మెల్యే రైతుల సంక్షమం కోసం నెల్లూరు జిల్లాలో 18 కోట్ల రూపాయల వ్యయంతో సమస్య పరిష్కారం చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సిద్ధనపాలెం గ్రామస్తుల అభ్యర్థన మేరకు సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. త్వరలో నూతన సిమెంట్ రోడ్లు, ఇప్పటికే గ్రామంలోని విద్యుత్ సమస్యల పరిష్కారం చూపుతామన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేను టీడీపీ నాయకులు గజమాలతో సత్కరించారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

## నెల్లూరు రూరల్ టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి




నెల్లూరు రూరల్, (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే ఆరు వారాలు ప్రజాదర్బార్ జరిగిందన్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలు అధికారులతో కలసి ఎప్పటికపుడు సమన్వయం చేస్తున్నామన్నారు. పరిష్కారం అయ్యే ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, క్లస్టర్ ఇంఛార్జులు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, కో క్లస్టర్ ఇంచార్జు ఎల్. పి. కృష్ణా రెడ్డి, విష్ణు ప్రియ, కార్పొరేటర్లు దుద్దుగుంట (ఒరిస్సా) శ్రీనివాసులు రెడ్డి, మూలే విజయభాస్కర్ రెడ్డి, తాళ్ళూరు అవినాష్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి మైనారిటీ అధ్య అస్లాం, 28వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చెక్కా సాయి సునీల్, 33వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు కరణం హజరత్ నాయుడు, 2వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు మేకల అనిల్ యాదవ్,34వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు మస్తాన్, టిడిపి నాయకులు వడ్లమూడి రమేష్ చౌదరి, దిలీప్ రెడ్డి, కోటి రెడ్డి, సుబ్రమణ్యం, కటకం చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ ఆవిర్భావం.. నవశకానికి నవోదయం

నెల్లూరు, (చైతన్యరథం): జిల్లా టీడీపీ కార్యాలయంలో అబ్దుల్ అజీజ్, ఆనం వెంకటరమణ రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, బొమ్మిసురేంద్ర , పనబాక భూలక్ష్మి, పీఎల్ రావు, కప్పిర శ్రీనివాసులు, దర్శి హరి, హరిబాబు, రాఘవరెడ్డిలతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మీడియా సమావేశం నిర్వహించారు. టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు.1983 సం., జనవరి 9 న నందమూరి తారక రామారావు ప్రభుత్వం నెలకొల్పి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమూల మార్పులకు, ఆనాటి దేశ రాజకీయాలలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని బీద రవిచంద్ర పేర్కొన్నారు. సాధారణ కుటుంబాలకు, రాజకీయ నేపథ్యం లేని సామాన్యులకు , ఉన్నత విద్యావంతులకు ఎమ్మెల్యే లు, ఎంపీ లు, జెడ్పీ ఛైర్మన్ లుగా అవకాశం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్.ఎన్టీఆర్ నేతృత్వంలోని నాటి నేషనల్ ఫ్రంట్ జాతీయ రాజకీయాలను మలుపుతిప్పిందన్నారు. నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ గా ఎన్టీఆర్ కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు.కేంద్రంలోని ఆనాటి నేషనల్ ఫ్రంట్ అయినా.... తదనంతరం ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వాల ఏర్పాటులో అయినా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాలు నడిపిన ఎన్టీఆర్, చంద్రబాబులే చక్రం తిప్పారన్నారు. కిలో 2/- బియ్యం, పింఛన్లు, పక్కా గృహాలు,ఆడపడుచులకు సమాన ఆస్తి హక్కు, మహిళా విశ్వవిద్యాలయాలు, ఎస్సీ కమీషన్, ఎస్సీ, బీసీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్లు... ఏర్పాటు చేసి సమాజంలోని అట్టడుగు వర్గాలను ఆదుకున్న ఘనుడు ఎన్టీఆర్.1982 లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుండి నేటివరకు....43 ఏళ్ల ప్రజా ప్రస్థానంలో అధికార, ప్రతిపక్షం అన్న తేడా లేకుండా నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు ప్రజల పన నిలిచారన్నారు. అదేబాటలో ప్రస్తుతం నారా లోకేష్ అడుగులు వేస్తున్నారన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబుల నాయకత్వానికి కొనసాగింపుగా నేడు నారా లోకేష్ ఎన్డీఏ కూటమిని సమన్వయం చేసుకుంటూ రాష్టానికి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నారు.2026, మే 28 మహానాడు లోపు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నందమూరి తారక రామారావు గారి విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. 2027, మే 28 మహానాడు లోపు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ, మండల కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. జిల్లా మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులతో చర్చించి , పార్టీ పెద్దల సూచనలతో జిల్లా వ్యాప్తంగా ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్పేందుకు అనువైన ప్రాంతాలను ఎంపిక చేయనున్నామన్నారు. విగ్రహ ఏర్పాటు కోరుతూ చెన్నైలోని ఎన్టీఆర్ అభిమానులు, స్థానికుల నుండి పెద్ద ఎత్తున అభ్యర్థనలు వస్తున్నాయి. చెన్నై లో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుపై ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావుతో చర్చిస్తున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు, భావితరాల భవిష్యత్తు నిర్మించేందుకు నారా లోకేష్ నాడు చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రభంజనం సృష్టించిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చివేసింది.రాష్ట్ర నలుదిశలా 226 రోజుల పాటు, 3132 కి.మీ.ల మేర అవిశ్రాంతంగా సాగిన యువగళం పాదయాత్రకు జనవరి 27తో మూడేళ్లు పూర్తి కానున్నాయి.ప్రభుత్వ విద్య పటిష్టత, బలోపేతం కోసం నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. విద్యారంగ ప్రళనతో పాటు చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నారన్నారు.

### కల్తీ నెయ్యి, పరకామణి అపచారాలపై

# భూమన సమాధానం చెప్పాలి

### రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ డిమాండ్

తిరుపతి, (చైతన్యరథం): మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమరావతిపై విషం కక్కుతున్న రాక్షసుడిలా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర యాదవ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ జి. నరసింహ యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శ్రీ వారి దేవాలయ ప్రతిష్టను, హిందూ మనోభావాలను పణంగా పెట్టి రాజకీయ లబ్ధి కోసం శ్రీవారితోనే చలగాటమాడుతున్నారని మాజీ టీటీడీ బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. నరసింహ యాదవ్ తన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ, ఐదేళ్ల వైసీపీ రాక్షస పాలనను ప్రజలు నేటికీ మరచిపోలేకపోతున్నారని పేర్కొన్నారు. అధికారం కోల్పోయినప్పటికీ జగన్, వైసీపీ నేతల అహంకారం తగ్గలేదని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో రాష్టాన్ని ముక్కలు చేయాలని ప్రయత్నించారని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుంటే జగన్ తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని, నది గర్భంలో అమరావతి నిర్మాణమంటూ ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ హిందూ మతంపై దాడులు చేయించారని విమర్శించారు. రాయలసీమకు అన్యాయం జరిగిందని మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. కుప్పంలో సినిమా సెట్టింగ్ వేసి నీరు తెచ్చామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. శ్రీవారితో పెట్టుకుంటే తప్పక అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేయాలి

## కార్యకర్తలకు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పిలుపు




నందికొట్కూరు, (చైతన్యరథం): పాములపాడు టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం, నంద్యాల పార్లమెంట్ టీడీపీఇంచార్జ్ ఆదేశాల మేరకు శాసనసభ్యుడు గిత్త జయసూర్య పాములపాడు టీడీపీ నాయకులతో కలిసి, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, నేను మీకు సేవకున్ని, సమస్యలు ఉంటే కలిసికట్టుగా పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు. కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీలో చాలా మార్పు వచ్చిందన్నారు. యువకులకు అవకాశం కల్పించామన్నారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అధినేతలు అనే మాటను శిరసావహిస్తూ నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. వారి సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు కూడా కార్యకర్తలను కలుస్తున్నారని ఎమ్మెల్యే గిత్త జయసూర్య చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, కన్వీనర్ రవీంద్రారెడ్డి, రాష్ట్ర యాదవ సంఘమ్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, వెంకటేశ్వర రావు, జనార్దన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గోవిందు, లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబెర్ నాగరాజు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కదిరిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



తలుపుల, (చైతన్యరథం): మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ శ్రీకారం చుట్టారు. తలుపుల మండలం కేంద్రం నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పంచాయతీ రాజ్ ఆఫీస్ వద్ద సీసీ రోడ్డు,కాలేజ్ ఎదురుగా గాంధీ నగర్ సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలొన్నారు. కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడారు. తలుపుల మండలం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువత క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యం

## హోరా హోరీగా ప్రీమియర్ లీగ్ సీజన్-4, 20వ రోజు పోటీలను సందర్శించిన జడ్పీ చైర్మన్ హెనీ క్రిస్టీనా



మంగళగిరి, (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్–4 మ్యాచ్‌లు గత 20 రోజులుగా రా రీగా కొనసాగుతున్నాయి. 20వ రోజు అనగా శుక్రవారం క్రికెట్ పోటీలను తిలకించేందుకు గుంటూరు జడ్పీ చైర్మన్ హెనీ క్రిస్టీనా ప్రత్యేకంగా విచ్చేశారు. క్రీడా ప్రాంగణంలో మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో రూపొందించిన గ్యాలరీని తిలకించారు. క్రీడాకారులను పరిచయం చేసుకోని కొద్దిసేపు క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ క్రీడాకారులను నిరంతరం ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఎంతో ఖర్చుతో కూడిన పోటీలను నెల పాటు నిర్వహించడం గొప్పవిషయమని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ క్రీడా కారుల్లోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు దోహద పడతాయన్నారు. పోటీలను చూస్తుంటే సంక్రాంతి ముందే వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యం రాజశేఖర్ రెడ్డి,కొప్పుల మధుబాబు,చిలువూరి శేషగిరి,చిలువూరు యేసుపాదం,బెజ్జం రామకృష్ణ రావు, షేక్ సాదిక్, షేక్ జలాలుద్దీన్,షేక్ ఖాసీం బాబు,చెల్లూరి సత్యనారాయణ, ఆరుద్ర బాజి బాబు,గోలి సాయి కిరణ్, నరసింహరావు, మర్రి శ్రీను,కౌతరపు శ్రీనివాసరావు, షేక్ ఆరిఫ్,పిన్నిబోయిన నరేంద్ర, బుడ్డా రవి,అడిగొప్పుల శ్రీను,మేకా గోపి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యం

## ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల

డోన్, (చైతన్యరథం): ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

శ్రీశైలం, (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. శుక్రవారం వేల్పనూరు నందు నిర్వహించిన ప్రజా దర్బార్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సమస్యలపై ప్రజలు ఇచ్చిన పలు వినతులు స్వీకరించారు. సమస్యల గురించి అధికారులతో ఫోన్లో మాట్లాడి అక్కడికక్కడే పలు సమస్యలకు పరిష్కారం చేపట్టారు. మరికొన్ని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

పాములపాడు, (చైతన్యరథం): పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో పాల్గొని, పాములపాడు మండల పరిధిలో విచ్చేసిన ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించిచారు. త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గిత్త జయసూర్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# ట్రంప్, మోదీ ఎనిమిది సార్లు మాట్లాడుకున్నారు

**- అమెరికా మంత్రి వ్యాఖ్యలపై స్పందించిన భారత్**

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా మాట్లాడకపోవడమే వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడానికి కారణమని అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. ఇరుదేశాలకు సంబంధించి వివిధ అంశాల్లో గతేడాది ప్రధాని మోదీ, ట్రంప్ ఎనిమిది సార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అదనపు ఆంక్షలు విధించే బిల్లుపైనా అవగాహన ఉందని, పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది. దీనిపై శుక్రవారం భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. అమెరికా వాణిజ్య మంత్రి వ్యాఖ్యలు చూశాం. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకు గతేడాది ఫిబ్రవరి 13 నాటికే ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయి. అప్పటి నుంచి పరస్పర ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందం కోసం ఇరుపక్షలు పలుమార్లు సంప్రదింపులు జరిపాయి. వీటి గురించి అమెరికా వాణిజ్య



మంత్రి వ్యాఖ్యల్లో స్పష్టత లేదు. అనేకసార్లు ఒప్పందానికి దగ్గరగా వచ్చాం. ఇప్పటికీ దీనిపై ముందుకు వెళ్లేందుకు ఆసక్తిగా ఉన్నాం. గతేడాది ఎనిమిది సందర్భాల్లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఫోన్‌లో సంభాషించుకున్నారని స్పష్టం చేశారు.

**మైనార్టీలపై దాడులను నివారించాలి**

బంగ్లాదేశ్‌లో మైనార్టీలు, వారి ఇళ్లు, వ్యాపారాలపై వరుస దాడులు జరుగుతున్నాయి. ఈ అంశాన్ని గతంలోనే ప్రస్తావించాం. వీటిని వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. వ్యక్తిగత లేదా రాజకీయ వివాదాలుగా కొట్టిపారేసే ప్రయత్నాలు చేస్తే నేరస్థులు మరింత రెచ్చిపోయేందుకు కారణమవుతాయి. మైనార్టీల్లో మరింత భయాన్ని, అభద్రతా భావాన్ని పెంచుతాయని జైశ్వాల్ అన్నారు.

**ఇంధన భద్రతే ముఖ్యం..**

అమెరికా కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టనున్న 500 శాతం సుంకాల విధింపు బిల్లు గురించి అవగాహన ఉందని, ప్రస్తుత పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని జైశ్వాల్ చెప్పారు. చమురు అంశంపై తమ వైఖరి అందరికీ తెలిసిందేనని పేర్కొంది. ప్రపంచ మార్కెట్ల పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తున్నట్లు తెలిపింది. భారతీయుల ఇంధన భద్రత కాపాడటం తమ బాధ్యత అని స్పష్టం చేశారు.

## ఈడీ సోదాలకు నిరసన.. మమత భారీ ర్యాలీ



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ శుక్రవారం భారీస్థాయిలో ఆందోళనను చేపట్టారు. ఆమె నాయకత్వంలో జరిగిన ఈ మెగా ర్యాలీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోల్‌కతాలో ఐప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ సహా ఆ సంస్థ కార్యాలయాలపై గురువారం జరిగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులను నిరసిస్తూ మమత 5 కిలోమీటర్ల మేర ఈ ర్యాలీ నిర్వహించారు.

కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ ప్రాంతంలో ఉన్న ఐ-ప్యాక్ కార్యాలయంలో, ఢిల్లీ లోని నాలుగు చోట్ల గురువారం ఉదయం ఏడు గంటల నుంచే ఏకకాలంలో ఈడీ సోదాలు చేసింది. కొన్ని హవాలా లావాదేవీలు, నగదు వ్యవహారాలు ప్రతీక్ జైన్ ద్వారా జరిగినట్లు నిర్దిష్ట ఆధారాలు ఉన్నాయని ఈడీ చెబుతోంది. బొగ్గు స్మగ్లింగ్ రాకెట్‌తో సంబంధం ఉన్న ఒక హవాలా ఆపరేటర్ ద్వారా ఐ-ప్యాక్‌కు చెందిన ఇండియన్ పీఏసీ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ. కోట్లలో లావాదేవీలు జరిగాయని ఈడీ వర్గాలు వెల్లడించాయి. సోదాల గురించి తెలిసిన వెంటనే జైన్ నివాసానికి మమత హుటాహుటిన చేరుకున్న సంగతి తెలిసిందే. రాజకీయ దురుద్దేశంతోనే ఈ సోదాలు జరిగాయని, ఇవి రాజ్యాంగ విరుద్ధమని దీదీ మండిపడ్డారు. మా పార్టీ పత్రాలను, హార్డ్ డిస్క్‌లను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల సమాచారం కూడా ఉంది. అందుకే వాటిని నేను వెనక్కి తెచ్చేశానని మమత తెలిపారు. అయితే, చట్టపరమైన దర్యాప్తును మమత అడ్డుకున్నారని, ఆమెతో కలిసి రాష్ట్ర పోలీసులు కీలక ఆధారాలను బలవంతంగా తీసుకుపోయారని ఢిల్లీలోని ఈడీ కార్యాలయం ఆరోపించింది. ఈ పరిణామాలపై ఇరు వర్గాలూ కోర్టును ఆశ్రయించాయి. ఈ వ్యవహారంలో తక్షణ విచారణ చేపట్టాలని కలకత్తా హైకోర్టును ఈడీ కోరింది. ఐప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారంరోజులుగా కోర్టుకు సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం నాడు తిరిగి విచారణ చేపట్టనున్నారు.

**సీజేఐకి ఈడీ విజ్ఞప్తి**

కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో ఈడీ శుక్రవారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన వినిపిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది.

**మమత డ్రామాలు బీజేపీ**

చట్టబద్ధమైన పాలనకు బెంగాల్ అతీతమని మమతా బెనర్జీ చూపించే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ విమర్శించింది. ప్రతి ఎన్నిక ముందు ఆమె ఇలాంటి డ్రామాలే చేస్తుంటారని ఎద్దేవా చేసింది. ఈ ర్యాలీని ముందే ఊహించామని పేర్కొంది.

## శబరిమల ఆలయ ప్రధాన పూజారి అరెస్ట్

తిరువనంతపురం: శబరిమల బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శబరిమల తంత్రి (ప్రధాన పూజారి) కందరారు రాజీవరును సిట్ అధికారులు అరెస్టు చేశారు. అధికారిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో సిట్ అధికారుల బృందం ఆయన్ను అదుపులోకి తీసుకొని.. విచారణ అనంతరం అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టితో రాజీవరుకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు గుర్తించిన సిట్ అధికారులు.. బంగారు తాపడాల చోరీ కేసులో ఆయన పాత్ర కూడా ఉన్నట్లు విచారణలో తేలడంతో అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఉన్ని కృష్ణన్ పొట్టిని శబరిమలకు తీసుకువచ్చింది కూడా తంత్రి కందరారు రాజీవరేనని ఇతర నిందితులు తమ వాంగ్మూలాలలో పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. బంగారు తాపడాల దొంగతనం గురించి ఆయనకు ముందే తెలుసని పేర్కొన్నారు. మరోవైపు ఈ వ్యవహారంపై ఈడీ కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.



శబరిమలలో గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలపై బంగారు పూత పూసిన రాగి తాపడాలను 2019లో మరమ్మతుల నిమిత్తం తొలగించారు. వాటిని సరిచేయించి కొత్త బంగారు పూత తాపడాలను అందిస్తానని ఉన్ని కృష్ణన్ అనే దాత తీసుకెళ్లారు. ఈ పనిని చెన్నై లోని ఓ సంస్థకు అప్పగించారు. 2019లో వాటిని తొలగించే సమయంలో తాపడాల బరువు 42.100 కిలోలుగా ఉన్నట్లు రికార్డుల్లో ఉంది. అయితే, ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైందని సదరు కంపెనీ తెలిపింది. ఉన్నట్టుండి తాపడాల బరువు దాదాపు 4.524 కేజీలు తగ్గడంతో ఈ విషయంలో అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై విచారణ చేపట్టగా ఉన్ని కృష్ణన్ సహా పలువురు ప్రధాన అధికారులు ఈ కేసులో నిందితులుగా ఉన్నట్లు తేలింది. దీంతో ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు చేపట్టింది.

## క్రిమినల్ సిండికేట్ మాదిరిగా లాలూ ఫ్యామిలీ

**- ఢిల్లీ కోర్టు వ్యాఖ్యలు**



ఢిల్లీ: భూములకు ఉద్యోగాల కుంభకోణంలో ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, అయన కుటుంబ సభ్యులపై అభియోగాల నమోదుకు ఢిల్లీ కోర్టు శుక్రవారం ఆదేశాలిచ్చింది. భూ కుంభకోణం కేసుపై విచారణ జరిపిన ఢిల్లీ కోర్టు ఆర్జేడీ నాయకుడు లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఐఆర్ సీటీసీ కుంభకోణంలో లాలూ కుటుంబం క్రిమినల్ సిండికేట్ మాదిరిగా వ్యవహరించిందని పేర్కొంది. ఈ కేసులో తమను నిర్దోషులుగా విడుదల చేయాలని లాలూ కుటుంబం వేసిన పిటిషన్ ఆమోదయోగ్యం కాదని వెల్లడించింది. సీబీఐ అధికారులు దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను, సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం లాలూ కుటుంబసభ్యులను, సహాయకులను కుట్రదారులుగా పేర్కొంది. లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య, బీహార్ మాజీ ముఖ్యమంత్రి రబ్రీ దేవి, కుమారులు తేజస్వి యాదవ్, తేజ్ ప్రతాప్ యాదవ్, కుమార్తె మిసా భారతితో సహా ఆయన కుటుంబ సభ్యులు రైల్వేలో ఉద్యోగాలు ఇచ్చి అందుకు బదులుగా భూమిని స్వాధీనం చేసుకున్నట్లు బలమైన ఆధారాలు ఉన్నాయని ఢిల్లీ కోర్టు పేర్కొంది. ల్యాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణంలో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ తో పాటు ఇతరులపై అవినీతి నిరోధక చట్టం కింద అభియోగాలు నమోదు చేసింది. 2004-2009లో లాలూ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఉద్యోగాల కేటాయింపులో అవినీతి జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. ఆ సమయంలో భారతీయ రైల్వేలోని వివిధ జోన్లలో అనేక మందిని గ్రూప్-డి పోస్టుల్లో నియమించారు. దీనికి బదులుగా వారి భూములను లాలూ ప్రసాద్ కుటుంబసభ్యులతో పాటు ఓ ప్రైవేటు కంపెనీకి బదిలీ చేశారని సీబీఐ ఆరోపించింది. దీంతో మోసం, కుట్ర, అవినీతి నిరోధక చట్టం కింద ట్రయల్ కోర్టు లాలూ కుటుంబంపై అభియోగాలు మోపింది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ లాలూ ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు.

## లోయలో పడ్డ బస్సు.. 8 మంది మృతి

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌లోని సిర్మౌర్ జిల్లాలో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సు లోయలో పడి 8 మంది ప్రయాణికులు మృతిచెందారు.



పలువురు తీవ్రంగా గాయపడటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కుప్వి నుంచి సిమ్లాకు బస్సు వెళుతుండగా శుక్రవారం ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 30 నుంచి 35 మంది ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం హరిపుర్ధార్ ఏరియాలోని ఇరుకైన రహదారిపై వెళ్తుండగా బస్సు అదుపుతప్పి లోయలో పడింది. సహాయక కార్యక్రమాలు చేపట్టినట్లు సిర్మౌర్ ఎస్పీ నిశ్చింత్ సింగ్ నెగి తెలిపారు. తొలుత ప్రమాద స్థలికి చేరుకున్న స్థానికులు అత్యవసర సహాయక బృందాలు అక్కడికి చేరుకోకముందే సహాయక చర్యలు చేపట్టారు. పలువురు క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు, మరికొందరికి సీరియస్‌గా ఉండటంతో హయర్ మెడికల్ సెంటర్లకు తరలిస్తున్నట్లు నిశ్చింత్ సింగ్ చెప్పారు.

కాగా, ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖేందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు. బాధితులకు అన్ని రకాలుగా సహాయం అందించాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలిచ్చినట్టు చెప్పారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలోవాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

## భారత్‌కు వెనెజువెలా చమురు



రష్యా నుంచి చమురు కొనుగోలు తగ్గించుకోవాలని భారత్‌పై ఒత్తిడి తీసుకువస్తోన్న అమెరికా.. భారత్‌కు వెనెజువెలా చమురు విక్రయించడానికి సిద్ధమవుతోన్నట్లు తెలుస్తోంది. అమెరికా నియంత్రణలో ఉన్న కొత్త చట్టం కింద భారత్‌కు చమురును విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ అధికార వర్గాలు వెల్లడించాయి. వెనెజువెలా నుంచి అమెరికాకు 30-50 మిలియన్ బ్యారెళ్ల చమురును అప్పగించనున్న నేపథ్యంలో దానిని ప్రపంచ దేశాలకు విక్రయించాలని అమెరికా యోచిస్తోంది.. అందులో భాగంగా భారత్‌కు కూడా చమురును అమ్మడానికి సిద్ధంగా ఉందని తెలిపాయి. వెనెజువెలా చమురుపై యూఎస్ రిఫైనరీలే కాకుండా ప్రపంచ దేశాలు కూడా ఆసక్తి చూపిస్తున్నాయని పేర్కొన్నాయి. వెనెజువెలాలోని తాత్కాలిక అధికారులు అధిక నాణ్యత గల 30-50 మిలియన్ బ్యారెళ్ల చమురును తమకు అప్పగించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఈ వార్తలు రావడం గమనార్హం. వెనెజువెలా నుంచి సేకరించిన చమురును మార్కెట్ ధరకే విక్రయిస్తామని.. ఆ డబ్బు తమ నియంత్రణలోనే ఉంటుందని ఆయన తెలిపారు. ఆ డబ్బును వెనెజువెలా, అమెరికా ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగిస్తామన్నారు. ఈ ప్రణాళికను తక్షణమే అమలుచేయాలని ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్‌కు తాను ఆదేశాలు జారీ చేసినట్లు ట్రంప్ పేర్కొన్నారు. చమురు నిల్వలను నౌకల ద్వారా రవాణా చేసి.. నేరుగా అమెరికా ఓడరేవులలో దించనున్నట్లు వెల్లడించారు.

## ఉక్రెయిన్‌పై ఒరెష్నిక్ ప్రయోగం

**- అత్యాధునిక క్షిపణితో రష్యా దాడి**



రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్రమయ్యాయి. ఇటీవల తమ దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు పాల్పడినట్లు రష్యా తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా తాజాగా ఉక్రెయిన్ పై అత్యాధునిక ఒరెష్నిక్ క్షిపణితో రష్యా విరుచుకుపడింది. ధ్వని కంటే 10 రెట్లు వేగంగా ప్రయాణించగల ఈ క్షిపణిని గురువారం అర్ధరాత్రి పశ్చిమ లివివ్ ప్రాంతంపై ప్రయోగించింది. పుతిన్ నివాసంపై దాడికి ప్రతీకారంగానే ఈ క్షిపణిని ప్రయోగించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ క్షిపణితో కీలక మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. అయితే కచ్చితంగా ఏ ప్రదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ క్షిపణిని ప్రయోగించారన్న వివరాలను మాస్కో వెల్లడించలేదు కానీ.. ఉక్రెయిన్ భూగర్భ సహజ వాయువు నిల్వలపై ఈ దాడి జరిగినట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈ పరిణామాలపై ఉక్రెయిన్ అధికారులు స్పందించారు. రష్యా జరిపిన దాడిలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. 22 మంది గాయపడినట్లు తెలిపారు. ఒరెష్నిక్‌తో పాటు మొత్తం 36 క్షిపణులు, 242 డ్రోన్లను రష్యా ప్రయోగించినట్లు ఉక్రెయిన్ ఆరోపించింది.. నాటో సరిహద్దుకు సమీపంలో ఒరెష్నిక్ పడిందని, ఐరోపా భద్రతకు ఇది పెనుముప్పు అని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి అన్నారు.

**ఐరోపా మొత్తాన్ని లక్ష్యం చేసుకునేలా..**

రష్యా అత్యాధునిక క్షిపణుల్లో ఒరెష్నిక్ ఒకటి. రష్యన్ భాషలో దీనర్థం హేజిల్‌నట్ చెట్టు. సాధారణంగా మాస్కో అభివృద్ధి చేసే క్షిపణులకు చెట్ల పేర్లను పెట్టడం ఆనవాయితీ. ఒరెష్నిక్ మధ్య స్థాయి క్షిపణి. ఇది గంటకు 13,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. అంటే ధ్వని వేగం కంటే 10 రెట్లు వేగంగా దూసుకెళ్తుంది. యూరప్ లోని అన్ని దేశాలు ఈ మిస్సైల్ పరిధిలోకి వస్తాయని రష్యా మిస్సైల్ ఫోర్సెస్ చీఫ్ వెల్లడించారు. ఇప్పటివరకు ఈ క్షిపణిని అడ్డుకునే సామర్థ్యం గల ఆయుధమేదీ లేదని పేర్కొన్నారు.

తొలిసారిగా ఈ క్షిపణిని 2024 నవంబరులో ఓ ఉక్రెయిన్ ఫ్యాక్టరీ మీద ప్రయోగించారు. అప్పట్లో అది ఇంకా అభివృద్ధి దశలోనే ఉంది. ఇటీవలే దీన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేశారు. రష్యా మిత్రదేశమైన బెలారస్‌కు ఈ క్షిపణిని తరలించినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ క్షిపణి అణు బాంబులతో పాటు అనేక వార్‌హెడ్లను మోసుకెళ్లగలదు.

# గ్రీన్‌లాండ్‌వాసులకు డబ్బులతో ఎర?

**- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎత్తుగడ**

వెనెజువెలా మాజీ అధ్యక్షుడు మదురో నిర్బంధం తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ స్వాధీనం దిశగా అడుగులు వేస్తున్నారు. ఆ ద్వీప దేశాన్ని ఎలాగైనా అమెరికాలో విలీనం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. అందులో భాగంగా ముందుగా దాన్ని డెన్మార్క్ నుంచి దూరం చేసేందుకు.. గ్రీన్‌లాండ్ వాసులకు డబ్బును ఎరగా వేయాలని వ్యూహం రచించినట్లు మీడియాల్లో కథనాలు వస్తున్నాయి.



వాటి ప్రకారం.. డెన్మార్క్ నుంచి విడిపోయి యూఎస్ తో కలిసిపోయేలా ఒప్పించేందుకు గ్రీన్‌లాండ్‌వాసులకు ప్రత్యక్ష నగదు చెల్లింపులపై ట్రంప్ పరిపాలనాధికారులు చర్చలు జరిపారు. ఒక్కో వ్యక్తికి 10వేల డాలర్ల నుంచి లక్ష డాలర్ల (భారత కరెన్సీలో రూ.8 లక్షల నుంచి రూ.89 లక్షలు) మధ్య డబ్బు ఇచ్చేందుకు ప్రతిపాదనలు చేశారు. గ్రీన్‌లాండ్‌లో మొత్తం 57 వేల మంది ప్రజలు ఉన్నారు. వీరికి నేరుగా ఈ చెల్లింపులు జరపాలనే చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. దీనిపై ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేనట్లు తెలుస్తోంది. ఇక, యూఎస్ నగదు చెల్లింపు ప్రణాళికలను గ్రీన్‌లాండ్ నాయకులు తిరస్కరించారు. తమ ప్రాంత భవిష్యత్తును విదేశాలు నిర్ణయించలేవని గ్రీన్‌లాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ పేర్కొన్నారు. నాటో దేశాలు కూడా యూఎస్ ప్రణాళికపై ఆందోళన వ్యక్తంచేశాయి.

**అంతర్జాతీయ చట్టాలతో నాకు పని లేదు: ట్రంప్**

ప్రపంచవ్యాప్తంగా సైనిక చర్యలకు ఆదేశించే అధికారంపై తన సొంత నైతికతే ఏకైక పరిమితి అని ట్రంప్ అన్నారు. గ్లోబల్ పవర్‌పై మీకు ఏమైనా పరిమితులు ఉన్నాయా.. అని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ట్రంప్ పై విధంగా బదులిచ్చారు. తనకు అంతర్జాతీయ చట్టాలతో పని లేదని, ప్రజలు బాధపడటాన్ని తాను చూడలేనన్నారు. ఈ సందర్భంగా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం యూఎస్‌కు అవసరమని ఉద్ఘాటించారు.

**ముందు తూటాతో సమాధానం: డెన్మార్క్**

గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకొంటామని ట్రంప్ చేస్తున్న హెచ్చరికలపై డెన్మార్క్ రక్షణ మంత్రిత్వశాఖ స్పందించింది. అమెరికా బలవంతపు చర్యలకు దిగితే.. ముందుగా తూటాతో సమాధానం చెబుతామని హెచ్చరించింది. ఆ తర్వాతే ప్రశ్నిస్తామని పేర్కొంది. ఈ సందర్భంగా 1952 నాటి నిబంధన గురించి ప్రస్తావించింది. ఎవరైనా ఆక్రమణకు ప్రయత్నిస్తే.. ఉన్నతాధికారుల ఆదేశాల కోసం వేచి చూడకుండా సైన్యం కాల్పులు జరపవచ్చనే ఈ నిబంధన ఇప్పటికే అమలులో ఉందని పేర్కొంది.

# ముందు మీ సంగతి చూసుకోండి..

ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా చోటుచేసుకుంటున్న అల్లర్లపై ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ స్పందించారు. తమ దేశంలో ఆందోళనకారులను హెచ్చరించిన ఆయన.. విదేశీ శక్తుల చేతుల్లో కిరాయి సైనికుల్లా వ్యవహరించే వారిని సహించే ప్రసక్తే లేదన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఉద్దేశిస్తూ.. ఇతర దేశాలకు చెప్పే ముందు సొంత దేశంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇతర దేశాధ్యక్షుడిని సంతోష పెట్టేందుకు సొంత వీధులను నాశనం చేసుకుంటున్నారంటూ ఆందోళనకారులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రవాసంలో తలదాచుకున్న యువరాజు రెజా పహ్లావి (గతంలో అమెరికా మద్దతుతో దేశాన్ని పాలించిన 'షా' వారసుడు) ఇచ్చిన పిలుపు మేరకు ఇరాన్‌లో ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు. గురువారం మొదలైన ఈ నిరసనలు శుక్రవారం ఉదయం వరకు కొనసాగాయి. ఇంటర్నెట్, టెలిఫోన్ సేవలను ప్రభుత్వం నిలిపేసినప్పటికీ ఆందోళనకారులు పెద్ద ఎత్తున పాల్గొనడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే స్పందించిన సుప్రీం లీడర్.. యువత ఏకతాటిపై ఉండాలని, దేశం ఐకమత్యంగా ఉన్నప్పుడే ఎలాంటి శత్రువునైనా ఎదుర్కోవచ్చన్నారు.



**ఈ ప్రభుత్వానికి భయపడను**

ఈ ప్రభుత్వానికి నేను భయపడను.. గత 47 ఏళ్లుగా జీవచ్ఛవంలా బతుకుతున్నాను.. ఇరాన్ నిరసనల్లో ఓ మహిళ చేసిన వ్యాఖ్యలు ఇవి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అక్కడ జరుగుతున్న నిరసనలు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో ఆ మహిళ నిరసన తెలుపుతున్న దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇరానియన్- అమెరికన్ జర్నలిస్ట్ మాసిహ్ అలీనేజాద్ ఈ వీడియోను పంచుకున్నారు. అందులో ఓ మహిళ నోటి నుంచి రక్తం కారుతున్నా.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇస్లామిక్ రిపబ్లిక్ తో విసిగిపోయిన ఇరాన్‌కు చెందిన ఓ మహిళ గొంతు ఇది. 47ఏళ్ల క్రితం వారు మన హక్కులను లాక్కొని.. బందీలుగా మార్చారు. ఇప్పుడు ప్రజలు కోల్పోవడానికి ఏమీ లేదు అని మాసిహ్ పేర్కొన్నారు. ఇరాన్‌లో ప్రస్తుత పాలనకు వ్యతిరేకంగా ప్రజలు పెద్దఎత్తున నిరసనలు చేపడుతున్నారు. ప్రవాసంలో తలదాచుకుంటున్న యువరాజు రెజా పహ్లావి నిరసనలకు పిలుపునివ్వడంతో.. భారీ సంఖ్యలో ప్రజలు రోడ్ల పైకి వచ్చారు. కొందరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయగా.. మరికొందరు పహ్లావికి మద్దతుగా వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఇస్ఫాహాన్‌లోని ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ బ్రాడ్కాస్టింగ్ భవనానికి ఆందోళనకారులు నిప్పంటించారు. కొన్నిచోట్ల రోడ్లను నిర్బంధించారు. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 45 మంది ప్రాణాలు కోల్పోగా.. 2,270 మందికి పైగా నిరసనకారులను భద్రతాధికారులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

# వ్యోమగామికి అనారోగ్యం.. స్పేస్‌వాక్ వాయిదా

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో (ఐఎస్ఎస్) మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తింది. ఓ వ్యోమగామికి అనారోగ్య సమస్య రావడంతో షెడ్యూల్ చేసిన స్పేస్‌వాక్‌ను నాసా నిరవధికంగా వాయిదా వేసింది. ఆ వ్యోమగామిని సాధ్యమైనంత త్వరగా భూమ్మీదకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేపట్టింది.

ఈ ఏడాది తొలి స్పేస్‌వాక్‌ను నాసా ఇటీవల ప్రకటించింది. జనవరి 8న (అమెరికా కాలమానం ప్రకారం) వ్యోమగాములు మైక్ ఫిన్కీ, జెనా కార్డ్‌మన్ 6.5 గంటల పాటు స్పేస్‌వాక్ చేయనున్నట్లు వెల్లడించింది. అయితే, చివరి నిమిషంలో దీన్ని నాసా నిలిపివేసింది. క్రూ-11 మిషన్‌లో వెళ్లిన ఓ వ్యోమగామికి మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తడంతో స్పేస్‌వాక్‌ను నిరవధికంగా వాయిదా వేసినట్లు ప్రకటించింది. అయితే, గోప్యతా కారణాలు, ప్రోటోకాల్ దృష్ట్యా ఆ వ్యోమ గామి పేరు, వైద్య కారణాలను నాసా బయట పెట్టలేదు.

వాస్తవానికి క్రూ-11 మిషన్‌లో నలుగురు వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వీరిలో మైక్ ఫిన్కీ, జెనా కార్డ్‌మన్ కూడా ఉన్నారు. ఈ వైద్య సమస్య తీవ్రమే అయినప్పటికీ.. వ్యోమగామి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు నాసా వెల్లడించింది. తాజా పరిణామాల నేపథ్యంలో నెల రోజుల ముందుగానే ఈ క్రూ-11 మిషన్ వ్యోమగాములను తిరిగి భూమ్మీదకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపింది. ఇలా షెడ్యూల్ సమయానికంటే ముందుగానే ఈ మిషన్ ను ముగించడం ఐఎస్ఎస్ 25 ఏళ్ల చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

నిజానికి ఈ నెలలో రెండుసార్లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో



స్పేస్‌వాక్ నిర్వహించాలని నాసా ప్రణాళికలు చేపట్టింది. జనవరి 8వ తేదీతో పాటు 15న వీటిని నిర్వహిస్తామని ప్రకటించింది. ఇప్పుడు తొలి స్పేస్ వాక్ వాయిదా పడటంతో రెండో షెడ్యూల్ పైనా ప్రభావం పడే అవకాశం కన్పిస్తోంది. ఇదిలా ఉండగా.. అంతరిక్ష కేంద్రంలో వైద్య సమస్యలు తలెత్తడం చాలా అరుదు. గతంలో మైక్రోగ్రావిటీ కారణంగా వ్యోమగాముల్లో రక్తసరఫరా సరిగా లేకపోవడం, రక్తం గడ్డ కట్టడం వంటి సమస్యలు వచ్చినట్లు సమాచారం. అయితే, ఆ కేసులను కూడా నాసా బయటకు వెల్లడించలేదు.

# ఐసీసీ నిధులే మనకు ఆధారం..

***ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి - బంగ్లా మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ సంచలన వ్యాఖ్యలు***




బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఐపీఎల్ నుంచి ఆ దేశ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను బీసీసీఐ ఆదేశాల మేరకు కేకేఆర్ జట్టు రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో బంగ్లా క్రికెట్ బోర్డు కూడా రానున్న టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌లో జరిగే బంగ్లా మ్యాచుల వేదికలు మార్చాలంటూ ఐసీసీకి లేఖ రాసింది. ఈ పరిణామాలు భారత్-బంగ్లా క్రికెట్ బోర్డుల్లో వివాదాలకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో బంగ్లా క్రికెట్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. దేశ క్రికెట్ భవిష్యత్, ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే నిర్ణయం తీసుకోవాలని బీసీబీని హెచ్చరించాడు. నేను ప్రస్తుతం బీసీబీలో లేను. ఇతరుల్లాగే మీడియా ద్వారానే ఈ విషయాలు తెలుసుకుంటున్నాను. కానీ ఈ వ్యవహారాలను చూసేవారికి మరింత సమాచారం తెలిసి ఉంటుంది.

అందుకే తొందరపడి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు. అయితే ఒక విషయం మాత్రం స్పష్టం.. బంగ్లాదేశ్ క్రికెట్ భవిష్యత్ అన్నింటి కన్నా ముఖ్యం. చర్చల ద్వారా పరిష్కారం దొరికితే అంతకన్నా మంచిదేమీ ఉండదు. ఇలాంటి సున్నితమైన అంశాల్లో ముందుగా బోర్డు లోపలే చర్చ జరగాలి. బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తే, అవి సరైనవైనా.. తప్పయినా వెనక్కి తగ్గడం కష్టమవుతుంది. మన ఆర్థిక వనరుల్లో 90 నుంచి 95 శాతం ఐసీసీ నుంచే వస్తాయి. కాబట్టి ఏ నిర్ణయం తీసుకున్నా దేశ క్రికెట్‌కు మేలు చేసేలా ఉండాలని తమీమ్ స్పష్టం చేశాడు.

ఈ వ్యాఖ్యలపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ (బీసీబీ) సభ్యుడు నజ్ముల్ ఇస్లామ్ సోషల్ మీడియా వేదికగా 'ఇండియన్ ఏజెంట్' అంటూ తమీమ్ ఇక్బాల్‌ను నిందించాడు. 'నజ్ముల్ ఇస్లామ్ ఇండియన్ ఏజెంట్ అని ఈసారి బంగ్లాదేశ్ మొత్తానికి నిరూపితమైందని ఫేస్‌బుక్‌లో ఇస్లామ్ పోస్ట్ పెట్టాడు.

# మలేసియా ఓపెన్.. సెమీస్‌కు సింధు



కౌలాలంపూర్ వేదికగా జరుగుతున్న మలేసియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 బాడ్మింటన్ టోర్నమెంట్లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు సెమీ ఫైనల్‌కు చేరుకుంది. ఆమె ప్రత్యర్థి జపాన్‌కు చెందిన అకానే యమగుచి గాయం వల్ల క్వార్టర్ ఫైనల్ నుంచి వైదొలిగింది. ఆమె ఆట నుంచి తప్పుకోవడానికి ముందు సింధు 21-11తో తొలి గేమ్‌ను గెలుచుకుంది. ఈ విజయంతో ప్రపంచ మూడో ర్యాంక్‌లో ఉన్న యమగుచిపై 18వ ర్యాంక్‌లో ఉన్న సింధు హెడ్ టు హెడ్ రికార్డ్ 15-12కు చేరుకొంది. గాయం తర్వాత సింధు తొలిసారిగా ఈ టోర్నమెంట్లో పోటీపడుతోంది. మరో క్వార్టర్ ఫైనల్లో చైనాకు చెందిన రెండో సీడ్ వాంగ్ జియి, ఇండోనేషియా ఆరో సీడ్ పుత్రి కుసుమా వార్దాని పోటీపడుతున్నారు. వీరిలో విజేతగా నిలిచిన వారితో సింధు సెమీస్‌లో తలపడనుంది.

## కెప్టెన్సీ నుంచి తప్పుకోను: స్టోక్స్



ఆస్ట్రేలియాతో యాషెస్ సిరీస్‌ను 4-1 తో కోల్పోయినప్పటికీ ఇంగ్లాండ్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకోబోనని బెన్‌స్టోక్స్ స్పష్టం చేశాడు. ఆతిథ్య ఆస్ట్రేలియా.. ఆఖరిదైన ఐదో టెస్టునూ సొంతం చేసుకుని సిరీస్‌ను 4-1తో ఘనంగా ముగించింది. ఐదో టెస్టులో కంగారూ జట్టు 5 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై గెలిచింది. మ్యాచ్‌లో ఆఖరి రోజు.. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 342 పరుగులకు ఆలౌటైంది. బదులుగా 160 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 31.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి అందుకుంది. తమ ఓటమిపై ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మాట్లాడాడు. మరో 100 పరుగులు అదనంగా చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదని తెలిపాడు. బ్యాటింగ్ వైఫల్యంతోనే మేం ఓటమిని ఎదురుకోవాల్సి వచ్చింది. మేం తొలి ఇన్నింగ్స్‌లో మరో 100 పరుగులు అదనంగా చేసి ఉండాల్సింది. లేదా ఆస్ట్రేలియాను 100 పరుగులు తక్కువకే కట్టడి చేయాల్సింది. ఆస్ట్రేలియా అద్భుతమైన జట్టు. అందులో వ్యక్తిగత ప్రదర్శనలతో జట్టును ఆదుకునే ఆటగాళ్లు ఉన్నారు. ఈ విజయం క్రెడిట్ పూర్తిగా వారికే దక్కుతుంది. అయితే ఈ సిరీస్‌లో మేం ఇంకాస్త మెరుగ్గా రాణించాల్సింది. మా లోపాలను సమీక్షించుకోవడానికి ఇది సరైన సమయం కాదు. ఈ ఓటమిని విశ్లేషించుకోవడానికి మాకు చాలా సమయం ఉంది. వచ్చే జూన్‌లో మేం మళ్లీ టెస్టు క్రికెట్ ఆడనున్నాం. ఆ సమయానికి మా తప్పులన్నీ సరిదిద్దుకుంటామని స్టోక్స్ తెలిపాడు. నా కెప్టెన్సీపై గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఇప్పుడే కెప్టెన్సీ నుంచి తప్పుకునే ఆలోచన లేదని చెప్పాడు. నాలుగో రోజు టెస్టులో స్టోక్స్ గాయం బారిన పడిన విషయం తెలిసిందే. ఆ విషయంపై కూడా అతడు స్పందించాడు. 'నా కాలు గాయం కాస్త మెరుగ్గానే ఉంది. కొన్నిసార్లు తీవ్ర నొప్పితో ఇబ్బంది పడుతున్నాను. ఇంటికి వెళ్లే వరకు ఈ గాయంపై స్పష్టత రాదని వెల్లడించాడు.

## విజయ్ హజారే ట్రోఫీలో రుతురాజ్ రికార్డ్




టీమిండియా బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత ప్రదర్శనలు చేస్తున్నాడు. మహారాష్ట్ర కెప్టెన్‌గా ఉన్న రుతురాజ్.. దేశవాళీ క్రికెట్‌లో ఓ సంచలన రికార్డు నెలకొల్పాడు. ఈ టోర్నీలో భాగంగా గోవాతో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ 134 పరుగులతో అద్భుత సెంచరీ చేశాడు. ఈ సెంచరీతో విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో అత్యధిక సెంచరీలు (15) చేసిన బ్యాటర్‌గా ఆ జట్టుకే చెందిన అంకిత్ బావ్నే రికార్డును సమం చేశాడు.

ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన గైక్వాడ్ 131 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 134 పరుగులు సాధించాడు. ఇది ఈ సీజన్‌లో అతడికిది రెండో సెంచరీ. అతడి ఇన్నింగ్స్ వల్లే మహారాష్ట్ర నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 249 పరుగుల స్కోరు చేయగలిగింది. మరోవైపు వన్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన అంకిత్ బావ్నే డకౌట్‌గా వెనుదిరిగాడు. అయితే రుతురాజ్ విజయ్ హజారేలో కేవలం 59 ఇన్నింగ్స్‌లోనే 15 సెంచరీల మైలురాయిని అందుకోవడం విశేషం. అంకిత్ బావ్నే ఈ రికార్డు కోసం వందకు పైగా మ్యాచ్‌లు ఆడాడు.

ఈ జాబితాలో రుతురాజ్, బావ్నేల తర్వాతి స్థానాల్లో కర్ణాటక సూపర్ జోడీ దేవదత్ పడిక్కల్, మయాంక్ అగర్వాల్ (13 సెంచరీలు) ఉన్నారు. ముఖ్యంగా పడిక్కల్ ప్రస్తుత సీజన్‌లోనే నాలుగు సెంచరీలతో చెలరేగి ఆడాడు. ఆశ్చర్యం ఏంటంటే.. స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్, రోహిత్ శర్మ, సౌరవ్ గంగూలీ, ఎంఎస్ ధోని వంటి భారత వన్డే దిగ్గజాలు కూడా విజయ్ హజారే ట్రోఫీలో ఈ రికార్డు దరిదాపుల్లోకి రాలేదు.

ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్న రుతురాజ్‌ను న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక చేయకపోవడం అందరినీ ఆశ్చర్యం కలిగించింది. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో రుతురాజ్ అద్భుత సెంచరీతో ఆకట్టుకున్న విషయం తెలిసిందే. అయినా న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు రుతురాజ్‌ను పక్కన పెట్టడం చర్చనీయాంశమైంది.

## రోహిత్‌ను కెప్టెన్ అనే పిలుస్తాను..



ఐసీసీ ఛైర్మన్ జై షా.. టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఓ కార్యక్రమంలో రోహిత్‌ను జై షా కెప్టెన్ అంటూ పిలిచారు. అతడిని కేవలం కెప్టెన్ అని మాత్రమే పిలుస్తాననడంతో హిట్‌మ్యాన్ చిరునవ్వులు చిందించాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అయితే రోహిత్ శర్మ ఇప్పటికే టెస్టు, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికి కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే.

ఓ కార్యక్రమంలో జై షా మాట్లాడుతూ.. మన కెప్టెన్ ఇక్కడే ఉన్నారు. నేను అతడిని కెప్టెన్ అని మాత్రమే పిలుస్తాను. నాకు ఎప్పటికీ కెప్టెనే. అతడు టీమిండియాకు రెండు ఐసీసీ ట్రోఫీలందించాడు. 2023 ప్రపంచ కప్ టోర్నీలో భారత జట్టు వరుసగా పది మ్యాచుల్లో విజయం సాధించింది. అభిమానుల హృదయాలు గెలుచుకుంది. కానీ కప్‌ను మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. నేను ఫిబ్రవరి 2024లో ఓ విషయం చెప్పాను. వచ్చే వరల్డ్ కప్‌లో మనం ట్రోఫీతో పాటు అభిమానుల హృదయాలను గెలుచుకోబోతున్నామన్నారు. ఆ సమయంలో వేదికపై ఉన్న రోహిత్ నవ్వుకుంటూ కనిపించాడు.

ప్రస్తుతం శుభ్‌మన్ గిల్.. వన్డే, టెస్టు జట్టుకు కెప్టెన్గా వ్యవహరిస్తున్నాడు. టీ20 టీమ్‌కు సూర్యకుమార్ యాదవ్ (Suryakumar Yadav) కెప్టెన్గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.

## గిల్ సూచనకు మాజీల మద్దతు



మిగతా అన్ని ఫార్మాట్లలో అద్భుతంగా రాణిస్తున్న టీమిండియా.. టెస్టుల్లో మాత్రం తీవ్రంగా విఫలమవుతూ వస్తోంది. స్వదేశంలోనే న్యూజిలాండ్, సౌతాఫ్రికా చేతిలో క్లీన్ స్వీప్ అవ్వడమే దీనికి నిదర్శనం. భారత టెస్టు క్రికెట్ గమనంలో పురోగతి కనిపించని వేళ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తీసుకున్న ఓ కీలక నిర్ణయం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఇకపై ప్రతి టెస్టు సిరీస్‌కు ముందు కనీసం 15 రోజుల ప్రాక్టీస్ సెషన్స్ ఉండాలంటూ బీసీసీఐకి గిల్ సూచించినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. గతేడాది టీమిండియా షెడ్యూల్ చాలా బిజీగా ఉండటం వల్లే సరైన ప్రాక్టీస్ చేయలేకపోయామని.. ఓటములకు అదే ప్రధాన కారణమని గిల్ వెల్లడించాడు. అయితే గిల్ నిర్ణయాన్ని పలువురు మాజీ క్రికెటర్లు ప్రశంసిస్తున్నారు. గత ఏడాది కాలంగా టెస్టుల్లో భారత్ ఆశించిన స్థాయిలో రాణించలేదు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ చేతుల్లో సిరీస్ పరాజయాలతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో భారత్ పరిస్థితి సంక్లిష్టంగా మారింది. ఈ నేపథ్యంలో గిల్ తీసుకున్న ఈ నిర్ణయం టెస్ట్ క్రికెట్ భవిష్యత్తుకు కీలకంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప మాట్లాడుతూ.. టీమిండియా టెస్టు కెప్టెన్‌గా గిల్ తీసుకున్న ఈ నిర్ణయం సాహసోపేతమైనది.. టెస్టు సిరీస్ గెలవాలంటే కనీసం రెండు వారాల సంసిద్ధత తప్పనిసరి.. టెస్టు క్రికెట్‌కు గౌరవం ఇవ్వాలంటే ఓ ప్రణాళిక, దానికి తగ్గట్లు ప్రాక్టీస్ అవసరం.. ఈ అంశాన్ని గిల్ ప్రస్తావించినందుకు సంతోషంగా ఉందని వ్యాఖ్యానించాడు.

అలాగే, మాజీ ఓపెనర్ ఆకాష్ చోప్రా కూడా గిల్ నిర్ణయానికి మద్దతు పలికాడు. 'బీసీసీఐ ఆర్థికంగా బలమైన బోర్డు. వెంట వెంటనే మ్యాచులు నిర్వహించాల్సిన అవసరం లేదు. కావాలంటే సరైన ప్రాక్టీస్ విండోను సృష్టించవచ్చు. ప్లేయర్లు ఒక దేశం నుంచి మరో దేశం వెళ్లి వేర్వేరు ఫార్మాట్లు ఆడటం కష్టం. సరైన ప్రాక్టీస్ లేకపోతే విఫలం కావడం సహజమే అని వ్యాఖ్యానించాడు. మొత్తంగా టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యం ఇచ్చే దిశగా గిల్ అడుగులు వేస్తుండటంతో భారత టెస్టు భవిష్యత్తుపై ఆశలు చిగురిస్తున్నాయి.

# బంగ్లా క్రికెటర్లకు ఆర్థికంగా భారీ ఎదురుదెబ్బ?



ఇటీవలి కాలంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌కు వరుస షాకులు తగులుతున్నాయి. తాజాగా ఆ దేశ క్రికెటర్లకు భారీగా ఆర్థిక నష్టం జరగనుందని సమాచారం. బంగ్లాదేశ్ కెప్టెన్ లిటన్ దాస్, యాసిర్ అలీ, మోమినుల్ హక్ వంటి టాప్ ప్లేయర్లకు భారత సంస్థ ఎస్‌జీ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఆ సంస్థ తమ స్పాన్సర్‌షిప్‌ను కొనసాగించకూడదని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అలానే బంగ్లాదేశ్‌తో ఉన్న ఇతర భాగస్వామ్యాలనూ విరమించేందుకు సదరు సంస్థ రెడీ అయ్యిందని ఓ జాతీయ మీడియా సంస్థ పేర్కొంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ పరిణామాలపై బంగ్లా క్రికెటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఒకవేళ ఎస్‌జీ అలాంటి నిర్ణయం తీసుకుంటే.. ఇతర సంస్థలు సైతం అదే మార్గంలో నడిచేందుకు సిద్ధంగా ఉన్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎస్‌జీ సంస్థ బంగ్లా క్రికెటర్ల స్పాన్సర్ షిప్ ను వెనక్కి తీసుకుంటే.. ఆ జట్టు కొత్త సంస్థ కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుసగా దాడులు జరుగుతున్నాయి. ఇదే సమయంలో బంగ్లా క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ మినీ వేలంలో కేకేఆర్ రూ.9.20 కోట్లకు తీసుకోవడంపై భారత్‌లో విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో అతడిని వదిలేయాలని కోల్‌కతా యాజమాన్యాన్ని బీసీసీఐ ఆదేశించింది. ఈ నేపథ్యంలో కేకేఆర్ ఫ్రాంఛైజ్ ముస్తాఫిజుర్‌ను విడుదల చేసింది.

దీంతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన గొడవ మొదలైంది. ఈ పేసర్ విడుదలైన తర్వాత, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మొదట ఐపీఎల్‌లో ఆడటానికి ముస్తాఫిజుర్‌కు నిరభ్యంతర పత్రం ఇవ్వడానికి నిరాకరించింది. భద్రతా కారణాలను చూపుతూ, ఫిబ్రవరి 7న ప్రారంభం కానున్న టీ20 ప్రపంచ కప్ 2026లో తమ మ్యాచ్‌లను ఇండియా నుంచి శ్రీలంకకు మార్చాలని ఐసీసీని అభ్యర్థించింది. అయితే దీనిపై ఐసీసీ ఇంతవరకూ అధికారికంగా స్పందించలేదు.

## హైదరాబాద్‌లో 'వారణాసి'

దర్శక ధీరుడు రాజమౌళి, ప్రిన్స్ మహేష్ బాబు క్రేజీ కాంబినేషన్ లో రూపుదిద్దుకుంటున్న సినిమా 'వారణాసి'. ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ ఈవెంట్, ఆ సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్ యావత్ ప్రపంచం లోని సినిమా అభిమానుల దృష్టిని ఆకర్షించింది. దీంతో ఒక్కసారిగా 'వారణాసి' మూవీకి హైప్ పెరిగింది. అయితే ఈ సినిమా షూటింగ్ ఎలాంటి హడావుడి లేకుండా సైలెంట్‌గా జరిగిపోతోంది. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ లో జాయిన్ అయ్యానని ప్రకాష్ రాజ్ తెలిపారు.

'వారణాసి' మూవీ కోసం హైదరాబాద్ లో కాశీని తలపించేలా ఓ భారీ సెట్ ను నిర్మాతలు కె.ఎల్. నారాయణ, ఎస్.ఎస్. కార్తికేయ నిర్మించారు. ఈ సెట్ లోనే తాజాగా షూటింగ్ జరుగుతోంది. మహేష్ బాబుతో పాటు ప్రకాష్ రాజ్ సైతం ఇందులో పాల్గొన్నారు. ప్రస్తుతం మహేష్ బాబు మీద ఓ హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ తీస్తున్నారని తెలుస్తోంది. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో మళయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఓ కీలక పాత్రను పోషిస్తున్నాడు. వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్‌గా 'వారణాసి'ని మేకర్స్ రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు.



## విజయ్ సినిమా విడుదలకు కొనసాగుతున్న కష్టాలు



తమిళ దళపతి విజయ్ 'జన నాయగన్' విడుదలకు అడ్డంకులు కొనసాగుతున్నాయి. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ శుక్రవారం ఉదయం ఆదేశాలు జారీ చేయటంతో విజయ్ అభిమానులతో సహా, చిత్ర బృందం ఊపిరి పీల్చుకుంది. కానీ, ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్‌చేస్తూ సీబీఎఫ్ సీమద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కేసు విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది.

గత డిసెంబరులో సెన్సార్ కోసం జన నాయగన్ సినిమాను పంపగా అభ్యంతరకరమైన సన్నివేశాలు తొలగించాలని,కొన్ని సంభాషణలు మ్యూట్ చేయాలని సూచించినట్లు సమాచారం. ఆ మేరకు మార్పులు చేసిన నిర్మాణ సంస్థ మళ్లీ సెన్సార్‌కు పంపగా బోర్డు నుంచి స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో నిర్మాణసంస్థ కేవీఎన్ ప్రొడక్షన్ తరపున మద్రాసు హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలైంది. తొలుత యూ/ఏ సర్టిఫికేషన్‌కు సిఫార్సు చేసిన సెన్సార్ బోర్డు.. ఆ తర్వాత సినిమాను రివ్యూ కమిటీకి పంపిందని నిర్మాణ సంస్థ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై వాదనలు విన్న హైకోర్టు బుధవారం తీర్పును రిజర్వ్ చేసింది.

ఈ పరిణామాల నేపథ్యంలో జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదా పడింది. తాజాగా ఈ అంశంపై హైకోర్టు సింగిల్ జడ్జి శుక్రవారం తీర్పు వెలువరించారు. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత మళ్లీ రివ్యూ కమిటీకి పంపాల్సిన అవసరం ఏంటని న్యాయమూర్తి ప్రశ్నించారు. ముందుగా ఇస్తామన్న యూ/ఏ సర్టిఫికెట్ తక్షణమే ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. సింగిల్ జడ్జి తీర్పుపై సెన్సార్ బోర్డు అప్పీల్ చేసింది. మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం ముందు అత్యవసర విచారణ కోసం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో సింగిల్ జడ్జి ఆదేశాలపై డివిజన్ బెంచ్ తాత్కాలిక స్టే విధించింది.

విజయ్ హీరోగా నటించిన ఈ సినిమాలో పూజా హెగ్డే, మమితా బైజు, ప్రకాష్ రాజ్, తదితరులు కీలక పాత్ర పోషించారు.

## 'పరాశక్తి' విడుదలకు గ్రీన్ సిగ్నల్




మరో తమిళ చిత్రం విడుదలకు మార్గం సుగమమైంది. శివకార్తికేయన్ కథనాయకుడిగా సుధ కొంగర దర్శకత్వంలో రూపొందిన పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామా 'పరాశక్తి'. జనవరి 10న ఈ చిత్రం తమిళ,తెలుగు భాషల్లో విడుదల కానుంది. శ్రీలీల, రవిమోహన్,అధర్వ మురళీ నటించారు. గురువారం రాత్రి వరకూ సెన్సార్ సర్టిఫికెట్ రాకపోవడంతో సినిమా వస్తుందా? రాదా? అన్న దానిపై సందిగ్ధత నెలకొంది. ఎట్టకేలకు శుక్రవారం ఉదయం'పరాశక్తి'కి యూ/ఏ ఇస్తూ సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చింది. దీంతో అనుకున్న తేదీ ప్రకారం జనవరి 10న సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. 1960ల లో తమిళ నాడులోని హిందీ వ్యతిరేక నిరసనల నేపథ్యంతో ఇద్దరు స్నేహితుల చుట్టూతిరుగుతున్న కథంశంతో రూపొందినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

సినిమా ప్రారంభం నుంచి టైటిల్ వరకూ ఏదోఒక సందర్భంలో 'పరాశక్తి' వార్తల్లో నిలుస్తూనే ఉంది. విజయ్ ఆంటోని తమిళంలో రూపొందించిన 'శక్తి తిరుమగణ్‌కు తెలుగులో 'పరాశక్తి' అని పేరు పెట్టారు. టైటిల్ విషయంలో కొన్ని రోజులపాటు చర్చ నడిచింది. ఆ టైటిల్‌పెట్టడంపై విజయ్‌ఆంటోనీ కూడా క్లారిటీ ఇచ్చారు. తాను గతంలోనే ఈ పేరు రిజిస్టర్ చేయించుకున్నానని తెలియజేశారు. అంతేకాదు,తెలుగులో తాను 'పరాశక్తి' అనే టైటిల్ ఉపయోగించుకునేలా ది సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇచ్చిన అధికారిక పత్రాన్ని కూడా విడుదల చేశారు. హైదరాబాద్ లోని కోఠి ఉమెన్స్‌కాలేజ్లో కొన్ని రోజుల పాటు 'పరాశక్తి' షూట్ జరిగింది. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నట్లు వార్తలు వచ్చాయి.

ఇక 'పరాశక్తి' విడుదల తేదీ విషయంలోనూ వార్తల్లో నిలిచింది. తొలుత అనుకున్న షెడ్యూల్‌ప్రకారం ఈచిత్రాన్ని జనవరి 14న విడుదల చేయాలనుకున్నారు. రెండు భాషల్లో విడుదలవుతున్న 'పరాశక్తి'కి తెలుగులో థియేటర్స్ దొరకడం కాస్తకష్టమే.ఎందుకంటే సంక్రాంతి పండగ మూడు రోజులు ఇక్కడ వరుస సినిమాలు సందడి చేయనున్నాయి. ఈ క్రమంలో అప్పుడు రావడం సరైన నిర్ణయం కాదని చిత్రబృందం భావించింది. దీంతో విడుదల తేదీని కాస్తముందుకు జరిపా రు. ప్రభాస్ 'ది రాజా సాబ్ ఇప్పటికే విడుదల కాగా,జనవరి 12న చిరంజీవి'మన శంకరవరప్రసాద్ గారు', జనవరి 13న'భర్త మహాశయులకు విజ్ఞప్తి',జనవరి 14న నారీ నారీ నడుమ మురారి', 'అనగనగా ఒక రాజు' చిత్రాలు సందడి చేయబోతున్నాయి. దీంతో 'పరాశక్తి'ని జనవరి 10వ తేదీకి మార్చారు. ఆకాశ్ భాస్కరన్‌కు చెందిన డాన్ పిక్చర్స్ రూ.150 కోట్ల బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించింది.

## 'ది రాజాసాబ్'కు తెలంగాణ హైకోర్టులో నిరాశ





'ది రాజాసాబ్ చిత్ర నిర్మాతలకు తెలంగాణ హైకోర్టులో నిరాశ ఎదురైంది. టికెట్ ధరల పెంపునకు అనుమతినిస్తూ హోంశాఖ ఇచ్చిన మెమోను కోర్టు కొట్టేసింది. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్‌గోపాల్ హైకోర్టులో పిటిషన్ వేశారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాస్థాయిలో కలెక్టర్లు, హైదరాబాద్ లో సీపీ మాత్రమే టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు టికెట్ ధరల పెంచుతూ ఇచ్చిన మెమోను కొట్టేసింది.

ఈ సందర్భం అధికార యంత్రాంగంపై కోర్టుఆగ్రహం వ్యక్తంచేసింది. తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించా రని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం లేదంటూ మండిపడింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించింది.

సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్ సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్లలో రూ.105, మల్టీప్లెక్స్ ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్లలో రూ.62, మల్టీప్లెక్స్ ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

### కాంతార: చాప్టర్-1, మహావతార్ నరసింహ..

## ఆస్కార్ రేసులో మరో ముందుగు




ఈ ఏడాది ఆస్కార్ బరిలో హోంబలే ఫిల్మ్స్ నిర్మించిన రెండు సినిమాలు పోటీపడనున్నాయి. ప్రతిష్టాత్మక ఈ అవార్డుల రేసులో ఉన్న కాంతార: చాప్టర్-1, మహావతార్ నరసింహ చిత్రాలు మరో ముందడుగు వేశాయి. ఆస్కార్ అవార్డ్స్ జనరల్ ఎంట్రీలో చోటు దక్కించుకున్నాయి. దీంతో ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ డైరెక్టర్‌తో పాటు నిర్మాత, స్క్రీన్‌ప్లే, ప్రొడక్షన్ డిజైన్, సినిమాటోగ్రఫీ వంటి ఇతర కేటగిరీల్లోనూ ఇవి పోటీపడబోతున్నాయి. ఈ విషయాన్ని తెలుపుతూ హోంబలే ఫిల్మ్స్ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఆస్కార్‌కు రెండు అడుగుల దూరంలో ఉన్నామని తెలిపింది.

ఇక 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనుంది. ఆస్కార్ కోసం పోటీపడనున్న చిత్రాల తుది జాబితాను 2026 జనవరి 22న ప్రకటించనున్నట్లు అకాడమీ వెల్లడించింది.

లాస్ ఏంజెలెస్ లోని డాల్బీ థియేటర్లో ఈ 98వ ఆస్కార్ వేడుక జరగనుంది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు విడుదలైన చిత్రాలు ఇందులో పోటీపడనున్నాయి.

'కాంతార 1', 'మహావతార్ నరసింహలతో పాటు ఈ ఏడాది ఆస్కార్‌కు భారత్ నుంచి ఐదు చిత్రాలు పోటీపడనున్నాయి. 'టూరిస్ట్ ఫ్యామిలీ', 'తన్వీ ది గ్రేట్, 'సిస్టర్ మిడ్‌నైట్ సినిమాలు ఆస్కార్ బరిలో నిలిచాయి. దీంతో జనవరి 22న తుది నామినేషన్ల జాబితా కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.